

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

ఆదివారం 05-10-2025 పేజీలు : 21


# ఆపరేషన్ లంగ్స్ 2.0





3వ పేజీలో

◆బడ్డీల స్థానంలో తోపుడు బళ్లు ఏర్పాటు ◆ మళ్లీ యథావిధిగా ఫుట్‌పాత్, రోడ్లపై వెలసిన బళ్లు ◆ కమిషనర్ దృష్టికి వ్యవహారం ◆ అధికారులతో అత్యవసర సమావేశం ◆ దసరాలో బ్రేక్ ఇచ్చిన ఆపరేషన్ లంగ్స్‌ను కొనసాగించాలని ఆదేశం

## సూపర్ 6 అమలులో

# కూటమి ప్రభుత్వం

- మంత్రి బాల వీరాంజనేయ స్వామి
- అన్ని వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం
- రూ.34.43 కోట్లతో జిల్లాలో 22,955 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి

2 లో



విశాఖ సిటీ, అక్టోబరు 4, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని కూటమి ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా నిరంతరం వారి సేవలోనే ఉన్నట్లు విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి బాల వీరాంజనేయ స్వామి తెలిపారు.

## రూ.426 కోట్లు

# ఆల్ టైమ్ రికార్డు సాధించాం..



**- రైల్వే డి.అర్.ఎం ..లలిత్ బొహ్రా**

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

వాల్తేర్ డివిజన్ లోఊహించని రికార్డులు సాధించడం జరిగిందని డి.అర్.ఎం లలిత్ బొహ్రా తెలిపారు.వాల్తేర్ డివిజన్ హాఫ్ ఇయర్లీ ప్రగతి నివేదిక విడుదల ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ.426 కోట్లు ఆల్ టైమ్ రికార్డు సాధించామని స్పష్టం చేశారు.

మిగతా 6లో

# యూపీలో విశాఖ పోలీసుల దూకుడు



- ➢ అంతర్రాష్ట్ర బవేరియా గ్యాంగ్ కు చుక్కలు
- ➢ విశాఖలో వరుస చోరీలు చేసిన గ్యాంగ్
- ➢ దువ్వాడ స్టేషన్ లో రైలులో ఢిల్లీకి వెళ్లిన దుండగులు
- ➢ వరుస ఫిర్యాదులతో అప్రమత్తమైన పోలీసులు
- ➢ సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడు ఆచూకీ గుర్తింపు
- ➢ యూపీ బయలుదేరిన స్పెషల్ పోలీస్ టీం



2వ పేజీలో

# అన్నదానంలో అపశృతి



**⇨ఘటన పై సీఎం చంద్రబాబు ఆవేదన**

(విశాఖ సిటీ : మేజర్ న్యూస్)

విశాఖ జాలరిపేట పిల్లా అప్పమ్మయ్య సంఘం వద్ద ఊహించని ప్రమాదం చోటుచేసుకుంది.దుర్గాదేవి మండపం వద్ద శనివారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యేందుకు పెద్ద ఎత్తున చిన్నారులు, మహిళలు అక్కడికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ వంట జరుగుతున్న ప్రాంతంలో ప్రమాదవశాత్తు మరుగుతున్న గంజి 16 మంది..చిన్నారులు, మహిళల పై ఒక్కసారిగా పడింది.వెంటనే క్షతగాత్రులను

మిగతా 2లో



## దుర్గాదేవి నిమజ్జనంలో

# విషాదం

- మందుగుండు సామాగ్రి పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు
- కేసు దర్యాప్తు చేస్తున్న భిమిలి పోలీసులు



భీమునిపట్నం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్: భీమునిపట్నం జోన్, వలందపేటలో శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో

తరువాయి 6వ పేజీలో

# భీమిలిలో గన్ ఫైర్?

- సైనికుడు ఇంట్లో పేలిన గన్
- గన్ ఫైర్ ఘటనలో సైనికుడు మృతి
- ధర్యాప్తు చేస్తున్న భీమిలి పోలీసులు



బీమునిపట్నం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:

భీమిలి సమీపంలోని ఐఎన్ఎస్ కలింగ వద్ద డిఫెన్స్ సెక్యూరిటీ కోర్ గార్డు గా( డిఎస్సీ) విధులు నిర్వహిస్తున్న బాజీ బాబా షాహిక్ (44) గన్ తో గొంతుకు వద్ద నుండి తలలో పేల్చుకుని శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

తరువాయి 2వ పేజీలో

# యూపీలో విశాఖ పోలీసుల దూకుడు..

➢ప్రధాన నిందితుడిని పట్టుకునే సమయంలో పోలీసులను ప్రతిఘటించిన స్థానికులు

➢ చాకచక్యంగా అక్కడి నుంచి నిందితుడిని తీసుకొచ్చిన విశాఖ పోలీసులు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఒక్క రోజులో అనేక నేరాలకు పాల్పడుతూ విశాఖ ప్రజలను హడలెత్తించిన బవేరియా గ్యాంగ్కు విశాఖపట్నం చుక్కలు చూపించారు. ఉత్తరప్రదేశ్ కి చెందిన ఈ గ్యాంగ్ తరచుగా విశాఖపట్నం వచ్చి తమ పని పూర్తి చేసుకొని తిరిగి వెళ్ళిపోతుంటారు. రెండో కంటికి తెలియకుండా, వరుస నేరాలు చేస్తూ పోలీసులకు సవాల్ గా మారారు. ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠా పై ఇప్పటికే నిఘా పెట్టి ఉంచారు. యూపీలోనే అల్లావుద్దీన్ పూర్ గ్రామంలో ప్రధాన నిందితుడు దేవేంద్ర కుమార్ పథక రచన చేయడం, తన ముఠాలోని సభ్యులతో విశాఖ వచ్చి తమ పథకం ప్రకారం చోరీలు చేయడం జరుగుతూ వస్తూ ఉంటుంది. సెప్టెంబర్ నెలలో 17వ తేదీన విశాఖ వచ్చిన ఈ గ్యాంగ్ వరుసగా చైన్ స్నాచింగ్లు, బైక్ దొంగతనాలు చేశారు. ఈ వరుస దొంగతనాలతో ఆరోజు విశాఖలో పెద్ద కలకలం రేగింది. స్థానిక పోలీస్ స్టేషన్లలో వరుసగా ఫిర్యాదులు నమోదయ్యాయి. విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ఆదేశాలతో, క్రైమ్స్ డిసిపి కే లతా మాధురి ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి అంతర్రాష్ట్ర బవేరియా గ్యాంగ్ ను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగించారు. సీసీ కెమెరాలు ఆధారంగా అలాగే మరింత సాంకేతిక పరిజ్ఞానంతో ఆ గ్యాంగ్ లోని సభ్యులను గుర్తించారు. విశాఖలో వరుస దొంగతనాలు చేసిన ఆ రాత్రి దువ్వాడలోని రైలు ద్వారా ఆ గ్యాంగ్ సభ్యులు ఢిల్లీకి వెళ్లిపోయారు. బవేరియా గ్యాంగ్ సభ్యులను పట్టుకునేందుకు విశాఖ పోలీసులు దూకుడు పెంచారు. తమ వద్ద గల సమాచారంతో వారిని వేటాడేందుకు సన్నద్ధమయ్యారు. బవేరియా గ్యాంగ్ ప్రధాన నిందితుడు ధర్మేంద్ర కుమార్ ఉత్తరప్రదేశ్ లోని షామిలి జిల్లా, అల్లావుద్దీన్ పూర్ లో ఉన్నట్లు గుర్తించారు. ఉత్తరప్రదేశ్ ఎస్ ఓ జి అలాగే స్పెషల్ ఆపరేషన్ గ్రూపు పోలీసులు విశాఖ పోలీసులు కలసి ధర్మేంద్ర కుమార్ ను తన సొంత గ్రామంలోనే చాకచక్యంగా పట్టుకోవడం జరిగింది.

**సినీ ఫక్కీలో నిందితుడు పట్టివేత..**

బవేరియా గ్యాంగ్ ప్రధాన నిందితుడు ధర్మేంద్ర కుమార్ ను పట్టుకునేందుకు అక్కడ పోలీసుల సహకారం తీసుకున్నారు విశాఖ నుంచి వెళ్లిన ప్రత్యేక పోలీస్ స్టేషన్ సినీ ఫక్కీలో నిందితుడుని పట్టుకున్నారు. కొద్ది మంది టీం తోనే ఆ గ్రామంలోకి ప్రవేశించిన పోలీసులకు అక్కడ గ్రామస్తులు చుక్కలు చూపించారు. అయినా భయపడకుండా ధర్మేంద్ర కుమార్ ను పట్టుకొని విశాఖ తీసుకొని వచ్చారు.

**పోలీసులపై గ్రామస్తుల తిరుగుబాటు..**

యూపీలోని అల్లావుద్దీన్ పూర్ లో ఉన్న బవేరియా గ్యాంగ్ నిందితుడు ధర్మేంద్ర కుమార్ ను పట్టుకోవడానికి పోలీసులు చాలా శ్రమించాల్సి వచ్చింది.

విశాఖ నుంచి ధర్మేంద్రను పట్టుకోవడానికి పోలీసులు వచ్చిన విషయం ఆ గ్రామమంతా తెలియడంతో ఆ గ్రామస్తులు ఒక్కసారిగా చేతికందిన ఆయుధంతో పోలీసులపై తిరుగుబాటు చేసేందుకు ప్రయత్నించారు. ఒక పక్క గ్రామస్తులు ఆ ధర్మేంద్రను కాపాడుతూ తమపై దాడి చేస్తున్నప్పటికీ కూడా పోలీసులు ఎక్కడ కూడా బెదరకుండా వారి దాడిని సమర్ధవంతంగా ఎదుర్కొంటూ ఆ గ్రామములోకి చొచ్చుకు వెళ్లారు. స్థానికుల ప్రతిఘటనను సవాల్ గా స్వీకరించి ఎట్టకేలకు ధర్మేంద్రను పట్టుకొని తాము తీసుకొచ్చిన వాహనంలో కూర్చోబెట్టి అక్కడి నుంచి ధైర్యంగా విశాఖపట్నంకు అతనిని తీసుకొచ్చారు.

**విశాఖ పోలీసుల దూకుడు..**

కలుగులో దాక్కున్న ఎలుకను సైతం బయటికి రప్పించే సత్తా విశాఖ పోలీసులకు ఉంది. గతంలో ఇక్కడ సిపిలుగా పనిచేసిన వారు ఎన్నో కష్టతరమైన కేసులను డీల్ చేసి ఆ కేసులలో నిందితులకు అర దండాలు వేశారు. ప్రస్తుత సిపి ప్రతి కేసును సీరియస్ గా తీసుకుంటూ ఆ కేసు పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తూనే ఉంటారు. ప్రస్తుత సిపి తన మార్కు పాలన చూపిస్తూ నేరస్తులు పై ఉక్కు పాదం మోపుతున్నారు. ఇప్పుడు అంతర్రాష్ట్ర బవేరియా దొంగల ముఠా కు కూడా చెక్ పెట్టారు. ఇంకా ఈ గ్యాంగ్ లో మిగిలిన సభ్యులను పట్టుకునేందుకు పూర్తిస్థాయిలో ముందుకు వెళ్తున్నారు. త్వరలోనే మిగతా గ్యాంగ్ సభ్యులందరినీ కూడా పట్టుకుంటామని చెబుతున్నారు.

# భీమిలిలో సంచలనం రేపుతున్న గన్ ఫైర్

**మొదటిపేజీ తరువాయి**

బాజీ బాబా షాహిక్ గుంటూరు జిల్లాకు సంబంధించిన వ్యక్తిగా తెలుస్తుంది. బాజీ బాబా షాహిక్ ఆత్మహత్య చేసుకోవడంతో ఐఎన్ఎస్ కళింగ లో ఒక్కసారిగా భయంకర పరిస్థితి నెలకొంది. భీమిలి పోలీసులకు సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. శనివారం సాయంత్రం ఈ ఘటన జరిగిందని, ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# అన్నదానం లో అపశృతి

**మొదటిపేజీ తరువాయి**

విశాఖ కేజీహెచ్ కు తరలించారు. ఈ ఘటన పై దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కేజీహెచ్ సూపరింటెండెంట్ వాణితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఆరుగురికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. మిగిలిన 10 మందికి ప్రాథమిక చికిత్స చేసి ఇంటికి పంపించాలని వైద్యులు నిర్ణయించారు. ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ తదితరులు గాయపడిన చిన్నారులను విశాఖ కేజీహెచ్ లో ఆయన పరామర్శించారు.

**ఘటనపై సీఎం చంద్రబాబు ఆవేదన**

గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో గాయ పడిన చిన్నా రులకు మెరు గ్గన వైద్యం అందించాలని విశాఖ జిల్లా కలెక్టరును ఆదేశించారు. దుర్గాదేవి మండపం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వద్ద గంజి పడి చిన్నారులు గాయపడిన ఘటనలో చిన్నారులకు ఎలాంటి ఆపద లేదని కలెక్టర్ తెలిపారు. మొత్తంగా 20 మంది చిన్నారులను ఆస్పత్రికి తీసుకెళ్లామని.. ఆరుగురు చిన్నారులకు గాయాలు కొంచెం ఎక్కువగా ఉండడంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఇక స్వల్పంగా గాయాలైన పిల్లలకు ప్రాథమిక చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేశారని వెల్లడించారు. వారి ఆరోగ్య పరిస్థితిని మానిటర్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం నిలకడగా ఉందని ఎలాంటి ప్రాణాపాయం లేదని అధికారులు చెప్పారు.

# సూపర్ 6 అమలులో కూటమి ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి**

విశాఖపట్నం వుడా చిల్డ్రెన్ ఏరినాలో "ఆటో డ్రైవర్ల సేవలో "కార్యక్రమాన్ని శనివారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ప్రభుత్వం తరఫున విశాఖపట్నం జిల్లాలో ఉన్న 22 వేల 955 మంది డ్రైవర్లకు 34 కోట్ల 43 లక్షలు మంది లబ్దిదారులకు ఖాతాల్లోకి నిధులు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూరిందని జిల్లా సాంఘిక సంక్షేమ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోలా బాల వీరంజనేయ స్వామి వెల్లడించారు. అంతకుముందు ఆయన విశాఖపట్నం తూర్పు శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా కలక్టర్ ఎం.ఎన్.హరెంధిర ప్రసాద్ తో కలిసి సర్క్యూట్ హౌస్ నుండి ఆటోలో చిల్డ్రెన్ ఎరినాకు చేరుకున్నారు. ఈ పథకం క్రింద ప్రతి ఆటో డ్రైవర్ కు ఏడాదికి ప్రభుత్వం 15 వేలు చొప్పున అందిస్తున్నదని, దీనివల్ల ఆటో, మెక్సి క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్ లకు లబ్ది కలుగుతుందన్నారు. భీమిలి నియోజకవర్గంలో 5892 మందికి, విశాఖ తూర్పులో 3457 మందికి, పశ్చిమలో 2212, విశాఖ దక్షిణలో 2358, ఉత్తరం లో 2563, గాజువాకలో 3283, పెందుర్తిలో 3190 మంది ఆటో డ్రైవర్లకు ప్రయోజనం కలిగిందన్నారు. రాజకీయలకు అతీతంగా అర్హులైన ప్రతీ వాహనదారునికి ముఖ్యమంత్రి ఈ పథకం అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 436 కోట్లతో 2 లక్షల 90 వేల 669 మందికి ఈ పథకం అందుతుందన్నారు. వీరిలో బిసిలు 1 లక్ష 61 వేల 700, కాపులు 25 వేల 800, ఎస్సిలు 70 వేల 900, ఎస్టీలు 13 వేల 670, మైనార్టీలు 3 వేల 800, రెడ్లు 7 వేల మంది, కమ్మ 2 వేల 600, బ్రాహ్మణులు 3365, క్షత్రియులు 513, ఆర్య వైశ్యులకు 120 మందికి ఇబిసీ లు 4170 మందికి అందించినట్లు తెలిపారు. 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం ఆటోలకు లైఫ్ టాక్స్ మినహాయించిన ఘనత తమ ప్రభుత్వమేనని కొనియాడారు. ఇటీవల గ్రీన్ టాక్స్ కూడా రద్దు చేసిందని మంత్రి తెలిపారు. ఆటో డ్రైవర్ల సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతామన్నారు. అర్హులై ఈ పథకం వర్తించకపోతే సచివాలయం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం అందుబాటులో ఉంటుందని, కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన 16 నెలల కాలంలో ప్రతినెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, మహిళలకు ఉచితంగా 3 గ్యాస్ కనక్షన్లు, రైతులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, మత్స్యకారుల సేవలో, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలను అమలుచేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మూసి వేసిన అన్న కేంటీన్లను ఈ ప్రభుత్వం పునరుద్దరిందని అన్నారు. ఆర్ధిక ఇబ్బందులలో ఉన్న అప్పులకు వడ్డీలు కడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా సి యం.అమలు చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో పేదరికం పోయి ప్రతి ఒక్కరినీ ఉన్నత స్థితికి తీసుకురావాలని %ా%4 పథకాన్ని అమలు చేస్తూ ఇప్పటివరకు 66 వేల మంది మార్గదర్శులను గుర్తించామన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో 3457 మంది ఆటో డ్రైవర్లకు 5 కోట్ల 18 లక్షల 55 వేల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. సూపర్ 6 పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదే అన్నారు. ఆటో డ్రైవర్లకు 15 వేలు ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేయాలన్నారు. జిల్లా కలక్టర్ ఎం.ఎన్.హరెంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు అండగా, తోడుగా ఈ పథకం ఉంటుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విశాఖ నగర అభివృద్ధికి ప్రభుత్వం కొత్త పెట్టుబడులు తీసుకు వస్తుందని టిసిఎస్, సిటిఎస్ వంటి కంపెనీలు విశాఖకు వస్తున్నాయని, రాబోయే రెండు మూడు సంవత్సరాలలో పూర్తి స్థాయిలో ఇవి పనిచేస్తాయని సుమారు 50 వేల మందికి ఉపాధి అవకాశాలు కలిగే విధంగా పెట్టుబడులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు చెన్నా శ్రీధర్, రాంబాబు మాట్లాడారు. అనంతరం ఆటో డ్రైవర్లకు మెగా చెక్కును మంత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు బిసి కార్పోరేషన్ డైరెక్టర్ ప్రసాద్, టిటిడి బోర్డు మెంబరు పట్టాభి పలువురు కార్పొరేటర్లు,ప్రజా ప్రతినిధులు డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ శ్రీనివాసరావు, రవాణా శాఖ అధికారులు,ఎస్. సి కార్పొరేషన్ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**బ్యాంక్ ఆఫ్ బరోడా**

**వడ్లపూడి బ్రాంచ్, విశాఖపట్నం.**

**వాహనం ఇ-వేలం ప్రకటన**

బ్యాంక్ ఆఫ్ బరోడా, వడ్లపూడి బ్రాంచ్, విశాఖపట్నం వారు స్వాధీనం చేసుకున్న వాహనములను "అక్కడ ఏమి ఉన్నదో అదే, అక్కడ ఏదైతే ఉన్నదో అదే మరియు తిరిగి సంప్రదింపులు లేని పద్ధతిలో" ఇ-వేలం నిర్వహిస్తున్నారు. వాహనముల వివరములు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు : శ్రీ వరుణ్ లాజిస్టిక్స్
వాహనం మోడల్ : ASHOK LEYLAND LTD
రిజిస్ట్రేషన్ నెం : AP 39 UM 9697 (Mfg Year : 2023)
రిజర్వ్ ధర ఫిక్స్డ్ : రూ.24,60,000/-, ధరావత్తు : రూ.2,46,000/-, బిడ్ పెంపుదల: రూ.50,000/-

ఋణగ్రహీత పేరు : శ్రీ వరుణ్ లాజిస్టిక్స్
వాహనం మోడల్ : ASHOK LEYLAND LTD
రిజిస్ట్రేషన్ నెం : AP 39 UN 9697 (Mfg Year : 2023)
రిజర్వ్ ధర ఫిక్స్డ్ : రూ.25,80,000/-, ధరావత్తు : రూ.2,58,000/-, బిడ్ పెంపుదల: రూ.50,000/-

ఆసక్తి గల బిడ్డర్లు ధరావత్తును బ్యాంక్ ఆఫ్ బరోడా, ఖాతా నెం.24230015181219, పేరు : బ్యాంక్ ఆఫ్ బరోడా, న్యూ ఇంటర్మీడియరీ అకౌంట్, వడ్లపూడి బ్రాంచ్, విశాఖపట్నం, IFSC (5వ అక్షరం సున్నా)నకు బిడ్లను ఆన్లైన్లో సమర్పించే ముందు చెల్లుబాటు అయ్యే విధంగా ఆర్టిజిఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ఫర్ రూపంలో జమ చేయవలెను.

వాహనం తనిఖీ ప్రదేశం : తేది.05.10.2025 నుండి 06.11.2025 వరకు ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు, స్పెక్ట్రా కార్ యార్డ్, ఎంకె గోల్డ్ కోస్ట్ వెనుక, ఎండాడ, విశాఖపట్నం-530045, ఆంధ్రప్రదేశ్. (సంప్రదించు నెం.9394123457)

వేలం తేది & సమయం & ప్రదేశం : తేది.07.11.2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు నందు వేలం జరుగును. ఏ సందర్భంలోనైనా, ఎట్టి కారణం చూపకనే వేలం రద్దు చేయుటకు గాని, పొడిగించుటకు గాని బ్యాంక్ వారికి అధికారం కలదు.

బిడ్ సమర్పించు తేది : తేది.07.11.2025న సా॥06.00 గం॥ వరకు. మరిన్ని వివరాలకు బ్రాంచ్ మేనేజర్: ఫోన్ నెం. 0891-2726941, మొబైల్ నెం.6394779292 నందు సంప్రదించగలరు. వెబ్సైట్:

గమనిక : R.T.O.తో రిజిస్ట్రేషన్ బదిలీకి సంబంధించి అన్ని కాస్ట్లు మరియు ఖర్చులు బిడ్డర్లు భరించవలెను.

తేది : 04-10-2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

# ఆపరేషన్ లంగ్స్ 2.0

**- బడ్డీల స్థానంలో తోపుడు బళ్లు ఏర్పాటు - మళ్లీ యథావిధిగా ఫుట్‌పాత్, రోడ్లపై వెలసిన బళ్లు - కమిషనర్ దృష్టికి వ్యవహారం - అధికారులతో అత్యవసర సమావేశం - దసరాలో బ్రేక్ ఇచ్చిన ఆపరేషన్ లంగ్స్‌ను కొనసాగించాలని ఆదేశం?**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ఆపరేషన్ లంగ్స్ 2.0కు జీవీఎంసీ అధికారులు, సిబ్బంది సమాయత్తమవుతున్నారు. దసరా పండుగ సందర్భంగా బ్రేక్ ఇచ్చిన ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పునః ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. జీవీఎంసీ పరిధిలో బడ్డీలు తొలగించిన స్థానంలో ఇపుడు తోపుడు బళ్లు పుట్టుకొచ్చాయి. మళ్లీ యథావిధిగా రోడ్లు, ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. ఈ విషయం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ దృష్టికి వెళ్లింది. దీంతో ఆయన అధికారులతో శనివారం సాయంత్రం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. మరోసారి ఆక్రమణల తొలగింపునకు సిబ్బంది పూనుకుంటున్నారు.



**తొలి దశలో 2,476 బడ్డీల తొలగింపు**

జీవీఎంసీ పరిధిలో రహదారులు, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి చిరువ్యాపారులు బడ్డీలు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య పెరిగిపోతోంది. అలాగే ఫుట్‌పాత్‌లపై షాపులు ఏర్పాటు చేయడంతో పాదచారులు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో అనేక మంది పోలీసులు, జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేశారు. అలాగే రోడ్లపై అపరిశుభ్ర వాతారణంలో ఆహార పదార్థాలను తయారు చేస్తుండడం పట్ల కూడా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ముందుగా జీవీఎంసీ అధికారులు ప్రత్యేక బృందాలతో ఈ అపరిశ్రుభ ఆహార పదార్థాలపై దృష్టి పెట్టారు. అనేక చోట్ల నూనె, ఆహార పదార్థాలు పాడైపోయినట్లు గుర్తించారు. దీంతో ప్రజల ఆరోగ్య దెబ్బతింటుందని భావించి వారికి ఫైన్లు విధించారు. అలాగే ఇష్టానుసారంగా బడ్డీలు, షాపులు ఏర్పాటు చేసుకోవడంతో ట్రాఫిక్ సమస్య వేధిస్తుందని గ్రహించారు. వెంటనే వాటిని తొలగించాలని నిర్ణయించి ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత 18వ తేదీ నుంచి రోడ్లు, ఫుట్‌షాత్‌లపై ఉన్న షాపుల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. దీనిపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. తొలి దశలో మొత్తం 2,476 బడ్డీలు, అనధికార నిర్మాణాలను తొలగించారు.

**బడ్డీల స్థానంలో తోపుడు బళ్లు**

దసరా పండుగ సందర్భంగా చిరు వ్యాపారులు పొట్ట కొట్టద్దని అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో ఆపరేషన్ లంగ్స్‌కు జీవీఎంసీ అధికారులు బ్రేక్ ఇచ్చారు. అయితే తొలగించిన బడ్డీల స్థానంలో వెంటనే తోపుడు బళ్లు ప్రత్యక్షమయ్యాయి. యథావిధిగా రోడ్లు, ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు ప్రారంభమయ్యాయి. తొలిదశలో తోపుడుబళ్లను తొలగించకపోవడంతో అందరూ వాటిపైనే వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు. ఈ విషయం జీవీఎంసీ కమిషనర్ దృష్టికి వెళ్లింది. శనివారం సాయంత్రం ఈ విషయంపై కమిషనర్ అధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ లంగ్స్ 2.0ను ప్రారంభించాలని ఆదేశించారు. గతంలో ఒకే ప్రాంతంలో కొన్ని బడ్డీలను తొలగించి, మరికొన్నింటినీ వదిలేశారు. రాజకీయ, అధికారుల ఒత్తిళ్ల కారణంగానే కొందరి బడ్డీలను వదిలేయడం వివాదాస్పదమవుతోంది. దీనిపై వైసీపీ నేతలు అధికారులను ప్రశ్నిస్తుండడంతో ఈసారి అన్ని బడ్డీలను తొలగించాలని ఆదేశించినట్లు సమాచారం.

**ప్రత్యేక హాకర్ జోన్స్ గుర్తింపు**

బడ్డీల తొలగింపు కారణంగా వేల మంది ఉపాధి కోల్పోయారు. దీంతో వారందరికీ గుర్తించిన ప్రాంతాల్లో షాపుల ఏర్పాటుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఇందుకోసం నగరంలో ఎటువంటి ఇబ్బందులు లేని ప్రాంతాలను హాకర్ జోన్లుగా ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాలను గుర్తించారు. త్వరలోనే అధికారికంగా వ్యాపారాలు కోల్పోయిన వారికి వాటిల్లో అవకాశం కల్పించనున్నారు. అయితే కొంత మేర అద్దెలు వసూలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. జీవీఎంసీ ద్వారా వారికి అధికారికంగా లైసెన్సులు మంజూరు చేసి స్వల్పంగా అద్దె వసూలు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం.

# ఐ సీ సీ ఆర్ విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో వివిధ దేశాల నుంచి ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ ఐ సి సి ఆర్ ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం బి.ఆర్. అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఇంజినీరింగ్ కళాశాల గౌతమ్ బుద్ధ ఐసీసీఆర్ తరపున కొత్తగా ప్రవేశం పొందిన అంతర్జాతీయ విద్యార్థులు సుమారు 300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐ సి సి ఆర్ బెంగళూరు జోనల్ డైరెక్టర్ పరదీప్ కుమార్ మాట్లాడుతూ భారత దేశం అనేక దేశాల తో తమ స్నేహాన్ని కొనసాగిస్తూ నాణ్యమైన విద్యను ఆయా దేశాల యువతకు అందించాలని సదుద్దేశంతో నిర్వహిస్తోందన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలన్నారు. తాము నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ ఉపయుక్తంగా వినియోగించాలని సూచించారు. ఐ సి సి ఆర్ జోనల్ డైరెక్టర్ విద్యార్థులకు స్కాలర్షిప్ లకు సంబంధించిన నియమావళి, వివరాలను వివరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్, అంతర్జాతీయ వ్యవహారాలు ఇన్చార్జి డీన్ ప్రొఫెసర్ కె. రాంబాబు మాట్లాడుతూ విశ్వ విద్యాలయం మానవ, మేధో, సాంకేతిక వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవలం తరగతి గదికే పరిమితం కాకుండా విద్యార్థులు స్టార్టప్, ఇంక్యుబేషన్ రంగాలలో అడుగేయాలన్నారు. శతాబ్ది చరిత్ర కలిగిన ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఉన్నతమైన విలువలతో కూడిన విద్య ను అందించడానికి ఆచార్యులు కృషిచేస్తున్నారన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు ప్రత్యక్ష జ్ఞానాన్ని, అవగాహన పొందడానికి ప్రతీ విద్యార్థి ఆలోచన చేయాలన్నారు. అంతర్జాతీయ వ్యవహారాలు అసోయేట్ డీన్, ఏయూ అంతర్జాతీయ విద్యార్థి వసతి గృహాల చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్. ఎం. యుగంధర్ మాట్లాడుతూ స్నేహపూర్వకంగా విద్యార్థులు ఉండాలని, ఇతరులను గౌరవించడం, వారి భావాలను, ఆలోచనలు స్వాగతించడం అలవాటు చేసుకోవాలన్నారు. వర్సిటీ పరంగా క ళాశాలలో, హాస్టల్స్ విద్యార్థులకు అవసరమైన సహకారాన్ని ఎల్లవేళలా అందిస్తామన్నారు. దేశంలో ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటిగా నిలుస్తున్న ఏయూ విశిష్టతను మరింత పెంచే

# దారపాలెంలో వర్మ రాజు అక్రమ భారీ నిర్మాణం

**- బిల్డర్ అవతారం ఎత్తిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగి వర్మ రాజు**
**- అక్రమ ప్లాట్లు అమ్ముతూ మోసగిస్తున్న రాజు**
**- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఏసీపీ శాస్త్రి**



**ఆరిలోవ, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు లో గల దారపాలెంలో స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ ఉద్యోగి, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ వర్మ రాజు బిల్డర్ అవతారమెత్తి ఎటువంటి ప్లాన్ లేకుండా అక్రమ ఆదనపు అంతస్తులు చేపట్టి 50 లక్షలు పైగా అమ్మకాలు జరుపుతూ ప్రజలను మోసగిస్తున్నారని స్థానికులు వాపోయారు. ప్లాట్ కొనుక్కునే వ్యక్తి తర్వాత ఇబ్బందులు పడుతూ మానసికంగా కృంగిపోతున్నారని చెబుతున్నారు. వర్మ రాజు స్టీల్ ప్లాంట్ లో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ, స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీగా ఉంటూ ఇటువంటి మోసాలు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేయడమేమిటిని ప్రశ్నిస్తున్నారు. ఈయనకు అండగా 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ వ్యవహరిస్తున్నట్టు పలువురు వాపోయారు. కార్పొరేటర్ కార్యాలయం చుట్టూ తెలుగు తమ్ముడు ప్రసాద్ అక్రమ నిర్మాణ భవనాలకు కార్పొరేటర్ అండదండలతో నిర్మాణాలు జరుపుతున్నట్లు కూటమి నాయకులే చెబుతున్నారు. జీవీఎంసీ ఆదాయానికి లక్షల్లో గండి కొడుతూ అక్రమ నిర్మాణం చేపడుతున్న వర్మ రాజు పై కఠిన చర్యలు చేపట్టవలసిందిగా విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్ ను కోరుతూ... అదనపు అక్రమ అంతస్తును పూర్తిగా తొలగించాలని కోరారు.

# సూపర్ సిక్స్ లో లేని హామీలను కూడా నెరవేర్చాం



**పద్మనాభం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయాలలో సూపర్ సిక్స్ లో ఇచ్చినటువంటి హామీలను కాకుండా, సూపర్ సిక్స్ లో ఇవ్వనటువంటి హామీలను కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నెరవేరుస్తున్నట్లు ఏఎంసీ డైరెక్టర్ ఓళ్ల నందిని తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో అనే కార్యక్రమం ద్వారా పద్మనాభం మండలంలో అధికారులు 664 మంది లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. ఈ విధంగా గుర్తించిన ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్ల ఖాతాలో 15 వేల రూపాయలను శనివారం ప్రభుత్వం జమ చేసినట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని ఆనందపురంలో ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి తునివలస నుండి ఏఎంసీ డైరెక్టర్ ఓళ్ల నందిని ఆధ్వర్యంలో డ్రైవర్లు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఓళ్ల నందిని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా చేస్తుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్క డ్రైవర్ కు లబ్ధి పొందేలా చేసామని తెలిపారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు ఇచ్చినటువంటి హామీను నిలబెట్టుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పులివెందుల పిల్లి జగన్

**నాడు పులివెందుల ప్యాలెస్ కు... నేడు బెంగళూరు ప్యాలస్ కు పరిమితి - శాసనసభకు వచ్చే ధైర్యం లేని జగన్ అండ్ కో - ఐదేళ్ల జగన్ పాలనకు ఉత్తరాంధ్ర ప్రజలు రిటర్న్ గిఫ్ట్ మర్చిపోలేరా.. - నా బిసి అనే జగన్ శాసనసభాపతి అయ్యన్న పై అవాకులు ఏ కోణం.. - జగన్ పై విమర్శనాస్త్రాలు సంధించిన విఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్**



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై మరోసారి వైఎంఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ విమర్శనాస్త్రాలు సంధించారు. ఎన్నికల్లో వైసిపి ఓటమి నుంచి నేటి వరకు వైయస్ జగన్ తీరును ఎండగట్టారు. యావత్ రాష్ట్ర ప్రజలు రిటన్ గిఫ్ట్ ఇచ్చినా జగన్ కు బుద్ధి రాలేదఅంటూ ఎద్దేవా చేశారు. శాసనసభకు రానీ శాసనసభ్యుడు జగన్ కు నేడు మాట్లాడే అర్హత లేదంటూ విమర్శించారు. శాసనసభ్యులు అంటే శాసనసభకు రావాలి సభలో ప్రజల సమస్యల గురించి ప్రస్తావించాలి.కానీ వైయస్ జగన్ తీరు ఇందుకు భిన్నమని .. కేవలం తన అస్మదీయ మీడియా ముందు చిలక పలుకులు పలకడం వైయస్ జగన్ బాగా నేర్చుకున్నారంటూ చురకలు అంటించారు. వైసిపి నాయకులు ఎవరు చట్టసభకు రాకుండా శాసనసభను అపహాస్యం చేస్తున్నారంటూ మండిపడ్డారు. గౌరవ సభకు రాలేని బెంగళూరు ప్యాలెస్ పిల్లి జగన్ శాసన సభను అగౌరపరిచే విధంగా మాట్లాడుతూ ఆనందం పొందుతున్నారు. ఉత్తరాంధ్ర ప్రజలకు ఐదేళ్లు పెట్టిన హింసలకు వారిచ్చిన రిటర్న్ గిఫ్ట్ మర్చిపోవద్దు అంటూ జగన్ కు హితవు పలికారు. నిరంతరం నా బిసి అనే జగన్ బిసి సామాజిక వర్గానికి చెందిన శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పై అవాక్కులు చవాకులు మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసిపి నాయకుల ఆలోచన తప్పుడు ప్రచారాలను ప్రజలు హర్షించరని ప్రణవ్ గోపాల్ మీడియాకు తెలిపారు




## ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం



**పూసపాటిరేగ, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** మండలంలోని శుక్ర వారం వీచిన భారీ ఈదురు గాలులకు ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం ఏర్పడింది. మండలంలోని కృష్ణాపురంతో పాటు గోవిందపురం, కనిమెల్ల, కామవరం, పోరం, చూడమ్మా అగ్ర హారం గ్రామాల్లో అరటితో పాటు బొప్పాయి పంటలు వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. తాజాగా ప్రకృతి విలయతాండవం చేయడంతో ఉద్యాన పంటలు చేతికందే సమయంలో ప్రకృతి విలయతాండవం చేయడంతో పూర్తిగా నష్టపోయామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు తీవ్ర నష్టం ఏర్పడినందున ప్రభుత్వం పంట నష్టం అంచనాలను వేసి పూర్తిగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పంట నష్టం అంచనాలను వెంటనే పంపాలి

### టెలికాన్ఫరెన్సులో స్పష్టం చేసిన కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి



**విజయనగరం, అక్టోబరు 04, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జరిగిన పంట నష్టాలను, రహదారులు, విద్యుత్ తదితర నష్టాలను అంచనా వేసి శనివారం సాయంత్రంలోగా పంపాలని జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి ఆదేశించారు. ఎటువంటి వివాదాలకు తావు లేని, ఖచ్చితమైన, పారదర్శకమైన అంచనాలను క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవాలను పంపాలని సూచించారు. శనివారం ఉదయం కలెక్టర్ యూరియా సరఫరా, భారీ వర్షాలు, జి.ఎస్.టి కాంపెయిన్ తదితర అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరా పై వ్యవసాయ శాఖ అధికారుల నుండి అభిప్రాయాన్ని తీసుకున్నారు. సక్రమంగా పంపిణీ జరిగేలా చూడాలన్నారు. సూపర్ జి.ఎస్.టిపై ఏరోజు షెడ్యూల్ ఆ రోజు పాటించాలని సూచించారు. కార్యక్రమాల వివరాలను వెబ్సైట్ నందు అప్లోడ్ చేయాలని సూచించారు. ఈటీసిలో జెసి సేథు మాధవన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆకులకట్ట గ్రామానికి జిల్లా ఉత్తమ గ్రామ అవార్డు

### – స్వర్ణాంధ్ర స్వేచ్ఛ్ దివాస్‌లో ఘనత

### – బాడంగి మండలంకు మూడు అవార్డులు



**బాడంగి, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** స్వర్ణాంధ్ర స్వేచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా ఆకులకట్ట గ్రామం జిల్లాలో ఉత్తమ గ్రామ అవార్డును సాధించింది. ఈ నెల 6న విజయనగరం లో జిల్లా కలెక్టర్ రామ సుందర రెడ్డి గారు చేతులు మీదుగా ఆకులకట్ట గ్రామ సర్పంచ్ యు. సత్యనారాయణకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు అని ఎంపిడిఓ ఎస్ రామకృష్ణ తెలిపారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా భాగస్వామ్య కార్యక్రమాల అమలులో ఆకులకట్ట గ్రామం ముందంజలో ఉందని అధికారులు అభినందించారు. గ్రామ సర్పంచ్ యు. సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఎంపీడీవో ఎస్. రామకృష్ణ విలేకరులతో తెలిపారు.గ్రామ ప్రజల సహకారం, స్థానిక ప్రజాప్రతినిధుల కృషి వల్ల ఆకులకట్ట గ్రామం ఈ గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు అదే విధంగా ముగడ, తెంటువలస గ్రామ పంచాయతీల క్లాప్ మిత్రులకు కూడా అవార్డులు లభించాయి.స్వర్ణాంధ్ర స్వచ్ దివాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయిలో శ్రేయోభిలాషి సేవలు అందించి, గ్రామ స్వచ్ఛతలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డులు ప్రదానం చేయనున్నారు అని ఎంపిడిఓ తెలిపారు. అలాగే ముగడ గ్రామంలోని ఎస్‌హెచ్‌జి సంస్థకు కూడా అవార్డు లభించింది.గ్రామ అభివృద్ధి, స్వచ్ఛత కార్యక్రమాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకైన పాత్ర పోషించినందుకు ఈ అవార్డు ప్రదానం సోమవారం కలెక్టర్ రామ సుందర రెడ్డి చేతుల మీదుగా వారందరికీ అవార్డు లు అందజేస్తారు అని ఆయన అన్నారు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామ అధికారులను సమన్వయంతో కలిసి పని చేయించడం వలన మండలం కు మూడు అవార్డులు వచ్చాయని మండలంలోని పలువురు మండల ప్రజా ప్రతినిధులు మండల నాయకులు ప్రజలు తదితరులు ఎంపీడీవో పనితీరును కొనియాడుతూ మూడు అవార్డులు రావడం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేశారు.

# అమ్మవారి పండగ ప్రశాంతంగా జరగాలి

**– ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి – దేవాదాయ శాఖా మంత్రి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు – జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత**



**విజయనగరం, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ :** శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో జరపాలని, ప్రతి సాధారణ భక్తునికి చక్కటి దర్శనం లభించేలా ఏర్పాట్లను చేయాలనీ జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అధికారులు అందుకు తగ్గట్టుగా సన్నద్ధం కావాలని తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తో కలిసి అమ్మవారి పండగ, విజయనగరం ఉత్సవాల ఏర్పాట్ల పై మంత్రి సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ పోలీస్ శాఖ, రెవిన్యూ, దేవస్థానం వారు కలిసి కంట్రోల్ రూమ్ నుండి అను నిత్యం పర్యవేక్షించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, తాగునీటి సరఫరా ప్లాస్టిక్ రహితంగా సక్రమంగా జరిగేలా చూడాలని తెలిపారు.

టాయిలెట్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహన పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున 170 బస్సులు బస్సు లను ఏర్పాటు చేయాలనీ సూచించారు. విద్యుత్ అలంకరణలు, నగరమంతా సుందరీకరణ వారం రోజుల పాటు ఉంచాలని, పండగ వాతావరణం వెల్లివిరిసేలా ఉండాలని అన్నారు. స్థానిక శాసన సభ్యులు పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ వి.ఐ.పి దర్శనాలకు ఇబ్బంది కలగకుండా ప్రోటోకాల్ అధికారులు జాగ్రత్తగా చూడాలన్నారు. రధాలన్నీ తనిఖీలు చేసుకొని, వాలంటీర్లకు, సేవా ప్రతినిధులకు ఐ.డి. కార్డులను జారీ చేయాలనీ తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి మాట్లాడుతూ దేవాదాయ శాఖా మంత్రి ఆనం రాం నారాయణ రెడ్డి అమ్మవారికి 7వ తేదీన ఉదయం పట్టు వస్త్రాలు సమర్పిస్తారని, అందుకు తగ్గ ఏర్పాట్లను దేవాదాయ శాఖ వారు చేయాలనీ ఆదేశించారు. సాధారణ భక్తులకు ఇబ్బంది కలగకుండా, గర్భ గుడి లో పూజలు ఎక్కువ సమయం నిర్వహించరాదని, ఆర నిమిషం కన్నా భక్తులను లోపల ఉంచరాదని స్పష్టం చేసారు. విజయనగరం ఉత్సవాల ఏర్పాట్ల పై సంయుక్త కలెక్టర్ సేదు మాధవన్ వివరించారు. 11 వేదికల్లో జరుగుతున్న కార్యక్రమాలను వివరిస్తూ, శనివారం సాయంత్రానికి ఏర్పాట్లు పూర్తవుతాయని తెలిపారు. కళాకారులతో చేపట్టే ప్రారంభపు ర్యాలీకు 4 వేల మంది హాజరవుతారని, వారికీ అవసరమగు ఏర్పాట్లను, తొక్కిసలాట జరగకుండా క్రమ పద్ధతిలో జరిగేలా నిర్వహించాలని మంత్రి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్.పి ఏ.ఆర్. దామోదర్, అదనపు ఎస్.పి సౌమ్య లత, కాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ యశస్వి, డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి



**నెల్లిమర్ల, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకులు సువ్వాడ రవి శేఖర్, పార్టీ మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. నెల్లిమర్ల పట్టణంలో శుక్రవారం ఆటో డ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభంలో భాగంగా సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆటోలతో నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యా లయం నుంచి మొయిద జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎఎంసి చైర్మన్ గేదెల గాయిత్రి, జిల్లా నాయకులు గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు హాజర య్యారు. వారు మాట్లాడుతూ ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశ పెట్టిన నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు ఉపాధి కోసం ఎడాదికి రూ.15వేలు వారి ఎకౌంట్లలోకి జమ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అట్టాడ శ్రీధర్, దంతులూరి అజేయ్ బాబు, అవనాపు సత్యనారా యణ, కింతాడ కళావతి, గురాన చక్రీధర్, చందక చిన్నంనాయుడు, ముడిమంచి లక్ష్మణరావు, బయిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, పంచాది కిరణ్, మహంతి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# ఖద్దరు కన్నా ఖాకీ ఇచ్చిన ధైర్యం ఎక్కువ

**: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం, అక్టోబర్ 04, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని శ్రీకాకుళం లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు ఘనంగా ప్రారంభించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత శ్రీకాకుళం నగరంలోని బలగ జంక్షన్ నుండి నగరంలోని పలు కూడళ్ల మీదుగా ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం వరకు ఆటో ర్యాలీ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ యూనిఫామ్ వేసి, రామ్మోహన్ నాయుడు స్వయంగా ఆటో నడపటంతో ఆటో డ్రైవర్ సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం అత్యంత సంతృప్తికరమైన కార్యక్రమం అని స్పష్టం చేశారు. దసరా దీపావళి పండగల మధ్య ఆటో డ్రైవర్లకు కూటమి సర్కారు మరో పండుగ తీసుకువచ్చిందని తెలిపారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో.. ఎన్నికల ముందు ప్రజల్లోకి వెళ్లే ముందు స్త్రీ శక్తి పథకం హామీ ఇచ్చామని.. ఆనాడే ఆటో సోదరుల కష్టాలు గుర్తించి ఈ కార్యక్రమం ఆలోచన చేశామని స్పష్టం చేశారు. మంచి ప్రభుత్వం అని ఓటు వేశారు.. మీ కష్టాలు తీర్చుతామని నమ్మారు కాబట్టే.. మీ నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. స్త్రీ శక్తి వల్ల మహిళల్లో ఆనందం వస్తున్నా.. ఒక ప్రయాణం ఫలవంతం అవ్వాలి అంటే చివరికి ఆటో ప్రయాణం తోనే పరిపూర్ణం అవుతుందని అన్నారు. ఆటో సోదరులు చేసే సేవను ఎవ్వరు చేయలేరని స్పష్టం చేశారు. జిల్లాలో 13887 మంది ఆటో డ్రైవర్లకు ఇరవై కోట్ల ఎనభై మూడు (20.83) లక్షల రూపాయలను అందించడం జరిగిందని, అలాగే రాష్ట్రంలో ఇరవై లక్షల మందికి పైగా కుటుంబాలకు ఈ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరనుందని స్పష్టం చేశారు. ఇలాగే ఆటో డ్రైవర్ల ప్రయాణంలో ప్రతీ అడుగులో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు ఆటో ఎక్కి వారి కష్టాలు తెలుసుకున్నాను అని తెలిపిన రామ్మోహన్ నాయుడు.. ఖద్దరు కన్నా.. ఖాకీ యూనిఫాం వేసుకుంటేనే ఎక్కువ ధైర్యం వస్తోందని స్పష్టం చేశారు. విమానయాన శాఖ మంత్రిగా విమాన కాక్ పిట్ వెళ్ళేటప్పుడు ఇచ్చే ఆనందం కన్నా.. ఆటో క్యాబిన్ లో ప్రయాణిస్తూ ఉంటే ఎక్కువ సుఖంగా ఉందని రామ్మోహన్ నాయుడు తెలుపడంతో సభా ప్రాంగణం చప్పట్లతో మారుమ్రోగింది. ఆటో డ్రైవర్లు చేసే సేవ ఎవ్వరు చెయ్యలేనిదని, కష్టాల్లో తోడుగా ఉండటం తో పాటు.. శుభకార్యాల్లో కూడా మీ తోడ్పాటు తోనే పరిపూర్ణంగా నడుస్తున్నాయని స్పష్టం చేశారు. అత్యవసర సమయాల్లో మీరు




ఇచ్చే సహాయం ఎవ్వరు రీప్లేస్ చెయ్యలేరు అని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇదే పథకాన్ని ఇచ్చినా.. వడ్డీ తో సహా వసూళ్లు చేశారని ఎద్దేవా చేశారు. గోతులు, ఫైనులు, పార్కింగ్ భయాలు.. ఇవే గతంలో ఉండేవని.. రోడ్డు కన్నా.. ఆసుపత్రుల్లోనే ప్రయాణీలకు ఎక్కువగా ఉండే పరిస్థితులు అప్పటివి అని రామ్మోహన్ నాయుడు ఎద్దేవా చేశారు. మళ్ళీ ఆటో సోదరులను వారు రెచ్చగొట్టే పరిస్థితులు తీసుకొస్తారని.. అవి నమ్మకుండా.. కూటమి సర్కారును విశ్వసించాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం నగరంలో ఆటో డ్రైవర్లకు తోడ్పాటు అందించే విధంగా సరైన పార్కింగ్ సదుపాయంతో, సేద తీరేందుకు అన్ని వసతులతో ఒక భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎలక్టిక్ వాహనాల యుగం నడుస్తోందని.. ఆటో డ్రైవర్లు కూడా అటువైపుగా దృష్టి సారించాలని కోరారు. శ్రీకాకుళం లో తాము నిర్మించబోయే ఆటో డ్రైవర్ల భవనంలో ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్ ను అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. జీఎస్టీ 2.0 విప్లవంతో పెద్ద ఎత్తున వాహన కొనుగోలు జరిగాయని, జిల్లాలోనే రెండు వేల వాహనాలు ఈ పదిరోజుల్లో కొనుగోలు చేయడం.. ఎన్డీఏ సర్కారు విజయం అని స్పష్టం చేశారు. ఈ స్థాయి తోడ్పాటు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజయవాడ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కూటమి నేతలు, జిల్లా అధికారులు, ఆటో డ్రైవర్ సోదరులు కుటుంబాలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.


# వరద ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

శ్రీకాకుళం అక్టోబర్ 04 మేజర్ న్యూస్: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం నాడు శ్రీకాకుళం జిల్లా లోని వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. హిరమండలం మండలంలోని తుంగతంపర గ్రామంలో గండి పడిన ప్రదేశాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అక్కడ సాగు భూములు, రహదారులు, మరియు ప్రజల ఇబ్బందులను వివరంగా తెలుసుకున్నారు. పంట నష్టంపై స్పష్టమైన నివేదికలు తయారుచేయాలని, పంటను కాపాడుకోవడానికి వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులతో సమావేశమై ఇబ్బందికి గల కారణాలను సమీక్షించారు. పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించారు. నది పరివాహక ప్రాంతాల్లో గట్లు బలహీనంగా ఉన్న చోట వాటిని పటిష్ఠం చేయాలని సూచించారు. గ్రామస్థులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలను సమయానుకూలంగా చేపడతామని భరోసా ఇచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎల్లప్పుడు ప్రజా సేవకై నిమగ్నమై ఉన్నాయని, విపత్తుల సమయంలో అవసరమైన సహాయక చర్యలను యుద్ధ ప్రాతిపదికన



అందజేస్తామని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో పాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, టీడీపీ నాయకులు మామిడి సాయి గణేష్, అరవల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో మునిగి వ్యక్తి మృతి



**నరసన్నపేట, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం కామేశ్వరరావుపేట గ్రామానికి చెందిన కనుగుల దామోదరరావు, ( 37) శనివారం ఉదయం 10 గంటల సమయంలో గుమ్మనా చెరువు కి స్నానం నిమిత్తం వెల్లి ఈత రాకపోవడం వలన ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి చనిపోయారని తల్లి కనుగుల రామమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ఎస్సై దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో దర్యాప్తు నిర్వహిస్తున్నారు.




# హామీలిచ్చాం...అమలు చేశాం

**- ఆటో నడిపిన ఎమ్మెల్యే రమణమూర్తి**



**నరసన్నపేట, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** డ్రైవర్లకు బాసటగా ప్రభుత్వ సహాయం అందించే 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ సోదరులకు ప్రతి సంవత్సరం 15000 రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభిస్తున్న సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎన్డీఏ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించిన ఆటో డ్రైవర్ల ర్యాలీని జండా ఊపి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాలకు సంక్షేమాన్ని పథకాలు అందిస్తోందని అందులో భాగంగానే నేడు ఆటో డ్రైవర్లకు ఏటా 15 వేల రూపాయలు అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే అన్నారు.సత్యవరం జంక్షన్ నుండి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు స్వయంగా ఆటో నడుపుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు..గత ప్రభుత్వం హయాంలో ఎలాంటి ఆర్థిక సహాయం అందించకుండా గుంతల రహదారులను కూడా పూడ్చకుండా ఆటో వాహన దారులకు ఇబ్బందులకు గురిచేశారని నేడు ఆలాంటి పరిస్థితి లేకుండా వారిని ఆదుకోవడం కోసం నేడు ప్రతి ఏడాది 15 వేల రూపాయలు అందిస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కలింగ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణమ నాయుడు, బైరి భాస్కరరావు, శిమ్మ చంద్రశేఖర్ మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, బెవర రాము, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు,మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా ,మండల ,గ్రామ అనుబంధ కమిటీ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబంధిత అధికారులు ఆటో డ్రైవర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగావళి నదిలో జారిపడి రైతు గల్లంతు

**ఆమదాలవలస, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం కనుగులవలస గ్రామానికి చెందిన కె. నారాయుడు (64) నాగావళి నదిలో జారిపడి గల్లంతయ్యారు. దూసి గ్రామం సమీపంలో ఉన్న పంట పొలాలకు యూరియా జల్లి దగ్గరలో ఉన్న నాగావళి నదిలో చేతులు శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నదిలోకి జారిపడ్డారు. జారి



పడిన వెంటనే గట్టిగా కేకలు వేయడంతో సమీపంలో ఉన్న స్థానికులు చూసేసరికే గల్లంతయినట్లు చెబుతున్నారు. ఇంకా అతని ఆచూకీ లభ్యం కాలేదు. అతని ఆచూకీ కోసం రెవెన్యూ, ఫైర్ సిబ్బంది నదిలో గాలిస్తున్నారు. నారాయుడికి భార్య సుభద్ర తో పాటు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.

# కూటమి హామీల అమలు తో వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు :ఎమ్మెల్యే పల్లా

**– ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో**

**ఆటో నడిపి డ్రైవర్లను ఉత్సాహపరచిన తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు**



**గాజువాక, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం గాజువాక శ్రీకృష్ణ దేవరాయ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే పల్లా ఆటో కార్మికులతో కలిసి స్వయంగా ఆటో నడుపుతూ వేదిక వద్దకు చేరుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు,వారి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను వివరించానని గుర్తు చేశారు.ఆ ప్రతిఫలం నేడు కనిపిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.ఆటో సోదరులకు ఏడాదికి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్ర వ్యాప్తంగా సొంత ఆటో,ట్యాక్సీ,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లను గుర్తించి మొత్తం 2,90,234 మందికి లబ్ధి చేకూరేలా ప్రభుత్వం 435.35 కోట్ల నిధులు కేటాయించడం విశేషం అన్నారు.గత జగన్ రెడ్డి పాలనలో ఆటో డ్రైవర్లు తీవ్ర నిర్లక్ష్యానికి,అవమానానికి గురయ్యారని,ఇంధన ధరల పెరుగుదల, పన్నుల భారాలు, జరిమానాల ఒత్తిడి, పోలీసుల వేధింపులు ఇవన్నీ కలిసి వారి జీవనోపాధిని సంక్షోభంలోకి నెట్టాయని ఆరోపించారు.అనంతరం ఆటో డ్రైవర్లకు చెక్కు అందజేశారు.కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు,బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగ రావు,కార్పొరేటర్లు రాజాన రామారావు,రౌతు శ్రీనివాస్,నేతలు గడసాల అప్పా రావు,పుచ్చా విజయ్ కుమార్,కరణం కనకారావు,రౌతు గోవింద్, ప్రాంతీయ రవాణా శాఖ అధికారి జయప్రకాష్,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సత్యం నాయుడు,సౌత్ ఏసీపీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ఆనందపురం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం పెద్దపాలెం హైవే వద్ద తెల్లవారి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మహిళ మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే కొమ్మాది గ్రామానికి చెందిన కంప సన్యాసమ్మ (36) తన పుట్టింటి భోగాపురం గ్రామానికి ఉదయం 8 గంటల సమయంలో బయల్దేరి వెళ్లి తిరిగి వస్తుండగా పెద్దపాలెం హైవే వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఆమె భర్త కంప రామసూరి ,(40) ఇచ్చిన కంప్లైంట్ తీసుకొని ఆనందపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.సీఐ చింత వాసు నాయుడు ఆధ్వర్యంలో ఎస్ ఐ జి సంతోష్ కుమార్ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.426 కోట్లు ఆల్ టైమ్ రికార్డు సాధించాం

**మొదటిపేజీ తరువాయి**

మొదటి ఆరు నెలల్లో రూ.4841 కోట్లు ఆదాయం సమకూరిందన్నారు. విశాఖ – తిరుపతి, షాలిమార్ – సికింద్రాబాద్ – బెంగళూరు మార్గాల్లో నూతన రైళ్లు వేస్తున్నామని చెప్పారు.వందే భారత్ కి చాలా డిమాండ్ ఉందన్నారు.త్వరలో మరో వందే భారత్ విశాఖకు వస్తుందని తెలిపారు. ఇప్పటికే వందే భారత్ కోసం రూ.300 కోట్లతో విశాఖ కేంద్రంగా నిర్వహణ కేంద్రంగా మారుతుందన్నారు. ఇక 39.18 మిలియన్ టన్నులు గూడ్స్ రవాణా జరిగిందని వెల్లడించారు. గతం కంటే పది శాతం ఎక్కువని చెప్పారు. రోజు కి 68 రేక్ మెటీరియల్ ఇనుము రవాణా జరుగుతోందన్నారు.ఇది 12 శాతం ఎక్కువ అని పేర్కొన్నారు.12.79 మిలియన్ టన్నులు కోరాపుట్ బికోరండల్ లైన్ లో రవాణా చేశామని అన్నారు.నగరానా స్టీల్ ప్లాంట్ 85శాతం,గంగవరం పోర్టు 24శాతం,విశాఖ స్టీల్ 36శాతం రవాణా చేసామని వెల్లడించారు. ప్రస్తుతం వాల్తేర్ డివిజన్లో 22 స్పెషల్ రైళ్లు తిప్పుతున్నట్లు తెలిపారు.

# ఏయూ ఇంటర్ యూనివర్శిటి పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక



**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల కబడ్డీ జట్టు ఎంపిక జరిగింది. సౌత్ ఇండియా యూనివర్సిటీ పురుషుల కబడ్డీ పోటీల్లో ఆంధ్రాయూనివర్సిటీ జట్టు పాల్గొన నుంది. ఈ సందర్భంగా ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు కబడ్డీ క్రీడాకారులను అభినందించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రం బెల్గామ్ రా ణి చిన్నమ్మ యూనివర్సిటీలో ఈ నెల 3 నుంచి 7 వ తేదీ వరకు పురుషుల కబడ్డీ పోటీలు జరుగుతాయన్నారు.ఏయూ ఫ్యాకల్టీ డీన్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్, జట్టు కోచ్ ఎస్ రాజేష్, ఐఐపి స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సమతా పిడి రామకృష్ణ క్రీడాకారులు పాల్గొన్నారు.

# చెరుకు రైతుల గోడు పట్టదా...?

**– వరి రైతులకు ఎరువుల పంపిణీలో అలసత్వం యెందుకు**

**– వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జెడ్పీలో తీర్మానం చెయ్యాలి – ఎంపి బాబు రావు**



**విశాఖ సిటీ , అక్టోబర్ 04, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులతో శనివారం జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశం జరిగింది. జడ్పీ ఛైర్పర్సన్ జె.సుభద్ర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన ఎంపిటిసి, జెడ్పిటిసీలు పలు అంశాలపై చర్చించారు. జెడ్.పి.టి.సి సభ్యులు మాట్లాడుతూ, రైతులకు అందిస్తున్న ఉచిత విత్తనాలు నాసిరకంగా, భూజుపట్టినవిగా ఉన్నాయని, అవి కూడా రైతులకు సరిగా అందడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకొని నాణ్యమైన విత్తనాలు అందరికీ అందేలా చూడాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఎరువులు సక్రమంగా అందక రెట్టింపు ఇబ్బందులకు గురవుతున్నారని ఏకరువు పెట్టారు. వరి ఎక్కువ విస్తీర్ణం కలిగిన గ్రామాల్లో కాకుండా తక్కువ విస్తీర్ణం కలిగిన గ్రామాల్లో ఎరువులు పంపిణీ చేయడంలో వ్యవసాయ అధికారుల ఉద్దేశ్యం ఏంటని నిలదీశారు.దీనిపై వ్యవసాయ శాఖాధికారి స్పందిస్తూ, అందరి రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. బుచ్చియ్యపేట జెడ్.పి.టి.సి. సభ్యులు మాట్లాడుతూ, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ రైతుల చెల్లింపులు జరపలేదని వాటిని వెంటనే చెల్లించి చెరకు రైతులకు అండగా నిలవాలని కోరారు. ఈ ఫ్యాక్టరీపై 25 వేల మంది రైతులు ఆధారపడి ఉన్నారని, వారికి చెరకు ధరకు గిట్టుబాటు ధర అందించాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం మండలం పారిశ్రామిక ప్రాంతమని, ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్సులు తక్కువగా ఉండటం వల్ల ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యపై తక్షణమే దృష్టి సారించాలని వారు కోరారు.చోడవరం షుగర్ ఫ్యాక్టరీ రైతులకు ఈ రోజుకీ బాకీలు చెల్లించలేదని తక్షణమే బకాయిలు చెల్లించాలని మాదుగుల, చోడవరం నియోజకవర్గం రైతులు షుగర్ ఫ్యాక్టరీ ఏందిని నిలదీశారు. రాజ్య సభ సభ్యులు గొల్ల బాబూరావు మాట్లాడుతు రాజయ్య పేట నక్క పల్లి గ్రామాల్లో పెడుతున్న కెమికల్ ప్యాక్టరిని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను ఎక్కువ రోజులు నడపలేమని కేంద్ర ఉక్కు కర్మాగార మంత్రి కుమార స్వామి వ్రాత పూర్వకముగా తనకు రాజ్య సభ లో ఇచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర ప్రజలకు జీవనాడిలాంటిదని, అనేకమంది ప్రాణత్యాగాలు బలిదాన ఫలితమని అటువంటి ప్లాంట్ పోకుండా మనమే ఆపుకోవాలని సూచించారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జెడ్పీ సర్వ సభ్య సమావేశం ఆమోదించి ప్రభుత్వాలకు నివేదించాలని బాబు రావు కోరారు.ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ “పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లులలో మౌలిక సదుపాయములు మెరుగుపర్చాలని అన్నారు. విశాఖపట్నము స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ తీర్మానం చేసి ప్రభుత్వమును పంపాలని తీర్మానించారు.అనంతగిరి జెడ్.పి.టి.సి. సభ్యులు దీసరి గంగరాజు మాట్లాడుతూ, అరకు–అనంతగిరి హైడ్రో ప్రాజెక్టు వల్ల ఏజెన్సీ ప్రాంతం ముంపునకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల వాతావరణానికి, రైతులకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలియజేస్తూ, ఆ ప్రాజెక్టును ఆపాలని, ప్రస్తుతం జరుగుతున్న సర్వేను వెంటనే నిలిపివేయాలని సభ్యులు కోరారు. విశాఖపట్నం జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర సమాధానమిస్తూ తీర్మానము ప్రభుత్వంనకు పంపించినట్లు సభ్యులకు తెలియజేసారు. సమావేశంలో శాసన మండలి ప్రతిపక్ష సభ్యులు బొత్స సత్యనారాయణ, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, విశాఖపట్నం, అనకాపల్లి కె. మయూర్ అశోక్, అనకాపల్లి యం.జాహ్నవి, అరుకు శాసన సభ్యులు రేగం మత్స్యం లింగం, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి శాసన మండలి సభ్యులు, వరుదు కళ్యాణి, ఆంధ్రప్రదేశ్ శాసన మండలి శాసన మండలి సభ్యులు,ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యన్నారాయణ, విశాఖపట్నం జడ్.పి.టి.సి. సభ్యులు, ముఖ్య కార్యనిర్వహణాధికారి పి.నారాయణమూర్తి, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జిల్లా అధికారులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు,విశాఖపట్నము, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా స్థాయి అధికారులు, కార్పోరేషన్ చైర్మెన్ లు పాల్గొన్నారు.

# దుర్గాదేవి నిమజ్జనంలో అపశృతి

**– మందుగుండు సామాగ్రి పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు**

**– కేసు దర్యాప్తు చేస్తున్న భీమిలి పోలీసులు**



**భీమునిపట్నం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం జోన్, వలందపేటలో శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో మందు గుండు సామాగ్రిని తయారు చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ పేలుడులో ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనలో మందు గుండు తయారుచేస్తున్న మహేష్ (35), వాసు (32), కనక రెడ్డి (26) అనే ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. దుర్గాదేవి నిమజ్జనం నేపథ్యంలో వేరే ప్రాంతం నుండి మందు గుండు తయారీ సామాగ్రిని తీసుకువచ్చి శుక్రవారం రాత్రి తయారు చేస్తుండగా, ఒక్కసారిగా పేలడంతో ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన ముగ్గురు క్షతగాత్రులను సంగివలస ఎన్నారై ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు. తీవ్ర గాయాలైన ముగ్గురు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ విషాద ఘటనతో వలందపేట లో ఒక్కసారిగా విషాదఛాయలు కమ్ముకున్నాయి. పేలుడు జరిగిన విషయాన్ని తెలుసుకున్న భీమునిపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి తిరుమలరావు, సబ్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి, కేసు దర్యాప్తు చేస్తున్నారు.




## వెబ్లాండ్‌లో భూముల వివరాలు నమోదు చేయాలని రైతుల విజ్ఞప్తి

### కలెక్టర్‌కు వినతిపత్రం



**వి మాడుగుల, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో కొప్పకొండమ్మ ఊర్ల లోవ కొండ నాగళ్ల కొండ కొండలో పోడు వ్యవసాయం చేసుకున్న వారికి 2010 2011 2012 లో సాగు చేసుకున్న రైతులకు సుమారుగా 469 మందికి 654. 7 ఎకరాల డి ఫారం పట్టాలు రైతులకు గత ప్రభుత్వం రిసర్వే సమయంలో రీ సర్వే చేయక వారి యొక్క రికార్డులు వెబ్ ల్యాండ్ లో నమోదు కాలేదు వీరికి ప్రభుత్వం ద్వారా గాని మరియు బ్యాంకు రుణాలు కానీ తీసుకోవడానికి పలు ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో సమావేశం ఏర్పాటు చేసి వెబ్ ల్యాండ్ రికార్డులు సరి చేయమని కోరడం జరిగింది కలెక్టర్ విజయ్ కృష్ణన్ స్పందించి వెబ్ ల్యాండ్ లో చేరుస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సహకారంతో మాడుగుల మండలంలో డి ఫారం పట్టాలు పొంది పాస్ బుక్ లు వెబ్ ల్యాండ్ లో నమోదు కాని వారందరికీ నమోదు చేయించడానికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు బడుగు బలహీన వర్గాల వారు అందరి కీ అందే విధంగా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు వినతి పత్రం కూటమి నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు కింతలి కోపరేటివ్ అధ్యక్షులు ఉండూరు దేముడు పొంగలి పాక సర్పంచ్ నాయన సత్యనారాయణ వమ్మల్లి సర్పంచ్ నాయుడు తదితరులు అన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తాం

### - స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు
### - ఆటో నడిపిన ఎంపీ సీఎం రమేష్



**నర్సీపట్నం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, వారి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీల అమలులో భాగంగా, ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సంక్షేమ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు, అనకాపల్లి ఎంపీ శ్రీ సి.ఎం. రమేష్ గారు ఆటో నడిపారు ఆటోలో ఆర్డీవో కార్యాలయం నుండి సభా ప్రాంగణం వరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు , ఇన్చార్జి మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర , జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ప్రయాణించారు. అనంతరం వేదికపై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ , ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు, ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఇందుకుగాను ప్రభుత్వం రూ. 436 కోట్లు కేటాయించింది," అని వెల్లడించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో గొలుగొండ మండలంలో 301, నాతవరం మండలంలో 377, నర్సీపట్నం పరిధిలో 450, మాకవరపాలెం మండలంలో 487 మందితో సహా మొత్తం 1615 మంది ఆటో డ్రైవర్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, "గత ముఖ్యమంత్రి అసెంబ్లీకి రాకుండా, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోయారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం.

## విద్య ఆరంభ సర్టిఫికెట్స్ పంపిణీ



**మునగపాక, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పంచాయతీ పరిధిలో గల అంగన వాడి కేంద్రంలో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు విద్య ఆరంభ సర్టిఫికెట్స్, శనివారం సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంఈఓ వేణుగోపాలరావు, పిల్లల తల్లిదండ్రులకు అందజేశారు, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పిస్తే ఐదు సంవత్సరాలు నిండిన తర్వాత వారికి విద్య ఆరంభ సర్టిఫికెట్స్ ఇస్తామని, ఈ సర్టిఫికెట్స్ పట్టుకొని ప్రభుత్వం గుర్తింపు పొందిన పాఠశాలలో జాయిన్ అవ్వవచ్చనే ఎంఈఓ వేణుగోపాలరావు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు ఎంఈఓ వేణుగోపాలరావు,హెచ్ఎం అంగన్వాడి టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం



**పాయకరావుపేట, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట దాసరి గున్నయిశెట్టి కళ్యాణ మండపంలో దాసరి శ్రీ కాంత్ అధ్యక్షతన పట్టణంలోని జిఎస్టి డీలర్లు,వ్యాపారస్తులతో జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ప్రసన్నకుమార్ హాజరయ్యారు. ఇటీవలే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ లో తీసుకొచ్చిన స్లాబులు మార్పులు విధానాలు గురించి సదస్సులో వివరించారు. వ్యాపారస్తులు సహకరించి కొత్త విధానంలో ఉన్న రేట్లు ప్రకారమే అమ్మకాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండవ ర్యాలీ రైతు ఉత్పత్తిదారుల సంఘం సీఈవో జీవివి సత్యనారాయణ, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## స్వయంశక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వ చేయూత

### - ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి
### - దేవరాపల్లిలో ఉత్సాహంగా ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం



**దేవరాపల్లి, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** స్వయంశక్తితో ఎదిగే శ్రమజీవికి కూటమి ప్రభుత్వం చేయూతను అందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రంలో శనివారం జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో (ఆటో రిక్షా మ్యాక్సీ క్యాబ్ ) కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాదికి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తుందని ఆయన అన్నారు. నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన ఆటో, టాక్సీ డ్రైవర్లుతో నెరవేరుతున్న మరో హామీ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం దేవరాపల్లిలో ఉత్సాహంగా జరిగింది. ముందుగా పెట్రోల్ బంకు దగ్గర నుండి బయలుదేరిన ఆటోలతో ర్యాలీగా టీటీడీ కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. కేక్ కటింగ్ చేసి ఆటో డ్రైవర్లకు తినిపించారు. అనంతరం పీఎం, సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 2389 మంది ఆటో డ్రైవర్లకు రూ.3,58,5000 నమూనా చెక్కును అందించారు. అనంతరం ఆటో డ్రైవర్లు ఎమ్మెల్యేతో పాటు మరికొందరిని శాలువాలతో సత్కరించారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలి బాబు, క్లస్టర్ ఇంచార్జి, ఎంపీటీసీ మొల్లి కృష్ణ మూర్తి, మాడుగుల మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రుడు నాయుడు, మండల జనసేన అధ్యక్షులు గొర్రెపోటు రామమూర్తి నాయుడు, తెలుగు రైతు ఆర్గనైజింగ్ కార్యదర్శి కడిమి నాగేశ్వరరావు, కొమర బాబురావు, చల్లా తాతయ్యలు, ఆటో యూనియన్ నాయకులు దీవి శంకర్, వెంకట్రావు, ఈశ్వరరావు, అధికారులు, నాలుగు మండలాల నుంచి వచ్చిన నీటి సంఘం చైర్మన్లు, డైరెక్టర్లు సీనియర్ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల కష్టం తెలిసిన ప్రభుత్వం



**కొయ్యూరు, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో రాష్ట్రంలో ఆటో,ట్యాక్సీ,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు ఆర్థికంగా బలపడేందుకు శనివారం మాజీ జీ సి సి చైర్మన్ ఎం వి వి ప్రసాద్ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఎలక్షన్ మేనిఫెస్టో లో లేని పథకాన్ని కూడా పేదల కష్టం తెలుసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకానికి శ్రీకారం చుట్టారని ప్రసాద్ తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి డ్రైవర్ కు 15000 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రతి ఏడాది కూటమి ప్రభుత్వం అందించనుందని ఆయన తెలిపారు .ఈ సందర్భంగా కొయ్యూరు లో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమంలో కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాకరపాడు కూడలిలో ఆటో డ్రైవర్ల యూనియన్ వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సర్పంచ్ ఎం బాలరాజు, ఎస్.టి.డి శ్రీను , బీజేపీ నేతలు ఆర్. చంద్రరావు, అరిమెల రాజు , టీడీపీ నాయకులు భాచీ, జె. గోవిందు ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

### – సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి

### – పార్వతీపురం జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ :** పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు.వర్షాలు అధికంగా పడడంతో సీజనల్ వ్యాధులు ప్రబల అవకాశం ఉందని శనివారం సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.గ్రామాల్లో ఎక్కడా గుంతల్లో నీటినిల్వలు లేకుండా చర్యలు చేపట్టాలని, అన్ని పంచాయతీల్లో తహసీల్దార్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో ప్రతేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి నట్లు తహసీల్దార్ ధ్రువీకరించాల న్నారు. ఎక్కడైనా పారిశుధ్య కార్యక్రమం సక్రమంగా అమలు కాకపోతే డిప్యూటీ ఎంపిడిఓలే భాద్యత అన్నారు. అన్ని పంచాయతీ ల్లో త్రాగునీరు క్లోరినేషన్ చేయాల్సిదింగా ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులకు ఆదేశించారు. ఎక్కడైనా త్రాగునీరు కలుషితమైతే సంబంధిత నివేదికలు అందజేసి సత్వరా చర్యలు చెపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, క్లోరినేషన్ చేసిన ప్రతీ ఫోటో డిప్యూటీ ఎంపిడిఓలు సేకరించి సంబంధిత మండల తహసీల్దార్ కు అందజేయాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్ జిల్లా రెవిన్యూ అధికారి పి. హేమలత, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, ఇఇఆర్డబ్ల్యూఎస్, జెడి. అగ్రికల్చర్, డిడి.హార్టికల్చర్, అందరు తహసీల్దార్లు పాల్గొన్నారు.





## హామీలు ఇచ్చాం..... అమలు చేసాం

- డబుల్ ఇంజిన్ సర్కార్ తో సంక్షేమం, అభివృద్ధి
- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజలకు శక్తిని, యుక్తిని అందించారు
- ఆటో డ్రైవర్ల సేవా పథకం పంపిణీలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- 2.90లక్షల మందికి ఆటోడ్రైవర్ల సేవా పథకం అందించాం
- ఇది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వల్లే సాధ్యం
- ప్రజల వద్దకే పాలన.. ప్రజలకోసమే పాలన...
- సభలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 16 నెలల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్చిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులైన ప్రతి ఆటో, మాక్సాబ్, మోటార్ కాబ్ ఓనర్స్, డ్రైవర్లకు ఆటో డ్రైవర్స్ సేవలో అనే నినాదంతో రూ.15,000లు అందించే పథకాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శనివారం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలోఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ముందుగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన మంత్రి అచ్చెన్నాయుడు నర్సిపురంలోగల ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఇంటి వద్దకు చేరుకున్నారు. మంత్రికి ఎమ్మెల్యేతోపాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటి నుంచి పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం వరకు ఆటో ర్యాలీ నిర్వహించారు. స్వయంగా మంత్రి అచ్చెన్నాయుడు ఆటో నడపగా ఎమ్మెల్యేతోపాటు జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ తదితరులు ఆటోలో కూర్చోవడం విశేషం.

## అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తుల నిమజ్జనం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** షిరిడి సాయి, సకల దేవతల ఆలయంలో విజయదశమి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి. ఆలయ ధర్మకర్త పల్లా కొండలరావు పర్యవేక్షణలో, ప్రధాన అర్చకులు పత్రి శరత్ అష్టాదశ శక్తి పీఠాల దేవతామూర్తులను ప్రతిష్టించి, 11 రోజుల ప్రత్యేక పూజలతో ఉత్సవాలను పూర్తి చేశారు.ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమాలు చేసి, పట్టణ వీధుల్లో ఊరేగింపు, మరియు నాగావళి నదిలో నిమజ్జన కార్యక్రమం నిర్వాహించబడ్డాయి.

## శ్రమదానంతో రోడ్డు మరమ్మతులు



**మక్కువ, అక్టోబర్ 4, (మేజర్ న్యూస్) :** శ్రమదానంతో తమ గ్రామానికి వెళ్లే రహదారిని గిరిజనులే ఏకమై మరమ్మత్తులు చేసుకు న్నారు. మక్కువ మేజర్ పంచాయతీ పరిధిలోగల అంటి వలస గిరిజన గ్రామానికి వెళ్లే రహదారి మరమ్మత్తులు గుర్రై గోతులుగా మారింది. ఈ నేపథ్యంలో తమ గ్రామానికి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురైన గిరిజనులు ఏకమై శ్రమదానంతో రోడ్డు మరమ్మతులు చేపట్టారు. రహదారి మరమ్మతులకు అవసరమైన వెట్ మిక్స్‌ను టిడిపి నాయకులు ఎం.ప్రసాద్ నాయుడు అందజేశారు.

## నేడు పవిత్ర నాగావళి నదిలో శ్రీచక్రతీర్థస్నానాలు

### – తోటపల్లి ఈవో వి.వి.సూర్యనారాయణ వెల్లడి

### – ఏర్పాట్లు పూర్తిచేసిన తోటపల్లి దేవస్థానం అధికారులు



**గరుగుబిల్లి , అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోట పల్లి శ్రీవెంకటే శ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్స వాలు (పవిత్రోత్సవములు) ముగింపు సంద ర్భంగా ఆదివారం పవిత్ర నాగావళి నదిలో శ్రీస్వామి వారి శ్రీచక్రతీర్థ స్నానములు కార్యక్రమము ను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం కార్య నిర్వాహణాధికారి వి వి సూర్యనారా యణ తెలిపారు.తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉదయం సుప్రభాతసేవ, బాలబోగం, చూర్ణో త్సవం, స్నపనం, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగు తుందన్నారు. అనంతరం ఉదయం 9గంటలకు పవిత్ర నాగావళి నదిలో శ్రీచక్రతీర్థ స్నానాలు కార్యక్రమంను ఆలయ ప్రధాన అర్చకులు వి.వి. అప్పలాచార్యులు, వి.వి.శశిధర్ ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. బ్రహ్మో త్సవాలు ముగింపు సందర్భముగా పవిత్ర నాగావళి నదిలో నిర్వహి స్తున్న శ్రీచక్రతీర్థస్నానములు కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి తీర్థ ప్రసాద ములు స్వీకరించాలని ఈవో సూర్య నారాయణ కోరారు.

## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మద్దతుగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ శక్తి పథకం ద్వారా జీవనోపాధికి ఇబ్బందికి ఎదురైన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు మద్దతుగా కూటమి ప్రభుత్వంలో ఆటో డ్రైవర్ల జీవనాన్ని మెరుగుపరచడానికి మరియు భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్య క్రమం పాలకొండ నియోజకవర్గ కేంద్రమైన పాలకొండలో శ్రీశ్రీశ్రీ కోటదుర్గమ్మ అమ్మవారి గుడి నుండి సీతంపేట వరకు జరిగిన ఆటో ర్యాలీలో ఆటో తానే స్వయంగా నడుపుతూ ర్యాలీలోపాల్గొన్న శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ర్యాలీలో మొదలవక ముందు ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం దసరా కానుకగా ఆటో అన్నలకు ఈ పథకం మంజూరు చేయడమైనది అని, ఈ పథకాన్ని సద్వినియోగ పరచుకోవాలని, అర్హత ఉండి పథకం రాని లబ్ధిదారులు సంబంధిత గ్రామ సచివాలయాల్లో తమ వివరాలు సరిచూసుకుని, మరల అప్లై చేసుకోవలసినదిగా చెప్పారు. ఈ కార్య క్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాద్, టిడిపి నియోజకవర్గం బాద్యులు పడాల భూదేవి, గండి రామినాయుడు, గంట సంతోష్, గర్భన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహంపై దాడి అమానుషం.!

### – ఖండించిన అంబేద్కర్ యూత్ సభ్యులు.!



**మెరకముడిదాం అక్టోబరు 4 మేజర్ న్యూస్ :** చిత్తూరు జిల్లా , వెదురు కుప్పం మండలం బొమ్మయ్య పల్లె పంచాయతీ , దేవళం పేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై జరిగిన దాడిని శనివారం మెరకముడిదాం అంబేద్కర్ యూత్ సభ్యులు ఖండించారు. దేవళం పేటలో 2023లో ప్రతిష్టించిన 10 అడుగుల విగ్రహాన్ని టిడిపి అల్లరి మూకలు పెట్రోలు పోసి తగులబెట్టాయని, మెరకముడిదాం అంబేద్కర్ యూత్ సభ్యులు ఆరోపించారు. శనివారం మెరక ముడిదాం గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలను ధరించి ఈ ఘటనకు సంబంధించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడిని ఖండిస్తూ అంబేద్కర్ యూత్ సభ్యులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ నిరసన వ్యక్తం చేసిన వారిలో ఎంపీటీసీ బోనెల గోపి, ఈశ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకులు కట్టలో ఇంటింటికీ కులాయిలు ఏర్పాటుకు భూమి పూజ



**బాడంగి, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** మండలం లోని ఆకులు కట్ట గ్రామంలో ఇంటింటికీ కులాయిలు ఏర్పాటు కార్యక్రమానికి శని వారం గ్రామ సర్పంచ్ యు. సత్యనారాయణ భూమి పూజ చేశారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఆకులు కట్ట గ్రామాన్ని "పీఎం మోడల్ ట్రైబల్ అడాప్టెడ్ విలేజ్" గా ఎంపిక చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఆ ప్రణాళికలో భాగంగా కూటమి ప్రభుత్వం గ్రామ ప్రజలకు త్రాగునీరు అందించేందుకు ఇంటింటికీ కులాయిలు ఏర్పాటు చేయడానికి నిధులు మంజూరు చేసింది. ఈ సందర్భంలో సర్పంచ్ యు.సత్యనారాయణ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ మాజీ సర్పంచ్ ఆర్.సింహాచలం పంచాయతీ కార్యదర్శి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నెరవేర్చడమే కూటమి లక్ష్యం



**భోగాపురం, అక్టోబర్ 4: మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పేదల బ్రతుకుల్లో వెలుగులు నిండాయని జనసేన పార్టీ భోగాపురం క్లస్టర్ ఇంచార్జి పల్లంట్ల జగదీశ్ అన్నారు. భోగాపురం మేజర్ పంచాయతీలో శనివారం నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం విజయవంతం పై ఇంటింటా నిర్వహించారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఎమ్మెల్యే లోకం నాక మాధవి ఆధ్వర్యంలోఅర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతున్నాయన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించి గ్రామాలకు గ్రామాలను బంగారు బాట వేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు పడాల శ్రీనివాసరావు, సుందర పేట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బొల్లు త్రినాథ్, మాతా నవీన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన రెండు రోజుల ఓన్ సోర్స్ రెవెన్యూ శిక్షణ కార్యక్రమాలు




**బాడంగి, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గత రెండు రోజులుగా ఎంపీడీవో ఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఓన్ సోర్స్ రెవెన్యూ పెంపు పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు ఈశిక్షణలో భాగంగా చివరి రోజు శనివారం స్వంత ఆదాయాన్ని పెంచేందుకు వినూత్న చర్యలు,గ్రామ పంచాయతీలలో పన్నేతర వసూళ్లకు నూతన విధానాలు,ఆదాయం వసూలు టూల్స్&టెక్నిక్స్, ఆదాయ వసూళ్ల పర్యవేక్షణ మరియు మూల్యాంకనం,ప్రజా విధానాలలో బిహేవియర్ ఎకానామిక్స్ యొక్క పాత్ర, నడ్జ్ థియరీ మరియు దాని అమలు విధానాలు,గ్రామ పంచాయతీలలో నడ్జ్ థియరీని అనుసరిస్తూ స్వంత ఆదాయ వనరుల సమీకరణ మార్గాలు, బిహేవియర్ ఎకానామిక్స్ సూత్రాల ద్వారా ఓఎస్ ఆర్ పెంపు వంటి అంశాలపై ఎంపిడిఓ మరియు టిఓటి లు లోతుగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్. రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో పి. దేవకుమార్, అకౌంట్స్ ఆఫీసర్ శ్రీలత, టిఓటి లు జయప్రకాశ్, బంగారు బాబు, ఎన్.వి. కృష్ణవేణి, ఎం. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబన కోసం ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. స్వంత ఆదాయ వనరుల పెంపుతో గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## దానా మాస్టర్ గీసిన సూపర్ జీయస్టీ కార్టూన్





**రామభద్రపురం మేజర్. న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రముఖ కవి, కార్టూనిస్ట్, సోషల్ టీచర్ కిలపర్తి దాలినాయుడు(దానా) "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్"పై ప్రభుత్వం ప్రచారం చేస్తున్న నేపథ్యంలో పోస్టర్‌గా కార్టూన్ గీచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగపండు గోపాలనాయుడు అందజేశారు. విద్యార్థులలో జీఎస్టీపై అవగాహన సదస్సును, పోస్టర్ల తయారీని ప్రోత్సహించమని ప్రభుత్వ ఆదేశం మేరకు విద్యార్థుల అవగాహన కోసం ఈ కార్టూన్ వేసినట్టు "దానా" మాస్టర్ తెలియజేశారు. ఈ కార్టూనును పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి, ఆర్ ప్రభాకర రావు, సైన్స్ ఉపాధ్యాయులు చలపతి నాయుడు, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డి.శ్రీదేవి, తెలుగు ఉపాధ్యాయుడు వెంకట మాస్టర్ తదితరులు దీనిని ఆవిష్కరించారు. విద్యార్థులకు ఐఎఫ్పి బోర్డ్‌పై వివరించాలని హెచ్.యమ్.గోపాల్ నాయుడు ఉపాధ్యాయులను కోరారు.

## దేవి నవరాత్రి ఉత్సవాల్లో లక్కీ డ్రాలో విలువైన బహుమతుల అందజేత





**లక్కవరపుకోట, అక్టోబర్4 (మేజర్ న్యూస్) :** మండలంలోని వెలకోట తలారి గ్రామంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యనారాయణ (సింగపూర్) ఆర్థిక సహాయంతో గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా2 వ తేది నిర్వహించిన లక్కీ డ్రా లో పలువురు పాల్గొని విలువైన బహుమతులు గెలుచుకున్నారు ఈ బహుమతులను గుమ్మడి సత్యనారాయణ ఇతర గ్రామ పెద్దల సమక్షంలో శనివారం దేవి మండపం వద్ద పోటీలో పాల్గొన్న వారికి అందజేశారు ఈ లక్కీ డ్రాలో మొదటి బహుమతిగా స్కూటీని తలారి గ్రామానికి చెందిన ఎద్దు మోహన్ గెలుచు కున్నారు అలాగే రెండవ బహుమతి ఎల్ఈడి టీవీ తలారి గ్రామం కీ చెందిన జి హెమ గెలుచు కుంది 3 వ బహుమతి యూ మోక్షిత్ కుమార్ నాల్గవ బహుమతి మొబైల్ ఫోన్ ను ఎన్ అప్పలరాజు 5 బహుమతి వాషింగ్ మెషిన్ తలారి గ్రామం కీ చెందిన ఎన్.కుర్మ నాగ్ గెలుచుకున్నారు.

మిగిలిన బహుమతులు ఎన్ కుర్మ నాథ్ ముమ్మన యశోద తదితరులు గెలుచుకున్నారు ఈ బహుమతులలో ఫ్రిడ్జ్ గ్రైండర్ మిక్సీ కు క్కర్ వంటి 10 రకాలు వున్నాయి గెలు పొందిన వారికి గుమ్మడి సత్యన్నారాయణ అలాగే గ్రామ పెద్దల చేతులు మీదగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో యువత గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు శనివారం అన్న సమారాధన నిర్వహించగా దాదాపు 2000 మంది పాల్గొన్నారు. అమ్మ వారి నిమజ్జన కార్యక్రమం మేల తాలాలతో సాయంత్రం వైభవంగా నిర్వహించడం జరిగింది.

## అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : వైద్యాధికారులు డా.గోపాలకృష్ణ, డా.శీతల్ వర్మ



**కొత్తవలస. అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రజలు అందరూ వాయుగుండం తుఫాను కారణంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కావున ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలనివియ్యంపేట. కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ గోపాలకృష్ణ. శీతల్ వర్మ తెలిపారు. వర్షాలు వలన నీరు కలుషితం అవుతుందని, అందరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వేడి వేడిగా ఆహార పదార్థాలు తినాలని, వండిన ఆహార పదార్థాలు పై మూతలు పెట్టాలని తెలిపారు. దసరా పండుగ సందర్భంగా అందరూ మాంసం, చేపలు, కారం, మసాలా ఫుడ్ తినడం వలన అజీర్తి కారణంగా సివియర్ గ్యాస్ ట్రిటిస్ వలన విరోచనాలు ప్రబలే అవకాశం ఉంది కావున వెంటనే మీకు అందుబాటులో ఉన్న ఆశ వర్కర్ కి, ఏ.ఎన్.ఎం.కి సమాచారం ఇవ్వాలని తెలిపారు.మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, పచ్చకామెర్లు, టైఫాయిడ్, వాంతులు, విరోచనాలు, ప్రబలే అవకాశం ఉంది కావున నిల్వ ఆహార పదార్థాలు తినరాదని, రోడ్డు సైడ్ బండ్లు పై ఆహార పదార్థాలు తినరాదని తెలిపారు.

ఇంటి ముందు నీరు నిల్వ లేకుండా చూడాలని, టైర్లు, రుబ్బి రోళ్ళు, కొబ్బరి బొండాలు లో నీరు లేకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలిపారు.ప్రభుత్వ ఆస్పత్రులు లో పాము కాటుకు కి, కుక్క కాటుకి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, జ్వరాలుకి ఉచితంగా రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కూడా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో సర్పంచ్ లు, సెక్రటరీ లు సహకారం లో అన్ని నీటి వనరులు లో క్లోరినేషన్ చేయిస్తున్నట్లు తెలిపారు.

# బొబ్బిలిలో భారీ ఎత్తున ఆటో ర్యాలీ

## – బొబ్బిలిలో "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన






**బొబ్బిలి, అక్టోబర్ 04: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణం లో భారీ ఎత్తున ఆటో ర్యాలీ శనివారం జరిగింది. ఈ మేరకు ఆటో డ్రైవర్ సేవలో" పథకం కింద ఆటో, టాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ15,000 చప్పున ఆర్థిక సహాయం ప్రకటించింది. కూటమి ప్రభుత్వం.. రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది డ్రైవర్లకు రూ436 కోట్లు జమకానుంది. ఈ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ మేరకు శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన), మండలం పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమం బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు అధ్యక్షతన జరిగింది. బుడా చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు ఆధ్వర్యంలో బొబ్బిలి ఏఎంసీ నుంచి ఎంపిడివో కార్యాలయం వరకు ఆటలతో భారీ ర్యాలీ నిర్వహించారు..అనంతరం, ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పథకాన్ని ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్నికల మ్యానిఫెస్టోలో ఈ హామీ లేనప్పటికీ ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ ఆలోచన చేశారని అన్నారు. అలాగే, మన నియోజకవర్గ రోడ్ల సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని అన్నారు. గొల్లపల్లి నుంచి తెర్లాం వరకు రూ4.5 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఈ నెల 11వ తేదీన చేయనున్నట్లు తెలిపారు. పారాది వంతెన నిర్మాణం పూర్తయిన వెంటనే బొబ్బిలి రోడ్లను సైతం పూర్తిచేస్తామని మరొక్కమారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి, బొబ్బిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జ్ గిరడ అప్పలస్వామి, విజయనగరం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతి, బొబ్బిలి పట్టణ మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్, ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, బాడంగి మండలం టీడీపీ అధ్యక్షులు తెంటు రవి, తెర్లాం మండలం మాజీ ఎంపీపీ మరియు జెడ్పీటీసీ ప్రతినిధి నర్సుపల్లి వెంకటేష్, రామభద్రపురం మండలం టీడీపీ అధ్యక్షులు భాస్కరరావు , గున్నతోటవలస సర్పంచ్ సింగనపల్లి ఈశ్వరరావు, మాజీ ఎంపీపీ బొంతు త్రినాథ, తహసీల్దార్ ఎం.శ్రీను, ప్రభుత్వ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఫ్యాప్టో




**నెల్లిమర్ల, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 17న నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. నెల్లిమర్ల పట్టణంలో రామతీర్థం జంక్షన్‌లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు నుంచి విముక్తి కలిగించాలని కోరారు.

12వ పీఆర్సి ప్రకటించాలని కోరారు. మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు.పంచాయతీ రాజ్ శాఖలో కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలని కోరారు. సిపిఎస్‌ని రద్దు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఫ్యాప్టో జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రమణ, యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాధ్, మండల అధ్యక్షులు మద్దిల సత్యనారాయణ, ఏపీటీఎఫ్ 1938 మండల అధ్యక్షులు యు.శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి కొండపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం



**బాడంగి, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసాం వారికి అండగా కూటమి ప్రభుత్వం సమగ్రంగా కృషి చేస్తోందని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ, గజరాయునివలస ఎంపిటిసి పాలవలస గౌరు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ, "సేవలో" పథకం అమలు ద్వారా ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం చేసిన సహాయాన్ని ప్రశంసిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి ఆటో డ్రైవర్ల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నికల హామీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని ప్రారంభించిన కూటమి ప్రభుత్వం, హామీ ఇవ్వనప్పటికీ ఇప్పుడు ఆటో డ్రైవర్ల ఉపాధి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.

ఈ క్రమంలో ప్రతి అర్హత గల ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ.15,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు.ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని పాలవలస గౌరు చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రతి వర్గం అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తోందని ఆయన అన్నారు.



## విజయ వంతంగా ఓన్ సోర్స్ రెవెన్యూ శిక్షణ

**తెర్లాం, అక్టోబరు 4 మేజర్ న్యూస్ :** గత రెండు రోజులుగా ఓన్ సోర్స్ రెవెన్యూ శిక్షణ కార్యక్రమాన్ని ఇంచార్జీ ఎం.పి.డి. ఓ దత్తి వెంకట రమణ అధ్యక్షతన నిర్వహించారు. శనివారం స్థానిక మండల వెలుగు సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమాన్నీ ఏర్పాటు చేసి స్థానిక సంస్థల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించేందుకు స్వీయ ఆదాయ వనరులను సమర్థ వంతంగా వినియోగించుకోవడం అవసరమని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అలాగే శిక్షణలో భాగంగా ఆస్తి పన్ను, మార్కెట్ ఫీజులు భవన అనుమతులు, నీటి వినియోగ చార్జీలు వంటి అంశాలపై వివరాలు అందించారు. ఈ శిక్షణ లో టి. ఓ.టి.లుగా ఎం. మహేష్ పి. రామారావు లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టి.డి.పి రాష్ట్ర వాణిజ్య విభాగాల ప్రధాన కార్యదర్శి నర్సుపల్లి వెంకటేశ్వర రావు పాల్గొనగా డిప్యూటీ ఎం.పి.డి.వో ఆర్.నీలిమ పంచాయితీ సెక్రటరీలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శ్రీనుది..పెద్ద మనసు.!

### బొప్పాయి రైతులను పరామర్శించిన జడ్పీ చైర్మన్





**మెరకముడిదాం అక్టోబరు 4 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలం చినబంటుపల్లి గ్రామంలో తుఫాను బీభత్సానికి బొప్పాయి పంట దెబ్బ తిన్న రైతులను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం పరామర్శించారు. శనివారం ఉదయం ఆయన చిన బంటుపల్లి గ్రామంలో బొప్పాయి వేసి తీవ్రంగా నష్టపోయిన మజ్జి.రామునాయుడు, కిలారి.రమణ, జమ్ము.సత్యం తాలూక బొప్పాయి పంటలను పరిశీశీలించి పంట నష్టం వివరాలను బాధిత రైతులనుండి అడిగి తెలుసుకున్నారు. రైతులకు జరిగిన పంట నష్టంపై స్పందిస్తూ, మామిడి, జీడి మామిడి పంటలపై ఇన్సూరెన్స్ ఉన్నప్పుడు, బొప్పాయి కి ఇన్స్యూరెన్స్ చేయుటలో అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారని అన్నారు. చేతికి వచ్చిన పంట పోయిన రైతులను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, పంట అంచనావేసి రైతులకు నష్ట పరిహారం వచ్చేటట్లు చూడాలని అధికారులు సమాచారం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వెంట మాజీ జెడ్పీటీసీ, మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు కోట్ల. వెంకటరావు స్థానిక ఎంపీటీసీ ప్రతినిధి పల్లె. కృష్ణ మూర్తి నాయుడు, మండల అధ్యక్షురాలు తాడ్డి. కృష్ణవేణి ప్రతినిధి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు తాడ్డి .వేణుగోపాలరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బూర్లె .నరేష్ కుమార్, నరసయ్యపేట సర్పంచ్ అప్పల నారాయణ, గర్భాం సర్పంచ్ గాబ్రియల్, తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ ధర్నాను విజయవంతం చేయాలి





**రామభద్రపురం. మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ సమస్యల తక్షణ పరిష్కారాన్ని కోరుతూ ఈ నెల 7వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పోరు బాట రాష్ట్ర స్థాయి ధర్నాను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు జెసి రాజు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద ఫ్యాప్టో నాయకులు బొప్పే రవికుమార్ ,ప్రసన్న కుమార్, గంగాధర్, శంకర రావుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాలనలో భాగస్వామ్యమైన ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు ,ఉద్యోగ ఉపాధ్యాయుల అండ దండలతో ఏర్పడిన ఈ ప్రభుత్వం వారి సమస్యలను విస్మరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరుబాట తప్ప వేరే మార్గం లేదన్నారు. బొప్పే రవి మాట్లాడుతూ పిఆర్సి లేదు ఐఆర్ లేదు, డిఏలు లేవని అన్నారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆర్థిక బకాయిలు తక్షణం చెల్లించాలని సీపీఎస్ రద్దు ఓపిఎస్ అమలు, మెమో 57 ను అమలు చేయాలన్నారు. గంగాధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను పాఠాలు చెప్పనివ్వాలని యాప్‌ల భారం,బోధనేతర పనులు వద్దని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు చలో విజయవాడ కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో నాయకులు కేశవ, నాగభూషణం, శంకర రావు, చిన్నం నాయుడు, సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, అక్టోబర్ 04, మేజర్ న్యూస్ : బొబ్బిలి మండలం జగన్నాథ పురం లో ఏర్పాటుచేసిన దేవీ నవరాత్రి కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే బేబి నాయన పాల్గొన్నారు. దేవి నవరాత్రులు ఆఖరి రోజున బేబి నాయన పాల్గొని ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని కోరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేని ఆలయ పూజారులు శాలువాతో సత్కరించారు. ఈయనతో పాటు రౌతు రామమూర్తి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆనందాల హరివిల్లు.. అభిషేకాల లోగిల్లు

- కూటమి నేతలకు క్షీరాభిషేకాలు



భోగాపురం, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ : ఇచ్చిన మాటను నెరవేర్చ డంలో కూటమి ప్రభుత్వం వంద శాతం నమ్మకాన్ని ప్రజల గుండెల్లో పదిల పరచుకుందని జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ అన్నారు. శనివారం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆటో డ్రైవర్లకు సేవలో పథకం ప్రారంభంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలో భాగంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసే దిశగా వెళుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ సీనియర్ పార్టీ నాయకులు పడాల శ్రీనివాసరావు, బొల్లు త్రినాథ్, మాత నవీన్, లోకేష్, రమణబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి 7న ఛలో విజయవాడ



చీపురుపల్లి అక్టోబర్ 4 మేజర్ న్యూస్ : ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ 7న ఛలో విజయవాడ ధర్నాను విజయవంతం చెయ్యాలని ఉపాధ్యాయ సంఘాలు పిలుపు నిచ్చాయి. ఈ మేరకు చీపురుపల్లి ఎంఆర్సీ దగ్గర నిరసన కార్యక్రమం ఫ్యాప్టో ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు మీసాల అప్పలనాయుడు, ఎ.సత్య శ్రీనివాసు, డి. రాము, సూరి శ్రీనివాసరావు, మామిడి శ్రీను, చింత రామకృష్ణ, జి.ఆర్. కె.ఎస్.రాజు, ఐక్య సత్యనారాయణ, పి.వెంకటేశ్వర్ రాజు, మధుకరరావు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్టీసీ బస్సులో కండక్టర్ మృతి



రామభద్రపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) : మండల కేంద్రంలో శనివారం ఆర్టీసీ బస్సులో కండక్టర్గా విధులు నిర్వహి స్తున్న ఆకుల దాసు (57) గుండెపోటుతో బస్సులోనే మృతిచెం దాడు. సాలూరు డిపోనకు చెందిన బస్సు సాలూరు నుంచి విశాఖపట్టణం వెళుతుండగా మార్గమధ్యం లోని రామభద్రపురం కాంప్లెక్స్ నుంచి కొద్దిదూరం ప్రయాణించగానే తన సీటులో నుంచి టిక్కెట్లు కొట్టడానికి లేస్తుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. వెంటనే డ్రైవర్, ప్రయాణీకులు పక్కనే ఉన్న ఎస్ఆర్ఎ ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఇతను మెంటాడ మండలం పోరాం గ్రామానికి చెందిన వాడు. సాలూరు రామా కాలనీలో గత కొన్నేళ్లుగా నివాసం ఉంటూ ఆర్టీసీలో ఉద్యోగం చేస్తున్నారు. ఇతనికి భార్య రత్నమ్మతోపాటు ఇద్దరు కుమారులు గౌరీప్రసాద్, శివాజీ, కుమార్తె తులసి ఉన్నారు. ముగ్గురికి పెళ్లిళ్లు అయినాయి. సమాచారం అందిన వెంటనే సాలూరు ఆర్టీసీకి చెందిన అధికారులు, కుటుంబ సభ్యులు రామభద్రపురం ఎస్ఆర్ఏ ఆసుపత్రికి చేరుకొని విచారం వ్యక్తం చేశారు.

## ఎల్.కోటలో వైభవంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు.. భారీ అన్న సమారాధన ఏర్పాటు





లక్కవరపుకోట అక్టోబర్ 4) మండలంలోని ఎల్ కోట మేజర్ పంచాయతీలోని శ్రీ సీతా రామ ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి వెంకటేశ్వర దివ్య ఉత్సవాలు శనివారంతో వైభవంగా ముగిశాయి సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు హోమాలు ప్రవచనాలు వేద పండితులు అక్క జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు శనివారం చివరి రోజు సందర్భంగా పూర్ణాహుతి చక్ర స్నానం విశేష హోమం నిర్వహించడం జరిగింది అలాగే మధ్యాహ్నం కోళ్ల రాం ప్రసాద్ లలిత కుమారి దంపతుల ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన అన్న సమారాధన లో 3 వేలు మందిభక్తులు పాల్గొన్నారు సాయంత్రం గ్రామ ప్రదక్షణ లో అధిక సంఖ్య లోప్రజలు పాల్గొని అమ్మ వారిని భక్తి శ్రద్దలతో భజనలు మేల తాళాలతో ఊరేగించి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు ఇతర టీడీపీ నాయకులు శ్రీ గురు బృందం సభ్యులు గ్రామస్థులు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ఈ ఉత్సవాలు దిగ్విజయం గా కొనసాగడానికి సహకరించిన ఎమ్మెల్యే దంపతులకు శ్రీ గురు బృందం సభ్యులకు శ్రీ హరి శర్మ కృతజ్ఞతలు తెలిపారు అమ్మ వారి ఆశీస్సులు అందరి పై ఉంటాయి అని అన్నారు.

# అమ్మవారి యాత్ర కూడా రాజకీయమేనా?



చీపురుపల్లి అక్టోబర్ 4 మేజర్ న్యూస్ : అందరిని కలుపుకొని నిర్వహించాల్సిన శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండగను అసరాగా చేసుకొని అధినేత వద్ద మార్కులు కోసం రాజకీయం చెయ్యడం డీసిసిబి ఛైర్మన్ కిమిడి నాగార్జునకు తగదని వైసిపి నాయకులు హెచ్చరించారు. జిల్లా రాజకీయాలు తెలియకపోతే తల్లిదండ్రుల వద్ద నేర్చుకోవాలంటూ వారు హితవు పలికారు. డిసిసిబి బొత్స సొంత జాగీర అంటూ ఛైర్మన్ గా కిమిడి నాగార్జున చేసిన వ్యాఖ్యలు పట్ల స్థానిక వైసీపీ నాయకులు ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు, బెల్లాన వంశీ శనివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విదేశాల్లో చదువుకొని, ఉన్నత కుటుంబంలో పుట్టిన నాగార్జున లాంటి వ్యక్తి దిగజారుడు రాజకీయాల కోసం మాట్లాడం సబబుగా లేదన్నారు. రాజకీయాలు తెలియకపోతే తన తల్లిదండ్రుల వద్ద నేర్చుకోవాలన్నారు.

ఏ పార్టీ అధికారంలో ఉన్న విజయనగరం అమ్మవారి దర్శనానికి డిసిసిబి కార్యాలయంపై బొత్స కుటుంబం కూర్చొని అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అదేవిధంగా అశోక్ గజపతిరాజుతోపాటు కుటుంబ సభ్యులు మొత్తం కోటపై కూర్చొని అమ్మవారిని దర్శించుకుని కోర్కెలు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. కనీస పరిజ్ఞానం లేని నాగార్జున చౌకబారు ఆరోపణలు చేయడం సరికాదు అన్నారు. ఎమ్మెల్సీ హోదాలో మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పంపించిన లేఖను ఆధారంగా చేసుకుని దైవ కార్యక్రమానికి కూడా రాజకీయాన్ని జోడిస్తూ కిమిడి నాగార్జున రాజకీయాలు చేయడం సరికాదన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పటికీ డిసిసిబి కార్యాలయం నుండే బొత్స కుటుంబం అమ్మవారిని దర్శించుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

నాగార్జున పెదనాన్న కిమిడి కళా వెంకటరావు కనీసం నాగార్జున ను పక్కన కూర్చో బెట్టుకొనే పరిస్థితి లేదంటూ ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ కోసం ఆశించిన నాగార్జున కు ఎందుకు టిక్కెట్ రాలేదో ఆలోచన చేసుకోవాలని వైసిపి నాయకులు గుర్తు చేశారు. డిసిసిబి పై కూర్చొని అమ్మవారిని దర్శించుకొనుటకు అధికారికంగా లేఖను పంపిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు డి సి సి బి సిఈవో సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. ఆ లేఖను పట్టుకొని నాగార్జున రాద్ధాంతం చేస్తూ పార్టీ పరమైన లబ్ది పొందడానికి ముఖ్యమంత్రి వద్ద మార్కులు కొట్టేయడానికి చేస్తున్న చౌకబారు రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. దర్శనం కోసం సిఫార్సు చేసిన దరఖాస్తును అడ్డంగా పెట్టుకుని చీపురుపల్లి మండలంలో వెలుగు, ఉపాధి హామీ, తదితర శాఖలలో ఉద్యోగులను అక్రమంగా తొలగించారంటూ నాగార్జున చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు. నిజంగా నాగార్జునకు దమ్ముంటే చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బహిరంగ చర్చ కు సిద్ధం కావాలని వారు సవాల్ విసిరారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఎంతమందిని తొలగించిందో, ఎంతమంది అక్రమాలకు పాల్పడ్డారో తేలుస్తామని హెచ్చరించారు. సమావేశంలో వైసీపీ నాయకులు పతివాడ రాజారావు, గిరిడి రామదాసు, గవిడి సురేష్ పాల్గొన్నారు.

నాటుసారా నిర్మూళనకు

## నవోదయం 2.0 ఎన్నో ఫలితాలను ఇచ్చింది



రామభద్రపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) : జిల్లాలో నాటుసారా నిర్మూళనకు నవోదయం 2.0 ఎన్నో ఫలితాలను ఇచ్చిందనిఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఏఎస్.రాం తెలిపారు. మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్లో శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, విజయ నగరం జిల్లాల్లో నాటుసారాపై దాడులు నిర్వహించడం కాకుండా తయారీదారులకు, విక్రయదారులకు అవగాహన కల్పించామని తెలిపారు. పాలకొండ, సాలూరు, కురుపాం, పార్వతీపురం ప్రాంతాల్లో గతంలో నాటుసారా అమ్మకాలు ఎక్కువగా ఉండేవని తెలిపారు. అలాగే గత నెలలో జిల్లాలో 109 కోట్ల రూపాయల మద్యం అమ్మకాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోగా రూ.106కోట్లు అమ్మకాలు సాధించామన్నారు. అలాగే జిల్లాలో నాటుసారా నిరోధించడంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అలాగే స్థానిక పోలీసు స్టేషన్లో 12 మద్యం కేసుల్లో పట్టుబడిన 260 క్వార్టర్ బాటిళ్లను ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఏఎస్.దొర, ఎస్ఐ వెలమల ప్రసాద్ సమక్షంలో ధ్వంశం చేశారు. వీటి విలువ రూ.33వేలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అప్పారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చలో విజయవాడను జయప్రదం చేయండి : ఫ్యాప్టో నాయకులు శ్రీనివాస్



లక్కవరపుకోట, అక్టోబర్04 (మేజర్ న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కై ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7 నిర్వహి స్తున్న చలో విజయవాడ ను జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఫ్యాప్టో నాయకులు అయిన గుమ్మడి శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొం టున్న సమస్యలు పరిష్కారంలోకూటమి ప్రభుత్వం విఫలమైన కారణంగా ఫ్యాప్టో క ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు ఉపాధ్యాయులకు రావలసిన డిఏ బకాయిలు సిపి ఎస్ టూ జీపీ ఎఫ్ పెన్షన్ విధానంలో మార్పు వంటి అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని ఫ్రెండ్లీ ప్రభుత్వం అండగా ఉంటే అధికారంలోకి వచ్చినాక ఉపాధ్యాయుల సమస్యలపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు ప్రతి నెల జీతం పెన్షన్ చెల్లింపు తప్ప ఇంక ఎటువంటి లబ్ది ఉద్యోగస్తులు గాని పెన్షనర్లకి గాని జరగలేదని 12వ పిఆర్సి సంఘం ఏర్పాటు చర్యలు కనిపించలేదని ఈ తరుణంలో సంఘాల జెండాలు ఎజెండాలు పక్కనపెట్టి సమస్యలు పరిష్కారం పై అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చి పోరాటం చేస్తే తప్ప ఫలితం ఉండదని ఏడో తారీఖున జరిగే చలో విజయవాడ కార్యక్రమం లో అందరూ ఉపాధ్యాయులు విధిగా పాల్గొని మన న్యాయమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన పిలుపునిచ్చారు.

## మండలంలో వీధి కుక్కల ఏరివేతకు చర్యలు



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గుమ్మ లక్ష్మీపురం, ఎల్విన్ పేట పంచాయతీల్లో గుంపు గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కల నివారణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా రాజమండ్రి నుంచి వచ్చిన బృందం గుంపు గుంపులుగా తిరుగుతున్న కుక్కలను పట్టుకొని వేరే చోటకి తరలించే ఏర్పాట్లు చేస్తున్నా మని ఇన్చార్జి ఎంపీడీవో ఎల్. శ్రీనివాసరావు తెలిపారు. తరచూ కుక్కల బెడద తో ఇబ్బందులు పడుతున్నామని, ఎక్కడికి వెళ్లాలన్న భయం భయంగా ఉండేదని ఇటువంటి తరుణంలో అధికారులు కుక్కల నివారణ చర్యలు చేపట్టడం వలన ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొత్తాడ గౌరీ శంకర్రావు,ఆర్.చైతన్య స్రవంతి ఉన్నారు.

## ఉత్తరాంధ్ర కాపులు పుస్తకావిష్కరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** చిల్లగట్టు శ్రీకాంత్ కుమార్ రచించిన చరిత్ర వాహినిలో ఉత్తరాంధ్ర కాపులు పుస్తకావిష్కరణ పాలకొండలో శ్రీ అయ్యప్ప శంకర్ ఫంక్షన్ హాల్ నందు కనపాక చౌదరినాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడిన రౌతు గోపి పుస్తకంలో ఉన్న విశేషాలను వివరించారు. తూర్పు కాపు సామాజిక వర్గ సంక్షేమము కొరకు, మరుగున పడిన సామాజిక వర్గ చరిత్రను అధ్యయనం చేస్తూ నేటి పరిస్థితులను తెలియజేస్తూ ఎంతో స్ఫూర్తిదాయకంగా ముందుకు సాగుతున్న అధ్యాపకులు రౌతు గోపి కి పాలకొండ లో పెద్దల సమక్షంలో జరిగిన చిరు సన్మానం. సభకు బుడితి అప్పలనాయుడు పరిచయం చేయగా కౌన్సిలర్స్, పెద్దలు తుమ్మగుంట శంకర్రావు,కడగల వెంకట రమణ,కోరికన గంగునాయుడు, రుంకు రామకృష్ణ, జల్లు నారాయణరావు, పల్లి లక్ష్మీ నాయుడు, కళాశాల అధ్యాపకులు జద్దు బాలరాజు, బెజ్జిపురం చిన్నమ నాయుడు, చింతపల్లి శ్రీనివాసరావు (విజయనగరం) సామాజికవర్గ శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ మెంబర్‌గా సవరపు జయమణి



**సీతానగరం అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** పార్వతీపురం మాజీ ఎమ్మెల్యే. మాజీ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషనర్ మెంబర్ సవరపు జయమణి వైసీపీ పార్టీ రాష్ట్ర వ్యవహారాల కౌన్సిల్ మెంబర్ గా నియమిస్తూ గురువారం వైయ స్సార్ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు అందజేశారు ఈ సందర్భంగా జయమణి మాట్లా డుతూ తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయనని పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ పదవి బాధ్యతలు అప్పగించిన వైసీపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఉత్తరాంధ్ర వైసీపీ కోఆర్డినేటర్ కన్నబాబుతో పాటు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# బీసీలకిచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు పర్చండి

### – పార్వతీపురం జిల్లా అధ్యక్షులు ఆవాల రామకృష్ణ



**పార్వతీపురం, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** 2024 ఎన్నికల ముందు చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం వెనుకబడినతరగతులైన బీసీలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు పరచాలనిజిల్లా అధ్యక్షులు ఆవాల రామ కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం బీసీల 5 ప్రధాన డిమాండ్లపై,ఆ మేరకు కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ, అనాదిగా ఆదిపత్య పెత్తందారి సమాజంలో అణచివేత పీడన – దోపిడీలకు గురవుతూ,అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న బీసీలకు ఎస్సీ, ఎస్టీల వలెనే"ప్రత్యేక రక్షణ చట్టం" తెస్తామని ఎన్నికల వాగ్దానం చేశారన్నారు. ఏడాదిన్నర గడుస్తున్నా, ఈ ప్రభుత్వం ఇంతవరకు ఆ ఊసే ఎత్తడంలేదన్నారు. అలాగే చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థలు–నామినేటెడ్ పదవులు–నామినేషన్ వర్క్స్ లలో 34 శాతం రిజర్వేషన్లు అమలు జరుపుతామని మరో వాగ్దానం చేసి ఉన్నారన్నారు.వాస్తవంగా బీసీ సమాజం ఎస్సీ–ఎస్టీలకు వలెనే బీసీలకు కూడా తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు అమలు జరపాలని కోరుకుంటున్నదన్నారు.

ఏప్రిల్‌తో స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగుస్తున్నవేళ, మూడు నెలల ముందే ఎన్నికలు నిర్వహిస్తామని ఎలక్షన్ కమిషన్ అంటున్నదన్నారు. కానీఇంతవరకు రాష్ట్రంలో కుల గణనను సమగ్రంగా నిర్వహించకుండా, స్థానిక ప్రాదేశిక నియోజక వర్గాలవిభజన పూర్తి చేయకుండా, బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు ఎలా నిర్వహిస్తారని వారుప్రభుత్వాన్ని నిలదీశారు. ఏప్రిల్ తరువాత ఆరు నెలల లోపు కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలుజరిపే వీలున్నందున, ఈ లోపే రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరిపి, ప్రాదేశిక నియోజక వర్గాల విభజనపూర్తి చేసి, బీసీలకు వారి జనాభా దామాషా మేరకు స్థానిక సంస్థల రిజర్వేషన్లు అమలుజరపాలన్నారు. రాజ్యాంగ–న్యాయపర చిక్కులన్నింటినీ అధిగమించి, కూటమి ప్రభుత్వం తప్పకబీసీలకు జనాభా 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చేసిన తరువాతే, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని వారు మెమొరండం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలజనాభా దామాషా మేరకు బీసీ సబ్ ప్లాన్ రూపొందించి, ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించి, ప్రత్యేక నోడల్ ఏజెన్సీల ద్వారా సక్రమంగా నిధులు ఖర్చుయ్యేలా చూసి, బీసీల సాధికారితకు కృషి చేయాలని కోరారు.

రాష్ట్ర రాజధాని అమరావతి లో మహాత్మా జ్యోతిబాపూలే– సావిత్రిబాయి పూలేల స్మృతి వనాన్ని సకల సదుపాయాలతో,ప్రపంచంలోనే అద్భుత కళాఖండంగా, దేశం గర్వించే రీతిలో నిర్మాణంజరపాలని వారు విజ్ఞప్తి చేశారు. మరియు పార్టీకి అతీతంగా ప్రతి బీసీ నేత తమ హక్కుల సాధన కోసం కృషి చేయాలని కోరారు సదరు 5 బీసీ సమాజ విజ్ఞాపనలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసిఆమోదించబడేలా, మా జిల్లా అత్యున్నతాధికారిగా కృషిచేయగలందులకు తమరి ఘనతను గురించిమిక్కిలి ప్రార్థించుచున్నాము. తన వెంట జిల్లా సెక్రెటరీ మహేష్, యువజన అధ్యక్షుడు జగన్మోహన్ సరస్వతిల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

### – తోటపల్లి ఈవో వి.వి.సూర్యనారాయణ – ప్రధాన అర్చకులు అప్పలాచార్యులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు





**గరుగుబిల్లి, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తు న్న బ్రహ్మోత్సవాలు (పవిత్రోత్సవాలు) సందర్భంగా శనివారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, బాలబోగం, మంగలాశాస నములు, మండల మండపారాధ నలు, విశేష హోమములు తదితర పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ వి వి అప్పలాచార్యులు, వి.వి.శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తుందని దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి వి.వి.సూర్యనారాయణ తెలిపారు.అదే విధంగా శనివారం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేయడం జరిగిందన్నారు. దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహించామని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెడారపు పోలిరాజు తది తరులు పాల్గొన్నారు.

# అధికారుల ఉదాసీనత..ఆపై వసతి గృహా నిర్వాహకుల నిర్లక్ష్యమే

### – కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ చిన్నారావు



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** గిరిజన సంక్షేమ గురుకుల, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థుల మరణాలపై అధికారుల ఉదాసీనతతో పాటు, వస్తే గృహ సంరక్షణ అధికారుల నిర్లక్ష్యమే కారణమని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ ఆఫీసర్, డిప్యూటీ డైరెక్టర్ వంటి ఉన్నత స్థాయి అధికారులు తరచూ పర్యవేక్షణ లేకపోవడం, ఏ టి డబ్ల్యూ ఓ వంటి క్రింది స్థాయి అధికారుల సమగ్ర పర్యవేక్షణ లోపం, వెరసి పూర్తిస్థాయి ఉద్యోగులుగా కాకుండా డిప్యూటీ వసతి గృహ నిర్వాహకుల పేరిట నియామకాలు చేపట్టి బాధ్యతలు అప్పగించడమే ఇందుకు మొదటి తప్పిదం అన్నారు.కాగా, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో వసతుల కల్పన, రోజువారి మెనూ విధిగా అందించడంలో నిర్లక్ష్యం, వ్యక్తిగత ఆరోగ్య పరీక్షలు చేపట్టడంలో ఆరోగ్య కార్యకర్తలు లేమి, పారిశుద్ధ్యం సక్రమ నిర్వహణ లేక మరుగుదొడ్లు, స్నానపు గదులు, మురికి కూపాలై, వివిధ రకాల వ్యాధులు వ్యాప్తికి దోహదపడే దోమల ఉత్పత్తి కేంద్రాలుగా పడి ఉండడం మరో బలమైన కారణం లేదన్నారు. లక్షల కొద్ది రూపాయలు వెచ్చించి, మినరల్ వాటర్ అందించేందుకు ఏర్పాటు చేయబడిన ఆర్ఓ ప్లాంట్ల నిర్వహణ మూనాళ్ల ముచ్చటే అన్నారు. దీంతో కలుషిత నీరే గతి అవుతోందన్నారు. తద్వారా భయంకరమైన వ్యాధులకు, అనారోగ్యాలకు గురై, మరణాలు సంభవిస్తూనే ఉన్నాయనీ అన్నారు.

శివన్నపేట (కురుపాం) బాలికల గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినులు టి.కల్పన, పి. అంజలిల ప్రస్తుత మరణాలు ఈకోవకు చెందినవే అన్నారు. ఈ పై దుస్థితి అన్ని గిరిజన సంక్షేమ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో బాలురనే కాక, బాలికల వసతి గృహాల్లో సైతం నెలకొని ఉందన్నారు.ఈ కారణంగా విద్యార్థుల ప్రాణాలకు భరోసా కరువై, పిల్లల భవిష్యత్తుపై పుట్టెడు ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు కడుపుకోత తప్పడం లేదని మండిపడ్డారు. విద్యార్థుల మరణాలు ఎదురైనప్పుడే హడావిడి చేయడం, ఆపై మిన్న కుండి పోవడం ఐటిడిఏ అధికారులకు పరిపాటే అన్నారు.ఇప్పటికైనా సవతి తల్లి ప్రేమను విడిచిపెట్టి, ప్రస్తుత కూటమి ప్రభుత్వం, ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖలు శాశ్వత నివారణ చర్యలకు ఉపక్రమించాలని చిన్నారావు డిమాండ్ చేశారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి





**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** ఆటో, క్యాబ్ డ్రైవర్లకు బాసటగా కూటమి ప్రభుత్వం ఉన్నదని కురుపాం ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాం మండల కేంద్రంలో నిర్వహించిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముందుగా మండల కేంద్రంలోని ధూళికేశ్వస్వామి ఆలయం నుండి స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వరకు ఆటో డ్రైవర్ల తో కలిసి ఎమ్మెల్యే భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో సొంత ఆటో, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆటో డ్రైవర్ల సేవలో పథకం రుపొందించిందన్నారు. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి 15 వేలు చొప్పున ఇవ్వనుందనీ, వాస్తవానికి ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిపెస్టోలో లేకపోయినప్పటికి, స్త్రీ శక్తీ ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఏ ఒక్క లబ్దిదారుడు నష్టపోకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు, లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని అన్నారు. సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఆటో డ్రైవర్ల సేవలో పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారన్నారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం 436 కోట్లను కేటాయించిందనీ,ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. మన కురుపాం నియోజకవర్గంలో 1347 మంది లబ్ధిదారులను గుర్తించామని వారి ఖాతాలో 15000 చొప్పున ప్రభుత్వం జమ చేయనున్నారన్నారు. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి 10 వేలు మాత్రమే ఇచ్చిందనీ, కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా 15 వేలు ఇస్తోందని తెలిపారు. ఆటో డ్రైవర్లకు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మచంద్రారెడ్డి, ఐసిడిఎస్ పిడి టి.కనకదుర్గ, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శేఖర్ పాత్రుడు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, వట్టిగడ్డ ప్రాజెక్ట్ చైర్మన్ యం.సత్యం నాయుడు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతమ్మ, జియ్యమ్మవలస ఎంపిపి బొంగు సురేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, ఆర్టిఓ ఎస్ఐ కాశీ రామ్ నాయక్, గుమ్మలక్ష్మీపురం, కురుపాం జియ్యమ్మవలస గరుగుబిల్లి కొమరాడ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, కె.వి.కొండయ్య, జోగి భుంజగరావు, మరడాన నారాయణ స్వామి, జనసేన నాయకులు వంశీ, శివ, శ్రీరామ్, ఐదు మండలాల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట అక్టోబర్ 4 మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శనివారం సీతంపేట ఐటిడిఏలోని ఎస్.ఆర్ శంకరన్ మీటింగ్ హాల్లో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభ కార్ర్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఫ్రీ బస్సు సదుపాయం కల్పించడంతో ఆటో డ్రైవర్లు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని గ్రహించిన ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించి ఏడాదికి రూ.15,000 లు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం ఇస్తోన్న ఈ డబ్బును కుటుంబ సంక్షేమానికి మాత్రమే వినియోగించాలని, ముఖ్యంగా పిల్లల చదువులకై వెచ్చించి వారు ఉన్నతంగా చదివేలా కృషి చేయాలని అన్నారు. అదే విధంగా తాను కూడా ఒక ఆటో డ్రైవర్ కుమారుడినేనని ఆటో డ్రైవర్ల యొక్క కుటుంబ పరిస్థితులు, వాళ్ళ కష్టాలు ఎలా ఉంటాయో తనకు తెలుసునని అన్నారు. మా నాన్న ఎంతో కష్టపడి నన్ను చదివించి ఈ స్థాయికి తీసుకొచ్చారని అన్నారు. కాబట్టి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని పిల్లల భవిష్యత్ కొరకు వెచ్చించాలని సూచించారు. అదేవిధంగా ప్రతీరోజు మీ విధి నిర్వహణలో రవాణాశాఖ వారి నిబంధనలను సక్రమంగా పాటించాలని, ఆటో ఫిట్నెస్ ఎల్లప్పుడు సరి చేసుకోవాలని అన్నారు. ప్రయాణికుల భద్రత పట్ల బాధ్యత కలిగి వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా పాలకొండ నియోజకవర్గంలోని 1251 మంది లబ్ధిదారులకు గాను రూ.1,87,65,000 రూపాయల నమూనా చెక్కును ఐటిడిఏ పీవో ఆటోడ్రైవర్లకు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు విజయవాడలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభం సందర్భంగా లబ్ధిదారులనుద్దేశించి ఆయన చేసిన ప్రసంగాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రదర్శించడం జరిగినది. అంతకుముందు పాలకొండ నుంచి సీతంపేట వరకు ఆటోలతో ర్యాలీగా రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో సుమారు 400 నుంచి 500 మంది వరకు లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పడాల భూదేవి, సవర తోటమొఖలింగం, నిమ్మల నిబ్రం, సవర మాలయ్య, ఏ ఎం సి డైరెక్టర్ఐ మోహన్ రావు ఏవో వి.సునీల్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు, పశుసంవర్ధక శాఖ జేడి మన్మధరావు ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీకి అవసరమైన పనులు గుర్తింపు

– క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ వెల్లడి – పంచాయతీ సర్పంచ్ చంద్రి నాయుడు ఆధ్వర్యంలో గ్రామసభ



**గరుగుబిల్లి, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధు లతో 2026–2027 ఆర్థిక సంవత్స రంకు సంబంధించి గ్రామ పంచా యతీకి అవసరమైన పనులను గుర్తించడం జరుగుతుందని మండల పరిధిలోని గొట్టివలస గ్రామ పంచాయతీ ఉపాధిహామీ పథకం క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారా యణ అన్నారు.మండల పరిధిలోని గొట్టివలస గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బోను చంద్రి నాయుడు అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో క్షేత్ర సహాయ కులు నల్ల సూర్యనారాయణ మాట్లాడుతూ 2026 –2027 సంవ త్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం పనులను గుర్తించడం జరుగు తుందని పేర్కొన్నారు.ఈపనులను గుర్తించేందుకు గ్రామ సభను నిర్వ హించడం జరిగిందన్నారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ బోను చంద్రి నాయుడు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో గ్రామానికి మరియు రైతులకు అవసరమైన పనులను గుర్తించాలని కోరారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేతనదారులకు పూర్తిస్థాయిలో పనులు కల్పించేం దుకు పనులను గుర్తించాలని కోరా రు.అదే విధంగా గ్రామ పంచాయ తీకి అవసరమైన మరియు రైతులకు అవసరమైన పనులను గుర్తించాల ని తెలిపారు.ఈసమావేశంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి శిరీష, సచి వాలయ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## విద్యార్థినుల ఆకస్మిక మరణాలపై ఆదివాసి జేఏసీ నాయకులు ఆరా

– విద్యార్థినుల మరణాలకు ఉపాధ్యాయులు కారణాలు కాదు



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** కురుపాం గిరిజన గురుకుల బాలికల(యు.ఆర్.జెసి) పాఠశాలలో ఇటీవల సంభవించిన ఇరు వురు విద్యార్థుల మరణాలకు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది కారణాలు కాదని ఆదివాసి గిరిజన జేఏసీ గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు అన్నారు. శనివారం ఆయన కురుపాం గిరిజన గురుకుల యు ఆర్జెసిను సందర్శించి ఇన్చార్జి ప్రిన్సిపాల్తో విద్యార్థులు మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల మరణాలకు గల కారణాలు అనేవి ఉపాధ్యాయులు కాదని, అదేవిధంగా పాఠశాలలో మౌలిక సదుపాయాలు అయిన సానిటైజేషన్ మరియు మరుగుదొడ్లు పరిశీలన చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈవిషయం పై స్థానిక ఎమ్మెల్యే, గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి మరియు గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి దృష్టికి తీసుకువెలతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎజెఎసి జిల్లా కార్యవర్గ సభ్యులు తాడంగి రామారావు మాష్టారు,రొబ్బ లోవరాజు, ఆరిక చంద్రశేఖర్ మరియు నాయకులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ 2.0 మీద అవగాహన కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** జియమ్మవలస మండలం, ఇటిక గ్రామంలో శనివారం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ మీద అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో స్థానిక వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. ఎన్. మునికుమార్ బాబు పాల్గొనీ మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్లు తగ్గించడం వల్ల ప్రజలకు ఆర్థిక లాభం కలుగుతోందని తెలిపారు. రోజువారీ ఉపయోగించే చాలా వస్తువులపై జీఎస్టీ 0% లేదా 5% ఇప్పుడు ప్రధానంగా రెండు పన్ను స్లాబ్ మాత్రమే ఉంటుందన్నారు.పశుసంవర్ధక రంగంలో కొన్ని వస్తువులపై జీఎస్టీ 12% నుండి 5% కు తగ్గించబడిందనీ మరియు కొన్ని వస్తువులపై 5% నుండి పూర్తిగా రద్దు చేయబడిందని అన్నారు.

12% నుండి 5% తగ్గిన ఉత్పత్తులు :

1. మాంస ఉత్పత్తులు, 2. గడ్డి కత్తిరించి యంత్రాలు
3. జంతుక్రొవ్వులు,నూనెలు, 4. బయోగ్యాస్ ప్లాంట్

5% నుండి పూర్తిగా రద్దు చేసిన ఉత్పత్తులు:

1. పాలు&పాల ఉత్పత్తులు
2. పశు ఔషదాలు
3. పశు వైద్య పరికరాలు ఉన్నాయని మణికుమార్ బాబు తెలిపారు.

ఈ మేరకు ప్రజలు వస్తువులు కొనేటప్పుడు అవగాహన ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

## గిజబ ఎంపీటీసీని పరామర్శించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గరుగుబిల్లి, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తోటపల్లి మండల ప్రాదేశిక సభ్యులు మరడాన సింహాచలం నాయుడు ఇటీవల అనా రోగ్యంకు గురైన విషయంను తెలుసుకున్న కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పరామర్శించారు.ఈమేరకు గిజబ గ్రామంలోని ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు స్వగృహంకు వెళ్లి పరామర్శించారు. ఈసందర్భంగా ఎంపిటిసి సభ్యులు సింహాచలం నాయుడుకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్త లకు ఎప్పుడు అండగా ఉంటుందని శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తెలియజేశారు.

## 46 ఎస్సీ, ఎస్టీ కేసులకు రూ.48లక్షలు నష్టపరిహారం చెల్లింపు





**పార్వతీపురం, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారం కింద 46 కేసులకు గాను రూ.48 లక్షలు నష్టపరిహారంగా చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ,ఎస్టీ అత్యాచార కేసులను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 46 కేసులకు రూ.48 లక్షలు నష్టపరిహారంగా చెల్లించగా, 15 కేసులకు రూ .14.50 లక్షలు చెల్లించాల్సి ఉందని, ఒక కేసు విచారణ కొనసాగుతుందని వివరించారు. సుమోటో క్యాస్ట్ సర్టిఫికేట్స్ వాట్సాప్, మీసేవ కేంద్రాల్లో తీసుకొనే అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.రాష్ట్రంలో పార్వతీపురం జిల్లా ముందజలో ఉందని కలెక్టర్ తెలిపారు. పోలీస్ సూపరింటెండెంట్ ఎస్.వి మాధవ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో భూ సంబంధిత వ్యవహారాల్లో ఏర్పడిన వివాదాల కారణంగా ఎస్సీ, ఎస్టీ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. వివిధ కులాల మధ్య వివాదాల్లో ఉన్నప్పటికీ ఆయా కేసుల్లో ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వ్యక్తులను భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలుస్తోందని ఆయన చెప్పారు. ఇందుకు ప్రధాన కారణంగా ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం వలన సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, ఏఎస్పీ అంకిత సురాన , పాలకొండ డిఎస్పీ ఎం రాంబాబు, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం. శ్యామల, జలవనురుల కార్యనిర్వాహక ఇంజనీర్ ఆర్.అప్పలనాయుడు, కమీటీ సభ్యులు నీట్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వేణు గోపాల్, కౌలు చిరంజీవులు, సామల సింహాచలం, కయనా బలరాం, బచ్చల దయానంద, జలుమూరు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మన పండుగలు ఆధ్యాత్మికతో పాటు ఆరోగ్యం, ఐశ్వర్యం

**– జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ఎల్ఎన్ శర్మ వెల్లడి – 6న గౌరీ పౌర్ణమి ఉత్సవాలు**



**గరుగుబిల్లి, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** మన పండుగలు ఆధ్యాత్మిక తో పాటు ఆరోగ్యం, ఐశ్వర్యం మాన సిక ప్రశాంతతతో ముడిపడి ఉంటా యని...అదే విధంగా వాతావరణ విశేషాలు ఎన్నో దాగి ఉన్నాయని వేమకోటి వాస్తు జ్యోతిషాలయం జ్యోతిష్య ప్రవీణ, వాస్తు ఆచార్య, సంఖ్యాశాస్త్ర విశారద వేమకోటి సుబ్బలక్ష్మినర సింహాశర్మ వెల్లడిం చారు.ఈనెల 6వ తేదీ నుండి మూడు రోజులు పాటు జరగనున్న గౌరీపౌర్ణమి ఉత్సవాల సందర్భంగా ఈ పండుగకు సంబంధించిన విశి ష్టత మరియు ప్రాముఖ్యతను సూర్యదినపత్రిక పాఠకులు, భక్తుల కు తెలియజేశారు. గౌరీ పౌర్ణమి రాత్రి అంతా ఉన్న రోజున పండుగను చేసుకోవడం సాంప్రదాయంగా వస్తు న్నదని జ్యోతిష్య ప్రవీణ వివిఎస్ ఎల్ ఎన్ శర్మ తెలిపారు. ఇదే విషయము ను పంచాంగ కర్తలు బుట్టే వీరభద్ర దైవజ్ఞ, తిరుమల తిరుపతి దేవ స్థానం పంచాంగ కర్తలు రేలంగి, తంగిరాల,కాకినాడ నేమాని పంచాం గ కర్తలు ధ్రువీకరించడం జరిగిందని పేర్కొన్నారు.

## ఈనెల 25 వరకు ఈక్రాప్ బుకింగ్ గడువు పొడిగింపు



**గరుగుబిల్లి, అక్టోబర్ 4, మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఈనెల 25వ తేదీ వరకు ప్రభుత్వం ఈపంట నమోదు గడువు ను పెంచడం జరిగిందని రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమము మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు అన్నారు. మండ ల పరిధిలోని నాగూరు గ్రామంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆయా గ్రామాల్లో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేసేందుకు మండల వ్యవసాయ శాఖ అధికారు లు తగు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలను విక్రయించాలంటే విధిగా ఈ క్రాప్ ను నమోదు చేయించు కోవ లసి ఉందని రాష్ట్ర కొప్పల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదనరావు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల లీజు నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి

**– ప్రభుత్వ ఆద్వర్యంలోనే కళాశాలలను నడపాలి – ప్రతిపాదనలో ఉన్న పార్వతీపురం మెడికల్ కాలేజ్‌ను తక్షణమే పూర్తి చేయాలి**

**– జీవో నెంబరు 107 ,108 లను రద్దు చేయాలి – నూరు శాతం ఎంబిబిఎస్ సీట్లు ప్రభుత్వ కోటాలోనే భర్తీ చేయాలి**

**– బీరమాసి షెడ్యూల్ గిరిజన గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి – నంద వారపు సంతలో ఆర్ సి ఎస్ ఆధ్వర్యంలో నిరసన**

**మక్కువ, అక్టోబర్ 4, (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ వైద్య కళాశాలల పిపిపి లీజు నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు నంద వారపు సంతలో గిరిజనులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పీతిక అసిరి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్య కళాశాలలు లీజు నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలు నడపాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 107,108 లను రద్దు చేయాలన్నారు. నూరు శాతం ఎంబిబిఎస్ సీట్లు ప్రభుత్వం ఆధ్వర్యంలోనే భర్తీ చేయాలన్నారు. అలాగే షెడ్యూల్ గ్రామమైన బీరమాసి గిరి శిఖర గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. షెడ్యూల్ గ్రామంగా ఉన్నప్పటికీ , ఇప్పటివరకు రోడ్డు సదుపాయం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




ఏ అవసరం వచ్చిన కొండపై నుండి కిందికి రావాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు పేర్కొన్నారు. అనారోగ్యానికి గురై హాస్పిటల్ కి వెళ్లాల్సి వచ్చినప్పుడు అక్కడ గిరిజనుల బాధల వర్ణనా తీతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీరమాసి గ్రామానికి తక్షణమే రోడ్డు సదుపాయం కల్పించాలని రైతు కూలీ సంఘం నాయకులు పీతిక అసిరి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘంనాయకులు ప్రసాద్ అప్పారావు తదితరులతో పాటు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో గిరిజనులు హాజరయ్యారు.

# గిరిజన విద్యార్థుల మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే

**పాఠశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక మరణిస్తున్న గిరిజన విద్యా కుసుమాలు**

**డైట్ చార్జీలను పెంచకపోతే పౌష్టికాహారం ఎలా వస్తుంది? : గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ అధ్యక్ష కార్యదర్శులు డిమాండ్**



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** గిరిజన విద్యార్థుల మరణాలన్నీ ముమ్మాటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల జరిగినవేనని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ అధ్యక్షులు తాడంగి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ మరోసారి స్పష్టం చేశారు. ఈ మేరకు శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కురుపాం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేక పోవటానికి ప్రభుత్వాలే కారణం అన్నారు. గిరిజన గురుకుల పాఠశాలల పర్యవేక్షణ చేయటానికి జిల్లా, ఐటీడీఏ స్థాయిలో ప్రత్యేకంగా అధికారులు లేరని, ఐటీడీఏ పీవో, డీడీ లే పర్యవేక్షణ చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు పెంచకపోతే విద్యార్థులకు పౌష్టికాహారం ఎలా వస్తుందని ప్రశ్నించారు.

అసలు కురుపాం గిరిజన గురుకుల బాలికల పాఠశాలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్‌ను ఎందుకు నియమించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏ లకు రెగ్యులర్ పీఓలను ఎందుకు నియమించ లేదని ప్రశ్నించారు. అసలు పార్వతీపురం ఐటిడిఎ కు రెగ్యులర్ డీడీ లేకపోవడం వలన పూర్తిగా పర్యవేక్షణ లేదని అన్నారు. ప్రతీ సంవత్సరం ఏజెన్సీలో పదుల సంఖ్యలో గిరిజన విద్యార్థుల మరణాలు జరుగుతుంటే గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఎమ్మెల్యే లు ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఒక ఐదు లక్షల రూపాయలు పరిహారం ఇవ్వటానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులు లేవా? అని ప్రశ్నించారు. అసలు సస్పెండ్ చేయాల్సిన అవసరం వస్తే ముందు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, ఐటీడీఏ, పీవో, డీడీ లను సస్పెండ్ చేయాలని,ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ ను మాత్రమే కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖలో లేని విద్యార్థుల మరణాలు ఒక్క గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో మాత్రమే ఎందుకు జరుగుతున్నాయో శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివారణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తరగతి గదిలోనే గిరిజన విద్యార్థుల మరణాలు ఎందుకు జరుగుతున్నాయో పరిశోధన చేయాలన్నారు. గత పదేళ్లలో పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ విద్యా సంస్థల్లో వందలాది మంది గిరిజన విద్యార్థులు మరణించారని, ఈ పాపం పాలకులదేనని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రులుగా పదవులు పొందిన పుష్ప శ్రీవాణి, రాజన్న దొరలు కూడా గిరిజన విద్యార్థుల మరణాల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వివరించారు.

## ఇరువురు గిరిజన గురుకుల పాఠశాల బాలికలు మృతి చెందడం బాధాకరం

**గిరిజన గురుకుల సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ఎం.గౌతమి**



**గుమ్మలక్ష్మీపురం, అక్టోబర్ 4 (మేజర్ న్యూస్) :** కురుపాం మండల కేంద్రంలో ఉన్న గిరిజన గురుకుల బాలికల (యుఆర్ జెసి) లో ఇటీవల ఇరువురు బాలికలు మృతి చెందిన సంఘటన బాధాకరమని రాష్ట్ర గిరిజన గురుకుల సొసైటీ కార్యదర్శి ఎం గౌతమి అన్నారు. శనివారం రాత్రి ఆమె కురుపము శివారులో ఉన్న ఏపీ గిరిజన గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. దసరా సెలవులకు ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు పచ్చకామర్ల వ్యాధితో మృతి చెందడం విచారకరమని అన్నారు. మృతి చెందిన విద్యార్థులు వారి స్వగ్రామాల్లో లోకల్ గా వైద్యం చేయించుకున్నారని ఆ తర్వాత ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకువెళ్లి వైద్యం చేయించారన్నారు. అయితే ఇరువురు బాలికలు కల్పన అంజలి మృతి చెందడం విచారకరం అని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పన విషయంలో సాధ్యమైనంత మేరకు తొందరలోనే కల్పిస్తామని అన్నారు. విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేనందున నూతన మరుగుదొడ్లు నిర్మాణానికి తక్షణమే చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే పాఠశాలలో పిడుగుపాటుకు పాడైన మెంటల్ వాటర్ ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించామని, మరో కొత్త మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేసామని అన్నారు. అలాగే పాఠశాలలో సుమారు 70 మంది విద్యార్థుల వరకు పచ్చ కామెర్ల వ్యాధి తదితర లక్షణాలతో ఆసుపత్రులకు తరలించేందుకు మన్యం జిల్లా కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి లు చొరవ తీసుకోవడంతో విద్యార్థులు ఆరోగ్యం కుదుటపడిందని అన్నారు. పాఠశాలలకు సరిపడా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అలాగే పాఠశాల చుట్టూ సేనిటేషన్ చేపించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరీనీ ఆదేశించారు. ఈమె వెంట పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.కృష్ణవేణి, కురుపాం ఎంపీడీవో జే. ఉమామహేశ్వరి, తదితరులు ఉన్నారు.

# ఆటో డ్రైవర్ల కు కూటమి ప్రభుత్వం చేయూత

**ఆనందపురం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం లో 5892 మందికి చెక్ అందజేత రాష్ట్రంలో ఎన్ డి ఏ కూటమి అధికారం చేపట్టిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రతి ఒక్క హామీను అమలు జరుపుతూ స్వయం శక్తితో ఎదిగే శ్రమజీవికి ప్రభుత్వం చేయూత అందించే దిశగా అక్టోబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించింది ఈ పథకం కింద ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 15000 రూపాయలు చొప్పున అందిస్తుంది. ఆటో, మ్యాక్సీ, క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఈ ప్రభుత్వం అర్హులకు అందజేసింది. అర్హులైన లబ్ధిదారులకి జాబితాలో లేకపోతే సమస్య పరిష్కారం చేసి వారిని లబ్ధిదారుల జాబితాలోకి చేరుస్తామని డ్రైవర్ అన్నలకు హామీ ఇచ్చింది అందులో భాగంగా ఆనందపురం మండలంలో మండల పరిషత్ సమావేశ మందిరంలో నెరవేరుతున్న మరో హామీ ఆటో డ్రైవర్ సేవలో భాగంగా ఆనందపురం భీమిలి పద్మనాభం మండలాలనుంచి ఆటో డ్రైవర్లు నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు ముఖ్యఅతిథిగా భీమిలి రెవెన్యూ డివిజనల్ అధికారి సంగీత్ మాధుర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ శ్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని అలాగే ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15,000 రూపాయలు లబ్ధిదారులకు అందజేస్తున్నట్టు తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులై జాబితాలో లేకపోతే సమస్య పరిష్కారం చేసి వారికి కూడా నగదు అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. మూడు మండలాలకు సంబంధించి 8 కోట్ల 83



లక్షల 80 వేల రూపాయలు 5892 మంది ఆటో డ్రైవర్లకు చెక్ అందజేశారు అనంతరం ఆటోలతో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ భీమిలి నిర్మలాదేవి, ఎస్ డి సి, ఎస్ ఎస్ - ప్రత్యేక అధికారి కే .జ్ఞాన వేణి, మండల తాసిల్దార్ ఎస్. శ్రీనుబాబు, ఎంపీడీవో వి. జానకి, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ ఆర్టీవో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి. సత్యనారాయణ, తర్ల వాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, వాసపల్లి ముత్యాలరావు, బలిరెడ్డి మల్లికార్జున్ రావు, సూరాల వర్రప్రసాద్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, మార్కెట్ డైరెక్టర్ రామలక్ష్మి, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, లోడగల రమణ, ఉప్పాడ లక్ష్మణరావు, మహంతి శివాజీ, అధికారులు నాయకులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘం మహిళలతో సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు

**గాజువాక, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి బూత్ నెంబర్ 67 , కణితి శెట్టి బలిజ వీధి మరియు డ్వాక్రా సంఘం మహిళలతో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ఆధ్వర్యంలో శనివారం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథి బొండా జగన్ మాట్లాడుతూ మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారని అన్నారు.కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, డి వి అప్పారావు, ప్రగడ



పావడా రమణమూర్తి. బట్ట ప్రకాష్.డి అప్పలనాయుడు.కడుపూట్ల శ్రీను. కోరుకొండ చక్రి గెద్దాడ అప్పారావు. డివి సూరిబాబు. ఆదినారాయణ, బుడ్డ సన్యాసి. టీఎస్ ఎన్ ఆర్ పి పద్మ.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర లో యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తు పునరుద్ధరణ

### -ఏపీఈపీడీసీఎల్ సీ ఎం డీ పృథ్వీతేజ్ ఇమ్మడి



**విశాఖపట్నం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** వర్షాలు, తీవ్ర గాలుల ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు సరఫరా వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరిస్తున్నామని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, ఏ ఎస్ ఆర్ పాడేరు జిల్లాలలో గురువారం కురిసిన వర్షానికి తోడుగా వీచిన తీవ్రగాలులకు సంస్థ పరిధిలోని ఆరు సర్కిళ్ల లో విద్యుత్ లైన్లపై భారీ వృక్షాలు, ఫ్లెక్సీ బ్యానర్లు, చెట్ల కొమ్మలు విరిగిపడిన కారణంగా విద్యుత్ సరఫరాలో కొన్ని చోట్ల అంతరాయం ఏర్పడిందని తెలిపారు. విద్యుత్ వ్యవస్థకు సుమారు 1 కోటి 78 లక్షల రూపాయలు (విశాఖపట్నం 10.98 లక్షలు, విజయనగరం 36.33, శ్రీకాకుళం 91.64, పార్వతీపురం మన్యం 7.90, ఏ ఎస్ ఆర్ పాడేరు 14.72 లక్షలు) వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. విశాఖపట్నం జిల్లా - సీతమ్మధార, మద్రిపాలెం, సాగరనగర్, విజయనగరం జిల్లా - మెంటాడ, నెల్లిమర్ల, పూసపాటి రేగ, దత్తిరాజేరు, మెరకముడిదాం, పార్వతీపురం మన్యం జిల్లా - పాలకొండ, బలిజిపేట, కొమ్మరాడ, నర్సీపురం, సీతంపేట, భామిని, సాలూరు, శ్రీకాకుళం - సంతబొమ్మాళి, నందిగాం, పలాస, పాతపట్నం, కవిటి, ఏ ఎస్ ఆర్ పాడేరు - ల్యాడ, గరుగుబిల్లి, పెదబయలు, ముంచింగిపుట్టు, అనకాపల్లి - గవరపాలెం, మునగపాక, గొలుగొండ, కె డి పేట, పురుషోత్తపురం, పెదపల్లి, ఎలమంచిలి, తదితర ప్రాంతాలు ఎక్కువ ప్రభావితమయ్యాయని తెలిపారు. 6 సర్కిళ్లలోని 33 మండలాలు, 314 గ్రామాల్లో 1,84,328 సర్వీసు కనెక్షన్లకు, 2,126 వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్తు అంతరాయం ఏర్పడగా నెలకొరిగిన విద్యుత్ స్తంభాలను, తెగిపడిన విద్యుత్ తీగలను, ట్రాన్స్ఫార్మర్ల ను అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన సరిచేయటం జరిగిందన్నారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యలలో 1700 మంది సిబ్బంది 170 బ్యాచ్ లుగా ఏర్పడి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. గురువారం ఉదయం నుంచి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ గురువారం రాత్రికి



విశాఖపట్నం లో విద్యుత్ పునరుద్ధరణ పూర్తిచేశామన్నారు. సంస్థ పరిధిలోని 4 సర్కిళ్లలో నష్టం సంభవించగా అందులో ప్రధానంగా విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం సర్కిళ్లలో ఎక్కువ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇందులో 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్లు విశాఖపట్నం సర్కిల్లో 14, విజయనగరం లో 43 దెబ్బతినగా వాటిని పూర్తిగా పునరుద్ధరించామన్నారు. సంస్థ పరిధిలోని 6 సర్కిళ్లలో ఇప్పటివరకు గుర్తించిన సమాచారం మేరకు 33 మండలాలకు 25 మండలాలలో విద్యుత్ పునరుద్ధరించగా ఇంకా గంట్యాడ, మెరకముడిదాం, నెల్లిమర్ల, కొమ్మరాడ, నర్సీపురం, సీతంపేట, భామిని, పాలకొండ మండలాల్లో సరఫరా పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 314 గ్రామాలకు 297, 1,84,328 సర్వీసు కనెక్షన్లకు 1,80,519, 33కెవి ఫీడర్లు 124 కి 123 (శ్రీకాకుళం 28, విజయనగరం 29, విశాఖపట్నం 46, పార్వతీపురం మన్యం 13, అనకాపల్లి 8), 11కెవి ఫీడర్లు 235 కి 232 (శ్రీకాకుళం 16, విజయనగరం 43, విశాఖపట్నం 161, పార్వతీపురం మన్యం 10, ఏ ఎస్ ఆర్ పాడేరు 5), 33కెవి స్తంభాలు 26 కి 26, 11కెవి స్తంభాలు 502 కి 351, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లు 42 కి 26, వ్యవసాయ కనెక్షన్లు 2126 కి 1991 సర్వీసులను అతి తక్కువ సమయంలో పునరుద్ధరించినట్లు వెల్లడించారు. గురువారం దసరా సెలవు రోజు అయినప్పటికీ విద్యుత్ పునరుద్ధరణ పనులలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అంతా సమిష్టిగా కృషి చేసి గురువారం రాత్రికి అన్ని 33/11 కెవి సబ్ స్టేషన్లకు సరఫరాను పునరుద్ధరించామన్నారు. వర్షం తగ్గిన ప్రాంతాల్లో మిగిలిన వాటిని శుక్రవారం రాత్రికి ఎట్టి పరిస్థితుల్లోను ప్రత్యేక బృందాలతో పూర్తి స్థాయిలో పునరుద్ధరించేలా చర్యలు చేపట్టాలని ఎస్ఈలతో నిర్వహించిన టెలికాన్ఫరెన్సులో ఆదేశించినట్లు సీఎండీ వివరించారు. వినియోగదారులకు సూచనలు వర్షాల ప్రభావంతో తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, పాడైపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల పట్ల వినియోగదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్తు అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 1912కు, కంట్రోలు రూమ్ ఫోన్ నెంబర్లు - శ్రీకాకుళం 9490612633, విజయనగరం 9490610102, విశాఖపట్నం 7382299975, పార్వతీపురం మన్యం 8331983217 మరియు సంబంధిత సెక్షన్ కార్యాలయాలకు తెలియచేసి పరిష్కారం పొందవచ్చని సీఎండీ పృథ్వీతేజ్ వినియోగదారులకు విజ్ఞప్తి చేసారు.

# ఆటో డ్రైవర్ల సేవలో పాల్గొన్న కార్పొరేటర్ జగన్నాథం




**గాజువాక, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు శనివారం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ?15,000 ఆర్థిక సహాయం చేయడం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం తెలిపారు. శనివారం 87 వార్డు కుంచు మాంబ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బొండా జగన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నెరవేరుతున్న మరో హామీ ఆటో డ్రైవర్ల సేవలో సంవత్సరానికి రూ.15,000 ఆర్థిక సాయం ఈ పథకం ద్వారా లిరాష్ట్రంలో 2,90,234 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.435.36 కోట్లు జమ చేశారన్నారు. శుభ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, డివి అప్పారావు, ప్రగడ దానయ్య, పావడ రమణమూర్తి,బొట్ట ప్రకాష్, శ్రీను,డి అప్పలనాయుడు, డి వి సూరిబాబు, బోద్ద సన్యాసి, చక్రి, ఆదినారాయణ, గండేపల్లి రాము, మురళి,దాలయ్య, టీవీఎస్ మూర్తి, ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ సూరిబాబు, రవి, దోమ శ్రీను, బండ నాగరాజు, చిన్న పాల్గొన్నారు.

# దసరా మమూళ్లివ్వలేదని చితక్కొట్టారు

### - కోడి పలావ్ నిర్వాహకులపై ముగ్గురి దాడి

### - కేసు నమోదు చేసిన త్రీటౌన్ పోలీసులు



**విశాఖపట్నం, అక్టోబర్ 3, మేజర్ న్యూస్:** దసరా మామూలివ్వాలంటూ డిమాండ్ చేయడమే కాకుండా ప్రశ్నించిన హోటల్ నిర్వాహకులపై దాడికి దిగిన ఘటన విశాఖలో చోటు చేసుకుంది. కోడి పలావ్ సెంటర్ నిర్వాహకుడిపై విచక్షణా రహితంగా దాడికి దిగారు. బాధితులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీవీఎంసీ ప్రధాన కార్యాలయం ఎదురుగా చిట్టినాయుడు కోడి పలావ్ అనే దుకాణాన్ని అబ్బిరెడ్డి నరేంద్ర (33) అనే వ్యక్తి నడుపుతున్నాడు. నరేంద్రకు సహాయకులుగా ఆయన సోదరుడు అబ్బిరెడ్డి మణికంఠ ఉన్నారు. అయితే చిట్టినాయుడు కోడి పలావ్ అండ్ ఫుడ్డీ మామా దుకాణం వద్దకు గురువారం ధనకోటి సురేష్, మద్దు హరి, చంద్రాల మహేంద్రతో పాటు పలువురు తీన్మార్ బృందంలా దూసుకొచ్చారు. దసరా మామూళ్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఇవ్వకపోతే చంపేస్తామంటూ హెచ్చరించారు. ఎందుకని ప్రశ్నించినందుకు నరేంద్రతో పాటు మణికంఠపైనా తీన్మార్ కర్రలతో నిందితులు దాడికి దిగారు. నిర్వాహకుల్లో ఒకరికి కుడి కన్నుకు గాయమైంది. తీవ్ర రక్తస్రావం అయ్యింది. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ షేక్ షరీఫ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్టు త్రీటౌన్ సీఐ పల్లా పైడియ్య తెలిపారు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా మద్దు హరి, ధనకోటి సురేష్, చంద్రాల మహేంద్ర అనే వ్యక్తులపై బీఎన్ఎస్ చట్టాల కింద పలు సెక్షన్లు నమోదు చేశారు. గతంలో కూడా ఈ వ్యక్తులు పలు దుకాణాల వద్ద ఇదే విధంగా బలవంతపు వసూళ్లకు పాల్పడినట్టు, ఇవ్వని వారిపై దాడికి దిగారనే ఆరోపణలున్నాయి.

# నాయకుడు... సేవకుడిగా

: కొత్తూరు సర్పంచ్ సీతయ్య



**అనంతగిరి, అక్టోబర్ 2, మేజర్‌న్యూస్:** వాయుగుండం ప్రభావంతో ఈదురు గాలులతో వర్షాలు పడడంతో. అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో తుమ్మనవలస గ్రామంలో అరుకు విశాఖ ప్రధాన రహదారిలో భారీ వృక్షలు పంచాయితి పరిధిలో కూలిపోవడం తో , భారీగా వాహనాలు స్తంభించబడ్డాయి విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ సారా సీతయ్య హుటాహుటిగా వచ్చి రహదారిని నెలకొరిగిన భారీ వృక్షాలను తొలగించి ట్రాఫిక్ క్లియర్ చేయడం జరిగింది. వెంటనే స్పందించడంతో చుట్టు పక్క గ్రామ ప్రజలు ప్రయాణికులు కొత్తూరు పంచాయతీ సర్పంచ్ సీతయ్యకు కృతజ్ఞతలు తెలిపరు సర్పంచ్ సారా సీతయ్య యువ నాయకులు మండల స్థాయిలో ఉండాలని పార్టీ పెద్దలు గుర్తించి మండల స్థాయి బాధ్యతలు ఉంటే ప్రజలందరూ కష్టసుఖాలు తెలుసుకొని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని అనంతగిరి మండల ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## వేములవలస లో ఉచిత నేత్ర వైద్య శిబిరం



**ఆనందపురం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలోని వేములవలస శ్రీ వెంకటేశ్వర విద్యాలయం వద్ద శనివారంశంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం సౌజన్యంతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖ జోన్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరా న్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని శ్రీ వెంకటేశ్వర స్కూల్ అధినేత, శ్రీ సత్యసాయి సేవా సంస్థల సీనియర్ సేవాదళ్ ఏ గణేష్, గోపి మెడికల్ షాప్ అధినేత, శ్రీ సత్య సేవా సంస్థలు సీనియర్ సేవాదళ్ కెవిఎన్ కృష్ణారావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నారని పేర్కొన్నారు. జ్ఞానేంద్రియాలలో నేత్రాలు అతి ప్రధానమైనవని ఎటువంటి చిన్న సమస్య తలెత్తిన వెంటనే వైద్య పరీక్షలు చేసుకొని చికిత్స పొందాలన్నారు. అశ్రద్ధ చేయకూడదని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వైద్యులు 60 మంది నేత్ర రోగులకు పరీక్షలు చేయగా 17 మందికి ఆపరేషన్లు. అవసరమని గుర్తించి ఉచిత ఆపరేషన్ చేయించడానికి తీసుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు సీనియర్ సేవాదళ్ ఏ గణేష్, కెవి ఎన్ కృష్ణారావు, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు విశాఖ జోన్ న్ కోఆర్డినేటర్ మానాపురం సత్యసాయి కుమార్, శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం గొట్టిపల్లి కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, కో కన్వీనర్ డిపి రాజు, జిల్లా జాయింట్ యూత్ కోఆర్డినేటర్ డి శరత్ కుమార్,క్యాంపు కోఆర్డినేటర్ వై రాజు, భజన మండలియూత్ కోఆర్డినేటర్ కె ఆచారి,ఇతర సిబ్బంది,సేవాదల్ సభ్యులు పాల్గొన్నారు.

నడ్డి విరిచి నజరానాలా! ! !

# కనుమరుగైన రిజిస్టర్ పోస్టు- ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రజలు

**గాజువాక, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఇండియన్ పోస్టల్ సర్వీస్ లో శతాబ్దాలుగా విశేష సేవలు అందించిన రిజిస్టర్ పోస్ట్ అక్టోబర్ ఒకటో తారీకు నుండి కనుమరుగయ్యింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం గతంలో జారీ చేయడం తెలిసిందే. రిజిస్టర్ పోస్టును ఎత్తివేయడం చాలా దుర్మార్గమని సహ చట్టం కార్యశీలుడు పట్టా రామప్పారావు ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ పాలకులు ప్రజలను సక్రమంగా బతకనీయకుండా వీలైనంత భారాన్ని మోపి ఆ సొమ్మును సొంత సొమ్ములాగా ఉచితాల పేరుతో నజరానాలు ఇచ్చి ఓట్లు పొంది పాలకులుగా కొనసాగుతున్నారన్నారు. ఈ కోవలోనే 1854 నుండి కొనసాగుతున్న రిజిస్టర్డ్ పోస్ట్ ను ఎత్తివేసి 1986లో వచ్చిన స్పీడ్ పోస్ట్ ను కొనసాగించడం అడ్డదారి దోపిడీ అన్నారు, దేశంలో ఎంతోకాలంగా ప్రజలకు సేవలు అందిస్తున్న పోస్టల్ విభాగంలో ఉన్నటువంటి రిజిస్టర్డ్ పోస్ట్ అన్ని రకాల అధికారిక కార్యాలయాల నుండి జిల్లా, రాష్ట్ర, సుప్రీంకోర్టు నుండి ఎవరికి ఏ లేఖలు పంపాలన్నా రిజిస్టర్ పోస్టును ఆశ్రయించేవారన్నారు. నేటి ప్రభుత్వం రిజిస్టర్డ్ పోస్ట్ కు మన్నన,ఆదరణ కరువైందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఢిల్లీ అధికారులకు రిజిస్టర్ పోస్టులో లేఖ పంపిస్తే 26 రూపాయలు అయ్యేది. అదే స్పీడ్ పోస్ట్ లో అయితే 41 రూపాయి అయ్యేది .కానీ అక్టోబర్ 1 నుండి రిజిస్టర్ పోస్టు లేకపోవడం తో స్పీడ్ పోస్ట్ ను ఆశ్రయించాల్సి రావడం ఒక భాగం. అయితే ఏకంగా ఢిల్లీ పంపించే లేఖ కు 51 రూపాయలు వెచ్చించాల్సి రావడం ప్రజలపై భారం మోపడమే అవుతుంది అన్నారు.అదే స్థానిక కార్యాలయాలకు స్పీడ్ పోస్ట్ చేస్తే 19 రూపాయలు అయ్యే దానిని రిజిస్టర్ పోస్ట్ లేనందున స్పీడ్ పోస్టులో పంపిస్తే నలభై ఒక రూపాయి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ప్రభుత్వం తీరు ఒక కుక్కని కొట్టేముందు పిచ్చి కుక్కఅని ముద్ర వేయాలి అన్నట్టుగా ఉందన్నారు. .గతంలో డీమానిటైజేషన్ విషయంలో కూడా ఇలాగే నల్ల డబ్బు చలామణిలో ఉందని చెప్పి నోట్ల రద్దు చేసి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారు. ఈ సందర్భంగా ప్రజా వేగు కాసా పద్మరాజు మాట్లాడుతూ ప్రజల జేబులకు చిల్లులు పెట్టి వారి సొంత నిధులు ఇచ్చినట్టుగా ప్రజలకు పంచి జేజేలు కొట్టించుకోవడం పదవులు పొందడం పూర్తిగా నయవంచనగా కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సహా చట్టం కార్యశీలుడు పట్టా రామ అప్పారావు పాత పోస్టల్ రసీదులను చూపించి పోస్టల్ విభాగం ద్వారా ప్రజలను ఏ విధంగా దోచుకుంటున్నది సమగ్రంగా వివరించారు.ఎంతో మన్ననలు పొందిన ప్రజలకు ఉపయోగ కరంగా వున్న పాత పద్ధతిలో 5% లేదా 10 % పెంచుకుని మేలైన సేవలు అందివ్వాలని కోరారు.అలాగె స్పీడ్ పోస్టు పేరుకే గాని వాటిని బట్వాడ చెయ్యడానికి ప్రత్యేక ఏర్పా ట్లు కూడా పోస్టల్ విభాగానికి భారత ప్రభుత్వం కల్పించ లేదు.స్పీడ్,అయినా రిజిస్టర్ పోస్టు అయినా ఒకే వాహనము లో ఒకే మెయిల్ లో వెళ్తున్నపుడు.రిజిస్టరు పోస్టు ఉంచి స్పీడ్ పోస్టు తొలగించ వచ్చు కదా అని ప్రశ్నించారు.

# క్రీడలకు పూర్వ వైభవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

:స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు






**నర్సీపట్నం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** శ్రీ అల్లూరి సీతారామరాజు మెమోరియల్ 12వ సబ్-జూనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ బాలుర, బాలికల ఛాంపియన్‌షిప్ 2025-26ను స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు కృష్ణ దేవి పేటలో ప్రారంభించారు. రాష్ట్రంలో క్రీడలకు పూర్వ వైభవం తీసుకువచ్చి, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం అనకాపల్లి జిల్లా, గొలుగొండ మండలం, కృష్ణదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో “జూనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2025-26” పోటీలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గతంలో ప్రతి జిల్లాలో, ప్రతి నియోజకవర్గంలో క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగేవని, కానీ రానురాను వాటి ప్రాధాన్యత తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఒకప్పుడు వాలీబాల్ క్రీడాకారుడిగా రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళానని గుర్తు చేసుకున్నారు.క్రీడల ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి విచ్చేసిన క్రీడాకారులకు ఆయన స్వాగతం పలికారు. అల్లూరి సీతారామరాజు నడయాడిన పవిత్ర భూమి అయిన కృష్ణదేవిపేటలో ఈ క్రీడలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఎస్సై తారకేశ్వర్ క్రీడల పట్ల చూపిస్తున్న శ్రద్ధను, యువతకు ఇస్తున్న శిక్షణను గౌరవ స్పీకర్ శ్రీ అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా అభినందించారు. ఆయన చొరవతో డీఎస్సీ శిక్షణ పొందిన 11 మందికి ఉద్యోగాలు రావడం గర్వకారణమన్నారు. ఇలాంటి అధికారుల సేవలు ఎంతో అవసరమని కొనియాడారు. ఈ పోటీల నిర్వహణకు తన వంతుగా రూ.50,000/- (యాభై వేల రూపాయల) విరాళం అందిస్తున్నట్లు ప్రకటించారు.ఈ ఛాంపియన్‌షిప్‌లో బాలుర విభాగంలో 13 జట్లు, బాలికల విభాగంలో 13 జట్లు, మొత్తం 26 జట్లకు చెందిన 416 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. అక్టోబర్ 4 నుండి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఈ పోటీలు జరుగుతాయి. ఇక్కడ గెలిచిన జట్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటాయని, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని స్పీకర్ ఆకాంక్షించారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులను సొంత పిల్లల్లా ఆదరించాలని స్థానిక ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జి సూర్యచంద్ర. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, క్రీడాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా నిలుస్తాం స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

## - ఆటో నడిపిన ఎంపీ సీఎం రమేష్



**నర్సీపట్నం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, వారి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తామని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన "సూపర్ సిక్స్" హామీల అమలులో భాగంగా, ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన ఆటో డ్రైవర్ల సంక్షేమ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు, అనకాపల్లి ఎంపీ శ్రీ సి.ఎం. రమేష్ గారు ఆటో నడిపారు ఆటోలో ఆర్డీవో కార్యాలయం నుండి సభా ప్రాంగణం వరకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు , ఇన్చార్జి మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర , జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ప్రయాణించారు. అనంతరం వేదికపై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ , ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి సహకారంతో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 90 వేల మంది ఆటో డ్రైవర్లకు, ఒక్కొక్కరికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఇందుకుగాను ప్రభుత్వం రూ. 436 కోట్లు కేటాయించింది," అని వెల్లడించారు. నర్సీపట్నం నియోజకవర్గంలో గొలుగొండ మండలంలో 301, నాతవరం మండలంలో 377, నర్సీపట్నం పరిధిలో 450, మాకవరపాలెం మండలంలో 487 మందితో సహా మొత్తం 1615 మంది ఆటో డ్రైవర్లు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని వివరించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ, "గత ముఖ్యమంత్రి అసెంబ్లీకి రాకుండా, ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోయారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశాం. చంద్రబాబు నాయుడు గారు మాత్రమే డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు న్యాయం చేసిన ఘనత దక్కించుకున్నారు," అని అన్నారు. ఉద్యోగాల కల్పనలో పెద్దపీట కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనకాపల్లి జిల్లాకు, ముఖ్యంగా నర్సీపట్నం నియోజకవర్గానికి ఉద్యోగాల కేటాయింపులో పెద్దపీట వేశామని అన్నారు. అనకాపల్లి జిల్లాకు మొత్తం 704 ఉద్యోగాలు మంజూరు కాగా, అందులో ఒక్క నర్సీపట్నం నియోజకవర్గానికే 171 ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. ఇది ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని, ఈ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని కొనియాడారు. అలాగే, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పెన్షన్‌ను రూ. 4,000కు పెంచి, వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు అండగా నిలిచిన ప్రభుత్వం తమదని గర్వంగా ప్రకటించారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే నర్సీపట్నంలో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్, ఐటీఐ, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలలతో పాటు ఆసుపత్రులు వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం నర్సీపట్నంలో మెడికల్ కళాశాలకు జీవో ఇచ్చినా, చంద్రబాబు కట్టలేదని సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు. 2022లో సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరగా, అసలు నర్సీపట్నంలో మెడికల్ కళాశాల మంజూరు కాలేదని అధికారికంగా సమాధానం వచ్చింది," అని పేర్కొంటూ, అందుకు సంబంధించిన పత్రాలను సభలో ప్రదర్శించారు. తనపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ఇన్సూరెన్స్, లైసెన్స్ కలిగి ఉండాలని, అది వారి కుటుంబాలకు రక్షణ కల్పిస్తుందని సూచించారు.అభివృద్ధికి కట్టుబడి ఉన్నా తాను నర్సీపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, గత ఏడాది తన నిధుల నుంచి రూ. 115 కోట్లు కేటాయించానని, ఈ ఏడాది మరో రూ. 100 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ సి.ఎం. రమేష్ , జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, ఆర్డీవో వివి రమణ. ఎమ్మార్వో రామారావు. జడ్పిటిసి రమణమ్మ. మార్కెట్ కమిటీ చైర్మన్ గొరెల్లి రమణ అధికారులు, నాయకులు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# సూపర్ జీఎస్టీ సూపర్ సేవర్ అవగాహన

## - జీఎస్టి ఫలాలు ప్రజలకు అందేనా?

**నరసన్నపేట, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల సవరించిన జీఎస్టి ఫలాలు ఎంతవరకు ప్రజలకు చేరుతున్నాయి అనేది వివరించేందుకు నరసన్నపేట వాణిజ్య పనుల శాఖ అధికారుల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టి సూపర్ సేవర్ అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి సూపర్ సేవర్ సూపర్ జీఎస్టీ బ్రోచర్ విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం సవరించిన జీఎస్టి వల్ల ఏమి మారింది వివరాలుజి

### సరళీకృత స్లాబ్ నిర్మాణం:-

సెప్టెంబర్ 22, 2025 నుండి, బహుళ జీఎస్టీ స్లాబ్‌లు (5%, 12%, 18%, 28%) రెండు ప్రధాన స్లాబ్‌లుగా హేతుబద్ధీకరించబడ్డాయి: 5% (అవసరమైన వస్తువులు / మెరిట్ వస్తువుల కోసం) మరియు 18% (ప్రామాణికం). కొన్ని లగ్జరీ లేదా హానికరమైన వస్తువుల కోసం ప్రత్యేక 40% "డీమెరిట్ / సిన్ / లగ్జరీ" స్లాబ్ కూడా ప్రవేశపెట్టబడింది.

### వస్తువులు చౌకగా మారాయి:-

చాలా వస్తువులు పన్ను రేటులో తగ్గాయి: ఉదా. కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, టీవీలు, ఏసీ లు, సిమెంట్, చిన్న కార్లు, ఆటో విడిభాగాలు, కొన్ని ఆహార వస్తువులు మరియు యఫ్ఎంసీజ్. యు హెచ్ టి పాలు, పన్నీర్ మొదలైన ముఖ్యమైన వస్తువులు చాలా తక్కువ లేదా నిల్ జీఎస్టీ పొందుతాయి.

### - వస్తువులు ఖరీదైనవి లేదా ఎక్కువ పన్ను విధించబడతాయి

లగ్జరీ వస్తువులు, "సిన్ గూడ్స్" (పొగాకు, పాన్ మసాలా) కు 40% పన్ను విధించబడుతుంది. ఇతర చోట్ల కోతల వల్ల వచ్చే ఆదాయ నష్టాన్ని భర్తీ చేయడానికి ఇవి అధిక పన్నును పొందుతాయి. వ్యక్తిగత జీవిత బీమా మరియు ఆరోగ్య బీమా పాలసీలు GST నుండి మినహాయించబడ్డాయి.

### రంగాల వారీ ప్రయోజనాలు




వ్యవసాయం / వ్యవసాయ యంత్రాలు / బయో-పురుగుమందులు / బిందు సేద్యం మొదలైన వాటికి తగ్గింపు ధరలు లభిస్తాయి. వస్త్రాలు, పునరుత్పాదక ఇంధన ఇన్‌పుట్‌లు ఉపశమనం పొందుతాయి. రేటు కోతల కారణంగా అంచనా వేసిన నికర ఆదాయ నష్టం ది ? 48,000 కోట్లు (కేంద్రం o రాష్ట్రాలు)టీ లగ్జరీ/పాప వస్తువులపై రేట్లు పెంచడం ద్వారా మరియు వినియోగం మరియు సమ్మతిలో అంచనా పెరుగుదల ద్వారా పాక్షికంగా భర్తీ చేయబడుతుందని వాణిజ్య పన్నుల శాఖ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతోపాటు, నరసన్నపేట వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ సిబ్బంది పాల్గొన్నారు.

### జీఎస్టీ ఫలాలు ప్రజలకు అందేనా?

జీఎస్టి అమలులో కొరవడిన అవగాహన : కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టి ఫలాలు సామాన్య ప్రజలకు అందుతున్నాయా అన్నది సంశయము గానే మారింది. నరసన్నపేట పట్టణ పరిధిలోని షాపింగ్ మాల్స్ సామాన్య దుకాణాలలో జీఎస్టి తగ్గింపు వివరాలు, బోర్డులను ఏర్పాటు చేయలేదు. ధరలు తగ్గినట్లు ప్రజలకు తెలిసే బోర్డులను ఏర్పాటు చేసి ఏ మేరకు ధరలు తగ్గాయో వివరించేటువంటి ఏర్పాట్లు ఎక్కడ కానరావడం లేదు . గతంలో ఉన్న మాదిరిగానే అమ్మకాలు జరుగుతున్నాయని, జీఎస్టీ ఫలాలు తమకు అందడం లేదని ప్రజలు అనుకుంటున్నారు. వాణిజ్య పన్నులు శాఖ అధికారులు జీఎస్టీ ఫలాలను ప్రజలకు అందేందుకు ప్రకటనలకు పరిమితం కాకుండా వాస్తవ పరిస్థితిని గమనించి దాడులు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం సదాశయముతో అమలు చేస్తున్న జీఎస్టి ఫలాలను అందించాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు.

# జీఎస్టి తగ్గింపు పై నందిగామలో ర్యాలీ



**నందిగాం, అక్టోబర్ 03, మేజర్‌న్యూస్:** రైతులు వినియోగించుకునే వ్యవసాయ పనిముట్లపై జీఎస్టి తగ్గింపు హర్షనీయమని నందిగాం వ్యవసాయ అధికారి పెయ్యిల, శ్రీకాంత్ వర్మ అన్నారు .మండలంలోని 22 గ్రామ రైతు సేవా కేంద్రాల పరిధిలోని రైతులకు వీటిపై ర్యాలీలు చేపట్టి అవగాహన కల్పించారు. రైతులకు అవసరమైన పనిముట్లను తగ్గిన ధరలకు కొనుగోలు చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ప్రారంభం



**మునగపాక, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఆటో,ట్యాక్సీ,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఉద్దేశించి "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని శనివారం కూటమి ప్రభుత్వం ఘనంగా ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి డ్రైవర్ కు రూ.15000 ఆర్థిక సహాయం ప్రతి ఏడాది కూటమి ప్రభుత్వం అందించనుంది.ఈ సందర్భంగా ఎలమంచిలి లో జరిగిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం కార్యక్రమంలో మునగపాక కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెడికల్ మాఫియా హబ్ గా శ్రీకాకుళం

- ఫీజుల నియంత్రణకు చర్యలు చేపట్టాలి
- ప్రతి ఆసుపత్రిలోనూ నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాలి
- ఏఐవైఎఫ్ డిమాండ్



**శ్రీకాకుళం, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా కేంద్రం మెడికల్ మాఫియా కు నిలయంగా మారిందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్ అన్నారు. ఈరోజు శ్రీకాకుళం పట్టణం క్రాంతి భవన్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయని అన్నారు. చాలా హాస్పిటల్స్ లో టెస్టులు, స్కానింగ్ పేరుతో దోపిడి చేస్తున్నారని, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు వ్యతిరేకంగా హాస్పిటల్స్ లో నోటీసు బోర్డులు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ వైద్యశాఖ అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఉన్న పేద ప్రజలు అనారోగ్య పరిస్థితుల్లో హాస్పిటల్స్ కి వెళితే ముందుగానే బ్లడ్ టెస్ట్ లు చేయించాలని, స్కానింగ్ తప్పక తీయించాలని భయపెట్టి వారి వద్ద నుండి సొమ్మును వసూలు చేస్తున్నారని, డాక్టర్ చేసిన చికిత్సకు బిల్లులు అడిగినా ఇచ్చే పరిస్థితి లేదని , ఈ విధంగా కార్పొరేట్, ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న సంబంధిత అధికారులు హాస్పిటల్స్ పై చర్యలు తీసుకోవడంలో నిద్రమత్తు విడాలని అన్నారు. చాలా హాస్పిటల్స్ పర్మిషన్స్ లేకుండా నడుపుతున్నారని అలాంటి హాస్పిటల్స్ ను అధికారులు సీజ్ చేయాలని లేనిపక్షంలో ఆయా హాస్పిటల్స్ వద్ద ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించి పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. వెంటనే జిల్లా వైద్య శాఖ అధికారి తమ యంత్రాంగాన్ని జిల్లా కేంద్రంలో ఉన్న హాస్పిటల్స్ కు పంపించి నోటీసు బోర్డులు, టెస్టులు, స్కానింగ్ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి హాస్పిటల్స్ వద్ద ధర్నా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు వై. రవి, జి. వసంతరావు, ముచ్చ జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# గెస్ట్ లెక్చరర్ నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

**ఆమదాలవలస, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టులు 2025- 26 విద్యాసంవత్సరానికి సంబంధించి బోధించుటకు గాను అర్హత కలిగిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ రావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. బోటనీ, పొలిటికల్ సైన్స్ (సింగల్ మేజర్) సబ్జెక్టులను బోధించేందుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్ట్ గ్రాడ్యుయేషన్ తోపాటు పి.హెచ్ డి, నెట్, స్లెట్, ఏపీ సెట్ అర్హతలు గల అభ్యర్థులు అర్హులని తెలిపారు. విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం బోధనలో ప్రభుత్వ సర్వీసు, అదనపు అర్హతలకు వెయిటేజీ ఇవ్వబడునని పేర్కొన్నారు. బోధన నైపుణ్యం, మౌఖిక పరీక్ష , ఉన్నత అర్హతల వెయిటేజీ ఆధారంగా తుది ఎంపిక జరుగుతుందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులను అక్టోబర్ 4 నుండి 9 తేదీ వరకు స్వీకరించబడుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు తమ యొక్క పూర్తి బయోడేటాను కళాశాల పని వేళల సమయాల్లో అందించవలసి ఉంటుందని తెలిపారు. గెస్ట్ లెక్చరర్ నియామకం కోసం 10న ఉదయం 10 గంటల నుండి కళాశాల వద్ద ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ తెలిపారు. పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 9440526302, 8074649919 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలన్నారు.



# వంజంగిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమదాలవలస, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం వంజంగి గ్రామంలో జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జడ్పీటిసి బెండి గోవిందరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో పాల్గొన్న ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేస్తూ వాళ్లకు కావలసిన మందులును ఉచితంగా ఇస్తూ కంటి ఆపరేషన్ అవసరమైన వాళ్లకు జెమ్స్ కు రిఫర్ చేశారు. క్యాంపులో సుమారు 40 మంది పైగా పాల్గొని జెమ్స్ హాస్పిటల్ వారు అందించు ఉచిత కంటి సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.ఈశ్వరరావు, పి.ఆర్.ఓ జి.త్రినాథరావు, సచివాలయ సిబ్బంది, ఎం.ఎల్.హెచ్.పి, ఏ.ఎన్.ఎం, ఆశ వర్కర్స్, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.




# ఆటో కార్మికులకు నెలవారి భృతి చెల్లించాలి

**నరసన్నపేట, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు నెలవారి జీవన భృతిని ఇచ్చి ఆదుకోవాలని ఆటో, క్యాబ్ ,మాక్సి, వర్కర్స్ యూనియన్ కన్వీనర్ కాల. నరసింహ విజ్ఞప్తి చేశారు. ఫ్రీ బస్ పథకం వలన ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయం చూపిస్తామని మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని నెరవేర్చలని ,.కూటమి ప్రభుత్వం వాహన మిత్ర ఇచ్చిన హామీ ప్రకారం 15,000/- కార్మికులందరకు ఇచ్చినందుకు ప్రభుత్వానికి ఆటో, క్యాబ్, మ్యాక్సీ వర్కర్స్ నరసన్నపేట నియోజకవర్గం యూనియన్ కన్వీనర్ కాల. నరసింహ అభినందనలు తెలియజేశారు. నెలవారి జీవన భృతి కూడా ప్రభుత్వం ఇచ్చి కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు



# ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఉపాధ్యాయుల బైక్ ర్యాలీ

**నరసన్నపేట/ పోలాకి అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని, ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలు కూడా చెల్లించకుండా 16 నెలల నుండి కాలయాపన చేస్తూ ఉద్యోగుల సహనాన్ని పరీక్షిస్తుందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా పోలాకి మండల ఉపాధ్యాయులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉద్యోగులకు చెల్లించవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని, పిఆర్సి కమిషన్ నియమించాలని, మధ్యంతర భృతి 30% చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించవలసిన పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే మంజూరు చేయాలని, డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనులకు వినియోగించకూడదని, యాప్ల గోల తగ్గించాలని నినదించారు. ఈనెల ఏడవ తేదీన చలో విజయవాడ ధర్నా కార్యక్రమం ఏర్పాటు కోసం సన్నద్ధ కార్యక్రమంలో భాగంగా పోలాకి మండలంలోని ఫ్యాప్టో సభ్యులు బైక్ ర్యాలీ నిర్వహించి వాటిపై ఉపాధ్యాయులతో చర్చించారు.పోలాకిలోని హాస్పిటల్ రోడ్డు నుండి ,ఎం ఆర్ సి వరకు ఈ బైక్ ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర సభ్యులు చింతాడ దిలీప్ కుమార్, పోలాకి మండలం ఫ్యాప్టో అధ్యక్షుడు చింతాడ ధర్మారావు, కార్యదర్శి ఉమాశంకర్, సభ్యులు బమ్మిడి జితేంద్ర, చమళ్ళ వెంకటేష్, ఆర్ శ్రీనివాసరావు, పెన్షనర్స్ సంఘం అధ్యక్షుడు వల్లంనాయుడు , కిల్లి సింహాచలం, షణ్ముఖరావు, నరసింహులు, గుంటుకు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



# ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిన నేతలు

**అరకులోయ, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గంలోని ఆటో, టాక్సీ,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఎమ్మెల్సీ కె.గ్రీష్మ,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర శనివారం ప్రారంభించారు.స్థానిక ఐఓసీ పెట్రోల్ బంక్ నుంచి ప్రధాన రహదారి మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం కూటమి ప్రభుత్వ నాయకులు ఈ పథకానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె. గ్రీష్మ,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ ఆటో,క్యాబ్,టాక్సీలను సొంతంగా కలిగి ఉండి,వాటిని నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఏడాదికి 15 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.స్వయం శక్తితో ఎదిగే శ్రమజీవికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేయూతనిస్తుందని వారు చెప్పారు.స్త్రీ శక్తి పథకం అమలుతో ఆందోళన చెందుతున్న ఆటో డ్రైవర్ల ఆవేదనను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు వారు తెలిపారు.గతంలో ఆటో, క్యాబ్,టాక్సీ డ్రైవర్లకు హామీ ఇవ్వకున్నా ఈ సంక్షేమ పథకం అమలు చేయాలని సీఎం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని వారు పేర్కొన్నారు.డ్రైవర్ల ఆర్థిక సమస్యలు తగ్గించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శ్రమ జీవులకు గౌరవించి, స్వావలంబనకు



ప్రోత్సహిస్తుందన్నారు.ఆటో డ్రైవర్ల సేవలో పేరుతో అమలు చేస్తున్న ఈ పథకం కింద నియోజకవర్గం పరిధిలోని 1,682 మంది డ్రైవర్లు లబ్ధి పొందుతున్నట్టు వారు పేర్కొన్నారు.ఈ డ్రైవర్లను అర్హులుగా గుర్తించి వీరికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున సుమారు రెండు కోట్ల 50 లక్షల 92 వేల రూపాయలను బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు వారు తెలిపారు. ప్రజల పక్షాన ఉండి మాట నిలబెట్టుకునే ప్రభుత్వం తమకూటమి ప్రభుత్వమని ఎమ్మెల్సీ కె.గ్రీష్మ,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు,మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షురాలు బొరి బొరి.లక్ష్మి,తెలుగుదేశం పార్టీ నాయకులు శెట్టి. బాబురావు,బూర్జలక్ష్మి, విజయనిర్మల,పాడి.చందు, ద్రౌపతి,కిల్లో.నాగరాజు, పలువురు కార్యకర్తలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో ప్రతిభ చాటిన మోడల్ కళాశాల విద్యార్థిని



**పోలాకి, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ కళాశాల విద్యార్థిని డి. భాను రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ప్రతిభ చాటి తన సత్తా చాటింది. డి. భాను ను శనివారం ప్రిన్సిపల్ పైడి ప్రవీణ పాఠశాల ఆవరణలో అభినందించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లో జరిగిన 19వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొని లాంగ్ జంప్, డిస్క్ త్రో, 400 మీటర్స్ రన్నింగ్ లో బ్రాంజ్ మెడల్స్ ను డి భాను సాధించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దండుపాటి ఎర్రయ్య, పిడి ఎం.నీలం పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల లబ్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**ఆమదాలవలస, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో లేనప్పటికీ, స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసిందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో శనివారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నష్టపోకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వాహనదారులకు మేలు కలిగించేలా పనులు చేపట్టడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, గుంతల రోడ్లు కారణంగా ఆటోలు ఇతర వాహనాలు దారుణంగా దెబ్బ తినేవి అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ సమస్య నుంచి గట్టెక్కించిందని అన్నారు. కోట్లు ఖర్చు చేసి రోడ్లు మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసిందని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని, అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే అధికారులను కలిసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా దీనికోసం ప్రత్యేకముగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసిందని ఆటో డ్రైవర్ కు సూచించారు. జిల్లాలో 13,887 మంది ఆటో డ్రైవర్లకు రూ.20.83 కోట్లను అందించడం జరిగిందని తెలిపారు. అలాగే రాష్ట్రంలో 20 లక్షల మందికి పైగా కుటుంబాలకు ఈ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఆటో డ్రైవర్లు చేసే సేవ ఎవరూ చేయలేనిదని కష్టాల్లో తోడుగా ఉండటంతో పాటు శుభకార్యాలలో కూడా మీ తోర్పాటుతోనే




పరిపూర్ణంగా నడుస్తున్నాయని స్పష్టం చేశారు. అత్యవసర సమయంలో మీరు ఇచ్చే సహాయం ఎవరు చేయలేరని అన్నారు. గత వైకాపా హయాములో ఇదే పథకాన్ని ఇచ్చిన వడ్డీతో సహా వసూలు చేశారని అన్నారు. ఈ స్థాయి తోడ్పాటు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ఎమ్మెల్యే ధన్యవాదములు తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రత్యక్ష ప్రసారాన్ని ఎల్ ఈ డి ద్వారా వీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే రవికుమార్ ఆటో డ్రైవ్ చేస్తూ ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ సూరపునాయుడు, డిసిసిబి అధ్యక్షులు శివ్వాల సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఏసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, టీడీపీ నాయకులు అంబల్ల రాంబాబు, బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, రెడ్డి గౌరీ, మొదలవలస రమేష్, తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, పైడి మురళీమోహన్, నాలుగు మండలాల ఎండిఓలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# అరకులోయలో కొత్త ఉపాధ్యాయులకు శిక్షణ



**అరకులోయ, అక్టోబర్4, మేజర్‌న్యూస్:** అరకులోయలో ప్రభుత్వ ఉన్నతాధికారులు కొత్త ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు డీఎస్సీ-2025 వ సంవత్సరంలో ఎంపికైన ఉపాధ్యాయులకు ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు.మెగా డీఎస్సీ జోన్ వన్ కింద పి జి టి,టిజీటి సబ్జెక్టులు తెలుగు, హిందీ,బయాలజీ,పి డి,పిఈ టిలకు శిక్షణా తరగతులు మొదలయ్యాయి. అరకులోయ మండలం, మాడగడ పంచాయతీ,బోసు బెడ గ్రామ సమీపంలో గల గుడ్ మార్నింగ్ రిసార్ట్స్ లో బుధవారం ప్రారంభమైన శిక్షణా తరగతులు వారం రోజులపాటు జరుగుతాయి. వివిధ ప్రాంతాలకు చెందిన 198 మంది కొత్త ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్నారు.ఈనెల మూడో తేదీ నుంచి పదో తేదీ వరకు శిక్షణా తరగతులు కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ అధికారులు తెలిపారు.వరుసగా 8 రోజులపాటు కొత్త ఉపాధ్యాయులు విద్యా బోధనకు సంబంధించిన పలువంశాలపై శిక్షణ పొందుతారని వారు చెప్పారు. మరో విడత ఏప్రిల్ 25వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు శిక్షణా తరగతులు ఉంటాయన్నారు.ఈ నెల 9, 10వ తేదీల్లో వెబ్ కౌన్సిలింగ్ జరుగుతాయని వారు చెప్పారు.కొత్త ఉపాధ్యాయుల శిక్షణా తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీరావు,సమగ్ర శిక్ష ఎడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వామి నాయుడు, డిప్యూటీ డిఇఓ చెల్లయ్య, అరకులోయ,అనంతగిరి, డుంబ్రిగుడ మండల విద్యాశాఖాధికారులు వంతల. త్రినాధరావు,బాలాజీ,శెట్టి. సుందరరావు,స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు వాసు దేవ్,రమేష్,శ్యాంసుందర్, బలరాం,మాణిక్యం,పద్మ, అనంతగిరి,డుంబ్రిగుడ, హుకుంపేట,పెదబయలు, ముంచంగిపుట్టు,పాడేరు మండలాలకు చెందిన సీఆర్పీలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ ల సేవలో కూటమి ప్రభుత్వం

**- ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు**



**చింతపల్లి, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రజాసేవలో ఉన్న కూటమి ప్రభుత్వం, నేడు ఆటో డ్రైవర్ల సేవలో వారికి ప్రతి ఏటా 15వేల రూపాయలు అందించేందుకు నిర్ణయం తీసుకోవడం శుభ సూచక మని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణ చంద్రరావు అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" అనే పథకాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కిల్లో ఊర్మిళ, పిఎసిఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు లతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందు గా ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకా నికి శ్రీకారం చుట్టిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్ర పటా లకు కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ద్వారా అర్హులైన సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ప్రతి ఏటా15 వేల రూపా యల ఆర్థిక సహాయం అందించేందు కు నిర్ణయం తీసుకోవడం ఈ నగదు ను నేరుగా డ్రైవర్ల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసే నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. వాహ నాల మరమ్మతులు, బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వంటి ఇతర అవసరాలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. మండలంలో 242 మంది లబ్ధిదారులు ఉన్నా రన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సేవ ఈశ్వరమ్మ, చెన్నకేశవ నాయుడు, నంబారి సత్యవతి, చిందాడ అప్పారావు (చిన్న), కిముడు కృష్ణమూర్తి (పండు) గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు. టిడిపి అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగ భూషణం, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ ఖాసిం వల్లి. కోరాబు గాంధీ పడా ల్, మర్రి మంగులు, అప్పారావు, ఏనుగుల సత్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, గాజుల శ్రీను, దార బాబు, ఇతర నాయకులు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆదివాసులకు సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన



**అరకులోయ, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆదివాసులకు నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ యూనిసెఫ్ సహకారంతో సికిల్ సెల్ ఎనీమియా,స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లపై అవగాహన కల్పించింది. మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన ప్రధానిపుట్టు గిరిజన గ్రామంలో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించింది. మహిళల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం, సికిల్ సెల్ ఎనీమియాలపై నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యనిర్వాహకులు గిరిజనులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి చైతన్య పరిచారు.కుటుంబంలో ప్రధాన పాత్ర పోషించే మహిళల ఆరోగ్యం గురించి,రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు గాను ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై,స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం సద్వినియోగం తదితర వంటి విషయాలపై నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రధాన కార్యకర్త లబుడు బారికి.పద్మ వివరించి అప్రమత్తం చేశారు.ప్రతిరోజు బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు అవసరమైన నిద్ర,విశ్రాంతి తీసుకోవాలని,అదేవిధంగా మరి కొన్ని ముఖ్యమైన ఆరోగ్య సూత్రాలు పాటిస్తే సికిల్ సెల్ ఎనీమియా బారిన పడే అవకాశం ఉండదంటూ నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ క్రియాశీల సభ్యుడు టి. సంతోష్ కుమార్ గిరిజనులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నేచర్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యనిర్వాహక సభ్యులు కొర్రా.అద్దు,సునీల్,కృష్ణబాబు, హరి,మొసియా, హిమబిందు,శైలజ, అంగన్వాడి కార్యకర్త లక్ష్మి,ఆశా కార్యకర్త వంతల సంగీత,అప్పలమ్మ,పిసా కమిటీ ప్రతినిధులు,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇటివల వైసీపీ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్



**డుంబ్రిగుడ, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** మెంబర్గా అరకులోయ మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణకు నియమించడంపట్ల డుంబ్రిగుడ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డుంబ్రిగుడ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శుక్రవారం అరకులోయ ఎంపీ గుమ్మ తనుజారాణితో పాటు వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద్రావు, మాజీ మండల అధ్యక్షుడు సిహెచ్ మల్లేష్ ఇతర నాయకులతో కలిసి ఆయన నివాసం వద్దకు వెళ్లి శుభకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఫాల్గుణ మాట్లాడుతూ పార్టీ పట్ల విధేయులై ఉన్నప్రతి ఒక్కరికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో సుముఖత స్థానం ఉంటుందని అన్నారు. తనపై నమ్మకంతో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు, జిల్లా ఇన్ చార్జీ కురసాల కన్నబాబుకు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్కు ప్రత్యేక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా గుంటసీమ, అద్దుమండ సర్పంచ్లు గుమ్మ నాగేశ్వరరావు, గుమ్మ శ్యాముసుందర్, డుంబ్రిగుడ మండల నాయకులు బురిడి మోహన్, బాకా సింహాచలం పార్టీ మండల ఉపాధ్యక్షుడు గణపతి, మాజీ ఎంపీటీసీ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయండి

**– 6 7 తేదీలలో అల్లూరి జిల్లాలో సీఐటీయూ రెండవ మహాసభలు.**

**– ముఖ్య అతిథిగా రానున్న సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు.**

**– సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు చిన్నయ్య పడాల్**



**చింతపల్లి, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఈ నెల 6 ,7 తేదీల లో అరకు వ్యాలీ పట్టణంలో జరగనున్న సి ఐ టి యు అల్లూరి జిల్లా రెండవ మహాసభల ను జయప్రదం చేయాలని సి ఐ టి యు .అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అన్నారు. శనివారం చింతపల్లి మండల కేంద్రం లోని ఏరియా ఆసుపత్రి, ఆచార్య ఎన్జీ రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో పనిచేస్తున్న కార్మికులకు, అరకు వ్యాలీ లో నిర్వ హించనున్న బహిరంగ సభ కు సంబంధించిన విషయాలను వివ రించడం తో పాటు మహా సభలకు సంబంధించి కర పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహా సభలు అరకు వ్యాలీ పట్టణంలో జరగ నున్నట్లు ఆయన తెలిపారు. గడిచిన మూడేళ్ల కాలంలో సిఐటియు ఆధ్వ ర్యంలో కార్మికుల నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలు సమీక్షించి, భవిష్యత్తు కార్యచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయన్నారు.ఈ మహా సభలకు జిల్లా నలు మూలల నుండి కార్మిక ప్రతినిధులు రానున్నారని అన్నారు, ఇదిలా ఉండగా జిల్లా లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై అనేక పోరాటాలు చేపడు తొందన్నారు, కార్మికులు పని చేసే చోట సౌకర్యాలు కల్పన, ఉద్యో గ భద్రత, కనీస వేతనం, కార్మిక హక్కులు పరిరక్షణకై సిఐటియు నిరంతరం కృషి చేస్తోందని అన్నా రు,ఏజెన్సీ ప్రాంతంలో 100% ఉద్యో గాలు రిజర్వేషన్ జీవో నెంబర్ 3 అమలు చేయాలని, స్పెషల్ డిఎస్సి నోటి ఫికేషన్ విడుదల చేయాలని, గిరిజన హక్కులు చట్టాలు రక్షణకై జరుగు తున్న పోరాటాలకు పరో క్షంగా ప్రత్యక్షంగా పాల్గొంటూ సిఐటి యు మద్దతిస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మికులకు నష్టం కలి గించే నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జిల్లాలో ఉద్యమం జరిగిందని ఈ సందర్భం గా ఆయన గుర్తు చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్,కార్మికులను రెగ్యు లర్ చేయాలని, అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు, వివిధ ప్రభు త్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులతో పాటు కాఫీ కార్మికుల కనీస వేతనాలు ఉద్యోగ భద్రతకై పోరాడిందన్నారు,ఉచిత బస్సు పథకం వలన ఆటో కార్మికులు తీవ్రమైన నష్టం జరగడంపై తక్షణమే వారిని ఆదుకోవాలని జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు.అలాగే టూరి జం కార్మికులకు అండగా నిల బడ డమే కాకుండా ఉపాధి కూలీల బకాయిలపై వేతనాలపై అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు కార్మిక చట్టాలు అమలు కై ఉద్య మిస్తూ జిల్లాలో సిఐటియు,తన వంతు కృషి చేస్తోందని ఈ సందర్భం గా ఆయన అన్నారు. ఈ నేపథ్యం లో జిల్లాలో కార్మిక ఉద్యమానికి ఒక మైలురాయి గా అరకు లో జరిగే సిఐటియు రెండో మహాసభలు జరగ నున్నాయని అన్నారు.6వ తేదీన అరకు వ్యాలీ లో కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని, ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సి హెచ్ నర్సింగ రావు, రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు రానున్నారని అన్నా రు. సభ అనంతరం మహాసభ ప్రారంభమవు తుందని జిల్లాలో ఉన్న కార్మిక వర్గం హాజరై, ఈ మహా సభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, వరలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ ల సేవలో కూటమి ప్రభుత్వం

**– ప్రతి ఒక్కరికి సంక్షేమాన్ని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**– తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు**




**చింతపల్లి, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ప్రజాసేవలో ఉన్న కూటమి ప్రభుత్వం, నేడు ఆటో డ్రైవర్ల సేవలో వారికి ప్రతి ఏటా 15వేల రూపాయలు అందించేందుకు నిర్ణయం తీసుకోవడం శుభ సూచక మని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణ చంద్రరావు అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "ఆటో డ్రైవర్ల సేవలో" అనే పథకాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కిల్లో ఊర్మిళ, పిఏసిఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయి నాయుడు లతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన ముందు గా ఆటో డ్రైవర్ల సేవలో అనే పథకా నికి శ్రీకారం చుట్టిన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ల చిత్ర పటా లకు కూటమి పార్టీలకు చెందిన నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా అర్హులైన సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ప్రతి ఏటా15 వేల రూపా యల ఆర్థిక సహాయం అందించేందు కు నిర్ణయం తీసుకోవడం ఈ నగదు ను నేరుగా డ్రైవర్ల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసే నిర్ణయం తీసుకోవడం శుభ పరిణామం అన్నారు. వాహ నాల మరమ్మతులు, బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ వంటి ఇతర అవసరాలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. మండలంలో 242 మంది లబ్దిదారులు ఉన్నా రన్నారు..ఈ కార్యక్రమంలో వ్య వసా య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సేవ ఈశ్వరమ్మ, చెన్నకేశవ నాయుడు, సంబారి సత్యవతి, చిందాడ అప్పారావు (చిన్న), కిముడు కృష్ణమూర్తి (పండు) గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు. టిడిపి అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగ భూషణం, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ ఖాసిం వల్లి. కోరాబు గాంధీ పడా ల్, మర్రి మంగులు, అప్పారావు, ఏనుగుల సత్యనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, గాజుల శ్రీను, దార బాబు, ఇతర నాయకులు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ రామారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కనకదుర్గమ్మ అమ్మవారి అనుపోత్సవం



**చింతపల్లి, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** దసరా శరన్నవరాత్రి ఉత్స వాలను పురస్కరించుకొని గ్రామ గ్రామాన కొలువు దీరిన కనకదుర్గమ్మ అమ్మవారి అనుపోత్సవం ను మండల కేంద్రం తో సహా మండలం లోని వివిధ గ్రామాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చింతపల్లి లో రంగా సెంటర్ వద్ద కొలువు తీర్చిన కనక దుర్గమ్మ అమ్మవారికి సంబంధించి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వ హించి, గ్రామంలో సారే ఊరే గించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించగా వందలది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అదేవిధంగా మండ లంలోని గెంజి గెడ్డ, బయలు కించంగి, రత్నగిరి కాలనీ తదితర గ్రామాలతో పాటు మిగిలిన అనేక గ్రామాలలో కనక దుర్గమ్మ అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న సమారాధన కార్యక్రమాలు పూర్తిచేసి కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాల, అనుపోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఏర్పాటు చేసిన శక్తి వేషాలు, నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభించిన నేతలు



**అరకులోయ, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గంలోని ఆటో, టాక్సీ,మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక సాయం అందించే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ఎమ్మెల్సీ కె.గ్రీష్మ,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర శనివారం ప్రారంభించారు.స్థానిక ఐటీసీ పెట్రోల్ బంక్ నుంచి ప్రధాన రహదారి మీదుగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించిన అనంతరం కూటమి ప్రభుత్వ నాయకులు ఈ పథకానికి శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె. గ్రీష్మ,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ ఆటో,క్యాబ్,టాక్సీలను సొంతంగా కలిగి ఉండి,వాటిని నడుపుకుంటూ కుటుంబాలను పోషించుకునే డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం ఏడాదికి 15 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.స్వయం శక్తితో ఎదిగే శ్రమజీవికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేయూతనిస్తుందని వారు చెప్పారు.స్త్రీ శక్తి పథకం అమలుతో ఆందోళన చెందుతున్న ఆటో డ్రైవర్ల ఆవేదనను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సంక్షేమ పథకాన్ని ప్రవేశపెట్టినట్టు వారు తెలిపారు.గతంలో ఆటో, క్యాబ్,టాక్సీ డ్రైవర్లకు హామీ ఇవ్వకున్నా ఈ సంక్షేమ పథకం అమలు చేయాలని సీఎం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని వారు పేర్కొన్నారు.డ్రైవర్ల ఆర్థిక సమస్యలు తగ్గించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం శ్రమ జీవులకు గౌరవించి, స్వావలంబనకు ప్రోత్సహిస్తుందన్నారు.ఆటో డ్రైవర్ల సేవలో పేరుతో అమలు చేస్తున్న ఈ పథకం కింద నియోజకవర్గం పరిధిలోని 1,682 మంది డ్రైవర్లు లబ్ధి పొందుతున్నట్టు వారు పేర్కొన్నారు.ఈ డ్రైవర్లను అర్హులుగా గుర్తించి వీరికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున సుమారు రెండు కోట్ల 50 లక్షల 92 వేల రూపాయలను బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు వారు తెలిపారు. ప్రజల పక్షాన ఉండి మాట నిలబెట్టుకునే ప్రభుత్వం తమకూటమి ప్రభుత్వమని ఎమ్మెల్సీ కె.గ్రీష్మ,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర తెలిపారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు,మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షురాలు బొరి బొరి.లక్ష్మి,తెలుగుదేశం పార్టీ నాయకులు శెట్టి. బాబురావు,బూర్జలక్ష్మి, విజయనిర్మల,పాడి.చందు, ద్రౌపతి,కిల్లో.నాగరాజు, పలువురు కార్యకర్తలు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కళాకారులకు అందని బకాయి సొమ్ము

**– పండగ రోజు కూడా కళాకారులు పస్తులు**

**– తక్షణమే బకాయి సొమ్ము చెల్లించాలని కళాకారుల ఆవేదన**

**దుంబ్రిగుడ, అక్టోబర్ 04, మేజర్‌న్యూస్:** గత 2018 సంవత్సరంలో కళాకారులు ప్రదర్శించిన జన్మభూమి, గ్రామదర్శిని వంటి బకాయి సొమ్ము ఇప్పటివరకు అందక పండగ రోజు కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కళాకారులు అప్పలరాజు,ఈశ్వరరావు శ్రీను, అచ్చిబాబు, మల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో2018 సంవత్సరం చంద్రబాబు నాయుడు హాయంలోనే జన్మభూమి, గ్రామదర్శిని కార్యక్రమాలు కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శించారని చెప్పారు. అప్పట్లో కళాజాత ద్వారా కార్యక్రమాలు నిర్వహించేందుకు కళాకారులకు అడ్వాన్స్ సొమ్ము ఇవ్వకపోయినప్పటికీ కూడా కళాకారులు కళాజాత ద్వారా కార్యక్రమాలు నిర్వహించేందుకు బయట వడ్డీలకు అప్పులు చేసి కళాజాత కార్యక్రమాలు నిర్వహించామని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 7 సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా ఇప్పటివరకు బకాయి సొమ్ము చెల్లించకపోవడం సరికాదని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కళాకారులు కళ పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. గతంలో నిర్వహించిన గ్రామదర్శిని, జన్మభూమి వంటి కార్యక్రమాలకు కళాకారులు ప్రదర్శించారని చెప్పారు. ఇప్పటివరకు బకాయి సొమ్ము అందించకపోవడంతో అనేకమంది కళాకారులు అప్పులు పాలై మృతి చెందిన సంఘటనలు కూడా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కళాకారులకు బకాయి సొమ్ము చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశాం.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ జీవో రద్దయ్యే వరకు పోరు

**- ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా కమిటీ స్పష్టం**




**అరకులోయ, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో హైడ్రో ఫవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం జారీ చేసిన జీవో నెంబర్ 2,13,51లను రద్దు చేసే అంతవరకు పోరాటం కొనసాగిస్తామని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు ఎస్.ధర్మాన పడాల్,ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ శనివారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజనుల జీవితాలను చిన్నాభిన్నం చేసే హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాల ప్రయత్నాలను విరమించుకునే వరకు పోరుబాట కొనసాగుతుందన్నారు. ఆందోళనకు దిగిన ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేసినప్పటికీ భయపడేది లేదని వారు స్పష్టం చేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి.సంధ్యారాణి హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్టు తాజాగా ప్రకటించి కొత్త నాటకానికి తెర లేపారని వారు విమర్శించారు. ఈ తరహా చౌకబారు ప్రకటనలు చేసి గిరిజనుల మెప్పు పొందాలని ప్రయత్నిస్తున్న గిరిజన మంత్రి బడా కంపెనీల యాజమాన్యంతో కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేయడానికి ప్రయత్నించడం మంచిదని వారు హితవు పలికారు. మంత్రికి చిత్తశుద్ధి ఉంటే కూటమి ప్రభుత్వాధినాయకులతో సంప్రదించి,చర్చించి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాల వల్ల గిరిజనులకు జరుగుతున్న అపార నష్టాన్ని వివరించి జీవోలు,ఒప్పందాల రద్దుకు కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు.గిరిజన చట్టాలను ఉల్లంఘించి, హక్కులను కాలరాసి ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఏ విధంగా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపడతారని వారు ప్రశ్నించారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలతో గిరిజనులను జల సమాధి చేయడానికి పూనుకుంటున్న కూటమి ప్రభుత్వం ఆదివాసులపై సవతి తల్లి ప్రేమ చూపుతోందనడానికి జీవోల విడుదల,ఒప్పందాలు కుదుర్చుకోవడమే నిదర్శమని పొద్దు.బాలదేవ్,ఎస్.ధర్మన్న పడాల్ పేర్కొన్నారు.

# హ్యాండ్ బోర్ లేక అవస్థలు పడుతున్న గ్రామస్తులు



**అనంతగిరి, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ శివలింగపురం గ్రామంలో ఇటీవల ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షాలకు కరెంటు పోల్స్ విరిగిపడడంతో, విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మంచి నీటి కొళాయిలో నీరు రాక పోవడంతో మంచినీరు కోసం గ్రామ ప్రజలంతా గ్రామంలో ఉన్న ఒకే ఒక హ్యాండ్ పంపు వద్దకు బారులు తీశారు. గ్రామ ప్రజలంతా ఒకేసారి రావడంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది ఇలాంటి పరిస్థితి గ్రామ ప్రజలకు మరల రాకూడదని దీనిపై సంబంధిత అధికారులు స్పందించి పాడైపోయిన హ్యాండ్ పంపులను బాగు చేయాలని గ్రామస్తులంతా వేడుకొంటున్నారు.

# ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** ఆటో రిక్షా,మ్యాక్సీ క్యాబ్,మోటార్ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేశారు.ఆటో డ్రైవర్ల సేవలో పథకం లో భాగంగా పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో సుమారు 100 ఆటోలతో శనివారం ర్యాలీ నిర్వహించారు.పలాస నియోజకవర్గంలో గల మూడు మండలాల తో పాటు జంట పట్టణాలకు చెందిన ఆటో డ్రైవర్లు ర్యాలీ కార్యక్రమంలో భారీగా పాల్గొన్నారు. కాశీబుగ్గ పాత జాతీయ రహదారి టి కె ఆర్ కళ్యాణ మండపం నుండి కాశీబుగ్గ మూడు రోడ్ల జంక్షన్, శ్రీనివాస లాడ్జ్ జంక్షన్,ఆర్టీసీ కాంప్లెక్స్, పలాస జూనియర్ కళాశాల మీదుగా శాసనంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు భారీ ఆటో ర్యాలీ జరిగింది.ఈ ర్యాలీలో ఎమ్మెల్యే శిరీష ఆటోను స్వయంగా నడిపి అందరిలో ఆనందాన్ని నింపారు.ఈ ర్యాలీలో స్థానిక తెదేపా నేతలతో పాటు కూటమి నాయకులు అనుసరించారు.అనంతరం పార్టీ కార్యాలయం వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే శిరీష మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో తెలుగుదేశం పార్టీ కూటమి సర్కార్ దూసుకుపోతుందని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తూ వాటిని నెరవేరుస్తున్నారని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారని విషయాన్ని తెలుసుకున్న సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనే ఆలోచనతో ఈ పథకాన్ని తీసుకువచ్చారని అన్నారు.కూటమి ప్రభుత్వానికి సంక్షేమం తో పాటు అభివృద్ధి రెండు కళ్ళు గా పనిచేస్తుందని అమరావతి రాజధాని,పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తన దార్శినికతను చూపు కున్న నేత చంద్రబాబు అని అన్నారు.సిఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి



పవన్ కళ్యాణ్ ల ఆలోచనా విధానం చూసి వైసిపి నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు.పలాస నియోజకవర్గంలో 1269 మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్ మోటార్ క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో 15 వేల రూపాయల చొప్పున నేడు జమ కావడం శుభ పరిణామమని అన్నారు.ఆటో డ్రైవర్లు కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు.కార్యక్రమంలో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, బీసీ సెల్ కార్యదర్శి లోడగల కామేశ్వరరావు,పీరికట్ల విఠల్ రావు,తెదేపా పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, సీనియర్ కౌన్సిలర్ మరియు ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు దువ్వాడ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, రవిశంకర్ గుప్తా, మలిపెద్ది నరేంద్ర కుమార్,పుచ్చ ఈశ్వర రావు,తాతారావు తో పాటు వజ్రపుకొత్తూరు, మందస మండలాలకు చెందిన నాయకులు,ఆటో డ్రైవర్లు,మహిళలు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ సేవ లో పథకం ప్రారంభం



**టెక్కలి, అక్టోబర్ 2, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాపతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆటో డ్రైవర్ లకు అండగా ఉండాలని ఉద్దేశ్యం తో "ఆటో డ్రైవర్ సేవలో "అనే పథకాన్ని ప్రారంభించి ప్రతీ ఒక్క ఆటో డ్రైవర్ కి 15000/- లను ఆర్థిక సహాయం చెయ్యటం జరిగింది.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు ఈ కార్యక్రమానికి టెక్కలి లో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి,కోటబొమ్మాళి మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్,కోటబొమ్మాళి ఏఎంసి చైర్మన్ బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో టెక్కలి టౌన్ లో ఆటో లతో ర్యాలీ నిర్వహించి ఆటో సోదరులు హర్షం వ్యక్తం చేసారు.మరియు ఆదిత్య కల్యాణ మండపం లో సీఎం గారి లైవ్ ప్రోగ్రాం ను ఆటో డ్రైవర్ లతో వీక్షించి,ఆటో సోదరలకు చెక్ ను అందజేశారు.ఈ కార్యక్రమం లో టెక్కలి ఆర్డీవో ఎమ్.కృష్ణమూర్తి,కోటబొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్,నందిగాం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్,సంతబొమ్మాళి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు,బీజేపీ టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ,నందిగాం మండల జనసేన అధ్యక్షులు తాడేల చిరంజీవి మరియు అధికారులు మరియు టెక్కలి నియోజకవర్గ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,ఆటో సోదరులు,పాల్గొన్నారు.

# లక్ష రూపాయల వితరణతో బడి ఋణము తీర్చుకున్న పూర్వ విద్యార్థి

**సంతబొమ్మాళి / నందిగాం, అక్టోబర్ 04, మేజర్‌న్యూస్:** జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల దండుగోపాలపురము పాఠశాల నందు 1982లో 10వతరగతి పూర్తిచేసిన బృందావనం గ్రామానికి చెందిన అప్పిని.సోమేశ్వరరావు అనే పూర్వవిద్యార్థి ఇటీవల డిప్యూటీ జనరల్ మేనేజరుగా పదవీవిరమణ చేశారు. తను చదివిన పాఠశాలకు ఏదయినా సహాయపడి బడిఋణము తీర్చుకుందామనే ఆలోచనతో పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఒక లక్షరూపాయలు చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీపిట్ట.గంగన్న పేరున ఇచ్చారు. ఈ సందర్భంగా పాటశాల ప్రదానోపాధ్యాయులు పిట్ట.గంగన్న మాట్లాడుతూ ఈరోజు ఈ పూర్వ విద్యార్థి సోమేశ్వరరావు చేసిన ఈ సహాయము అద్భుతం, ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, పాటశాల పూర్వ విద్యార్థులలో సరిక్రొత్త ఆలోచనలు రేకెత్తిస్తుందనియు, ఇటువంటి కార్యక్రమాలు అరుదుగా జరుగుతుంటాయని పాఠశాల చరిత్రలో ఈరోజు ఒక అపూర్వఘట్టమని, ఇది పాఠశాలకు గర్వకారణమని తెలుపుతూ విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు వసతులు సమకూర్చి బడిఋణము తీర్చుకుందాము అనే ఒక గొప్ప సంస్కృతికి నాంది పలికారని, ఇది మిగతా విద్యార్థులకు ఒక ఆదర్శంగాను, స్ఫూర్తిగాను ఉంటుందని తెలిపారు.




ఇందుకు సహకరించిన కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమేశ్వరరావు భవిష్యత్తులో పాఠశాలకు ఎటువంటి అవసరం ఉన్న తప్పకుండా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని, విద్యార్థులు ప్రభుత్వ వసతులను సదుపాయాలను సక్రమంగా వినియోగించుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. మాట్లాడుతూఈకార్ర్యమములో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, శారదాంబ, లక్ష్మీనారాయణ, బి.శ్రీనివాస్, అన్నాజీ, మురళీధరరాజు, రాము, ఉమ, పి.శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మణమూర్తి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సి.ఆర్.పి గిరి పాల్గొన్నారు.

# అర్హత లేని వారికి టీ ఎం ఎఫ్ ఆయాలుగా ఎంపిక చేసిన నాయకులు

**అనంతగిరి, అక్టోబర్ 4, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం శివలింగపురం ఆశ్రమ బాలుర పాఠశాలల మరియు, మండల ప్రజా పరిషత్ పాఠశాలలో రాజకీయ పలుకుబడితో ఇష్టానుసారంగాఎటువంటి అర్హత లేని వారికి,రాజకీయ నాయకుల యొక్క ప్రోద్బలంతో టిఎంఎఫ్ ఆయలుగా నియమించారు. కనీసం టిఎంఎఫ్ ఆయాలుగా పని చేయాలంటే ఆ స్కూల్లో వారి యొక్క పిల్లలు చదవాలని చదివిన కూడా,ప్రతి ఒక్క ఆరు మాసాలకు ప్రతి ఒక్క తల్లిదండ్రులు టి ఎం ఎఫ్ ఆయాలుగా చేసుకోవచ్చని మండల విద్యాశాఖ అధికారులు విద్యా కమిటీ సభ్యులు సూచించారు,కానీ రాజకీయ నాయకుల ప్రద్బలంతో వాళ్లు నియమించిన వారే కొనసాగుతున్నారు ఈ ఆశ్రమ మరియు ఎంపీపీ పాఠశాలలో టిఎంఎఫ్ ఆయాలుగా పనిచేస్తున్న వారిని తొలగించి తక్షణమే అర్హులైన వారిని నియమించాలని విద్యాశాఖ అధికారి వారికి గ్రామస్తులు మరియు విద్యా కమిటీ సభ్యులు కోరుచున్నారు.